# అమరుడు.. బాలు!

సినీ నేపథ్య గాయకుడు ఎస్పీ బాలసుబ్రహ్మణ్యం నేపథ్యం అతి సామాన్యమైనది. సామాన్యుడు స్వయంకృషి, పట్టుదల ఉంటే తాను ఎంచుకున్న రంగంలో ఎంత ఎత్తు ఎదగచ్చో అంతటి ఉన్నత శిఖరానికి చేరుకున్న కృషీ వలుడు. అంతేకాక, ఎంత ఎత్తు ఎదిగినా పెద్దలను గౌరవించే సంస్కారం, తన కింది వారిని ఆదరించి అక్కున చేర్చుకునే ఉదారస్వభావం గల మంచిమనిషి. మంచితనం, మాటకారి తనం ఆయన సొంతం. సినీ రంగంలో ఆరు దశాబ్దాలపాటు తన స్థానాన్ని సుస్థిరం చేసుకునేందుకు అవే ఆయనకు తోడ్పడ్డాయి. సంగీత, సాహిత్య రంగాల్లో ఉద్దండులైన వారితో కలిసిమెలిసి మెలగడంవల్ల ఆ రెండు రంగాల్లో మెళకువలు, కిటుకులు బాగా తెలుసుకున్నారు. సాహిత్యంలో ప్రవేశం లేకపోతే  పాట పాడటం కష్టం. అలాగే, శాస్త్రీయ సంగీత జ్ఞానం లేకుండా పాట పాడటమూ కష్టమే. ఈ రెండింటినీ బాగా ఆకళింపు చేసుకోవడమే బాలూ విజయ రహస్యం. ఆసక్తిని కలిగి ఉండటమే కాదు, అభిరుచిని పెంచు కోవడం, నిరంతరం స్వీయ పరిశీలనాజ్ఞానంతో ఆయన ఉన్నత స్థాయికి చేరుకోగలిగారు. పదాల ఉచ్చారణలో, రాగాల ఆలాపనలో ఆయన సాహితీవేత్తలకూ, సంగీత విద్వాంసుల కూ దీటుగా తనను తాను మలుచుకున్నారు. అనుభవం.. పరిశీలనా జ్ఞానంతోనే వస్తుందని గ్రహించి, ఎవరి నుంచైనా నేర్చుకోవడం తప్పుకాదన్న నిగర్వత్వం ఆయనను పెద్దవాణ్ణి చేసింది. పాటకు భాష ఎంత ముఖ్యమో, సంగీత పరిజ్ఞానం కూడా అంతే ముఖ్యమని ఆయన రుజువుచేసి చూపారు. హాస్యనటులకు  కామెడీ పాటలు పాడిన గొంతుతోనే శంకరశాస్త్రి వంటి సంగీత విద్వాంసుని పాత్ర నోటంట  అద్భుతమైన రాగాలను పలికించారు. అంతేకాక, సినీ నటుల్లో భిన్నధ్రువాల వంటి నటుల అభినయానికి, ఆహార్యానికి తగినట్టు, వారిలో పరకాయ ప్రవేశం చేసినట్టుగా ఆయన ఆలపించిన గీతాలు ఎంతో ప్రాచుర్యం పొందాయి. చిన్నప్పటి నుంచి మిమిక్రీ ఆయన హాబీ. దానిని చిత్రరంగంలో వివిధ పాత్రల నోటంట పలికించే గీతాలకు ఎంతో బాగా  ఉపయోగించుకుని ఆ పాత్రధారే పాడుతున్నాడనే అనుభూతిని  శ్రోతలకు కలిగించడంలో బాలు నూటికి నూరుశాతం విజయం సాధించారు. సమాజంలో వివిధ వర్గాల ప్రజల మాటల్లో యాస, మాండలికాలను శ్రద్ధగా పరిశీలన చేయడం వల్లనే ఇది సాధ్యమవుతుంది. కథానాయకునికీ, హాస్య నటునికీ ఒకే చిత్రంలో వేర్వేరు  గాత్రాలను తన గొంతు ద్వారా పలికించారు. ఎస్పీ సినీరంగంలో అజాత శత్రువు. అందరి బంధువుగా మెలిగిన వ్యక్తి. అందుకే, చలన చిత్ర రంగమనే వైకుంఠపాళీలో సర్పాలు ఆయన  జోలికి రాలేదు. అదే సందర్భంలో తాను  సాధన చేసిన సంగీతంలో భావితరాలకు శిక్షణ ఇవ్వడం కోసం  బుల్లితెరపై ఎన్నో కార్యక్రమాలను నిర్వహించారు. ఆయన శిక్షణలో ఎంతోమంది వర్ధమాన గాయనీ గాయకులు తర్ఫీదు పొందారు. ఈ కార్యక్రమాల సందర్భంగా విరామంలో ఆయన యువతరం కళాకారులకు క్లాసు తీసుకుంటున్నాననే భావన కలిగించకుండా  వారితో తన అనుభవాలను పంచుకునే వారు. ఆ రోజుల్లో సరైన పరికరాలు లేకపోవడం, పదాల ఉచ్చారణలో, స్వరాలు పలకడంలో తప్పులు దొర్లినా చెప్పేవారు ఎవరూ లేకపోవడం వల్ల తొలి దశలో తన గీతాల్లో కూడా తప్పులు దొర్లేవని దాపరికం లేకుండా ఒప్పుకున్న నిజాయితీపరుడు. సాధారణంగా ఒక స్థితికి వచ్చిన కళాకారులు, కవి పండితులు ఆరంభంలో తాము చేసిన  పొరపాట్లను అంగీకరించరు. అలాంటి భేషజం లేకుండా అంగీకరించడం బాలూలోని సంస్కారానికి నిదర్శనం. సంగీత దర్శకులనూ,ఆయా చిత్రాల్లో నటుల స్థాయిని బట్టి యథాలాపంగా పాడకుండా ఎవరికి పాడినా, ఎవరి దర్శకత్వంలో పాడినా అదే నిబద్ధత, అదే శ్రద్ధతో పాడటం వల్లనే ఆయన పాడిన అన్ని పాటలూ అన్ని వర్గాలవారినీ, అన్ని తరగతుల వారినీ అలరించాయి. గాయకుడన్న వాడు గిరి గీసుకుని కూర్చోకుండా, ఎవరికైనా పాడగలడని నిరూపించాలని ఆయన సంగీత కార్యక్రమాల్లో యువతరానికి ఉద్బోధించేవారు. అలా చేయడంవల్లనే తాను అందరి ప్రశంసలు అందుకుంటున్నాననీ, తనకు బిరుదులు, పురస్కారాలన్నింటికన్నా పదిమంది మంచి గాయనీ గాయకులను తయారు చేశానన్న తృప్తి మిగిలితే చాలునని తరచూ ప్రకటించేవారు. అలాంటి సహృదయం, సద్భావం కలిగిన గాయకుడు  ఇంకా కొంతకాలంపాటు అలరించే అవకాశాన్ని  కోల్పోవడం శ్రోతల దురదృష్టం. సినీ, రాజకీయ రంగాల్లో ఎంతోమంది అభిమానాన్ని సంపాదించిన ఎస్పీ ఏ ఒక్కరికో, ఏ వర్గానికో సన్నిహితుడన్న ముద్ర వేయించుకోకుండా అందరి వాడినని అనిపించుకున్నారు. అందుకే, ఆయన మరి లేరన్న వార్తను అన్నివర్గాల వారూ జీర్ణించుకోలేక పోతున్నారు. పాట ఉన్నంతకాలం ఆయన అమరుడే.

Estd. 1938

# ఆంధ్రప్రభ

www.prabhanews.com

Journalism first!

సంపుటి: 59
• సంచిక: 158
• శనివారం
26 సెప్టెంబర్
2020
• హైదరాబాద్
* పేజీలు: 10
• వెల: 5.00

Published from: Hyderabad | Karimnagar | Nizamabad | Suryapet | Vijayawada | Guntur | Rajahmundry | Visakhapatnam | Tirupati | Kurnool | Anantapur | Nellore



## పాటల పల్లకిలో...

# దివికేగిన గానగంధర్వ!

శుక్రవారం మధ్యాహ్నం 1.04 గంటలకు తుదిశ్వాస విడిచిన ఎస్పీ బాలసుబ్రహ్మణ్యం

### చెన్నై ఎంజీఎం ఆస్పత్రిలో కన్నుమూత

- ఆస్పత్రి నుంచి నివాసానికి పార్థీవదేహం తరలింపు
- సినీ ప్రముఖులతో సహా ప్రవాహంలా వచ్చి అభిమానుల నివాళి
- అనంతరం వ్యవసాయ క్షేత్రానికి తరలింపు
- నేడు ఉ.10.30 ని.లకు ప్రభుత్వ లాంఛనాలతో అంత్యక్రియలు




**చెన్నై:** అమృత కంఠం మూగబోయింది.. గాన గంధర్వుడు, ప్రఖ్యాత సినీగాయకుడు ఎస్పీ బాల సుబ్రహ్మణ్యం కరోనాతో చెన్నైలోని ఎంజీఎం ఆస్పత్రిలో చికిత్స పొందుతూ శుక్రవారం మధ్యాహ్నం 1.04 నిమిషాలకు తుదిశ్వాస విడిచారు. శుక్రవారం ఉదయం నుంచే ఎంజీఎం ఆస్పత్రి ముందు భారీగా అభిమానులు చేరుకున్నారు. పరిస్థితిని గమించిన అధికారులు భారీ ఎత్తున పోలీసులను మోహరించారు. ఉదయమే బాలు కుటుంబ సభ్యులు, సినీ ప్రముఖులు ఎంజీఎం ఆస్పత్రికి చేరుకున్నారు. మధ్యాహ్నం 1.30 నిమిషాలకు మీడియా ముందుకొచ్చిన బాలు తనయుడు.. చరణ్.. తన తండ్రి కన్నుమూశారని ప్రకటించారు. అనంతరం సాయంత్రం బాలు పార్థివదేహాన్ని తొలుత చెన్నైలోని ఎస్పీ చరణ్ ఇంటికి తీసుకెళ్లారు. శుక్రవారం రాత్రి తొమ్మిది గంటల తరువాత చరణ్ నివాసం నుంచి చెన్నైలోని తిరువళ్లూరు జిల్లా.. బాలు వ్యవసాయ క్షేత్రానికి తరలించారు. హిందూ

➪ 2వ పేజీలో...

# గుర్తుకొస్తున్నాయి!



## కాలంతో ఎస్పీ పరుగులు • వచ్చేదుంటే.. ముందు అడగాలి..

- కాల్ చేయాలి.. మెస్సేజ్ పెట్టాల్సిందే..
- టైం వేస్ట్ చేయడం నచ్చని వ్యక్తి
- పిడుగుపడితే తప్ప ఆలస్యం కాదు..
- ముక్కుసూటి తనమే ఎస్పీ ఆయుధం
- ఎస్పీతో 'ఆంధ్రప్రభ' మధుర జ్ఞాపకాలు

మంచి పాట.. మంచి మాట.. ఈ రెండింటికీ రూపమిస్తే.. అదే శ్రీపతి పండితారాధ్యుల బాల సుబ్రహ్మణ్యం. తెలుగు పాటకు ఆయన బ్రాండ్ అంబాసిడర్ అనడం చిన్నపదమే అవుతుంది. బాలు పేరు వినగానే ఛాతీ ఉప్పొంగని తెలుగు వాడు ఉండడు.. గాయకునిగా ఆయన తెచ్చుకున్న పేరు అలాంటిది.. నటుడిగా, టీవీ కార్యక్రమాల్లో వ్యాఖ్యాతగా.. డబ్బింగ్ ఆర్టిస్టుగా.. సంగీత దర్శకుడిగా.. ఎంతో రాణించారు. సమయపాలనలో మీరు అసాధ్యులండీ.. అంటే ఎందరో సహకరించారు అంటూ.. వారికీ ఈ ఘనతను పంచారు. ఎస్పీ ఎప్పుడు పాడినా.. అందులో స్వర విన్యాసం, సరిగమల లాస్యం, శ్రావ్య హాసం ఉంటుంది.. ఆయన ఏం మాట్లాడినా.. అందులో సామాజిక బాధ్యత, సంఘ శ్రేయస్సు, సహృదయ ఉషస్సు కూడా కనిపిస్తాయి.. కానీ ఈ గొంతుక మూగబోయింది.. గానగంధర్వుడు భౌతికంగా అందరినీ విడిచి వెళ్లిపోయారు.. 2018, ఏప్రిల్ 1న తన అభిప్రాయాలు, అభిరుచులు, ఇష్టాలను ఎస్పీ.. ఇంటర్వ్యూ ద్వారా 'ఆంధ్రప్రభ' తో పంచుకున్నారు. ఆ నాటి ఇంటర్వ్యూలోని సారాంశం మరో సారి ఆయన మాటల్లోనే.. గుర్తు చేసుకుందాం..

### మర్యాద రామన్నతో తొలి బ్రేక్

మంచి బ్రేక్ నాకు తొలి చిత్రం నుంచే వచ్చేసింది. మర్యాదరామన్న చిత్రంలోనే అంతమంచి పాటను నాకిచ్చారు. తరువాత నేను సుశీల, పీబీ శ్రీనివాస్, రఘురామయ్యగారితో పాడాను. ఆ రోజుల్లో కేవలం ముద్రణ మాధ్యమమే కదా ఉంది. ఎలక్ట్రానిక్ మాధ్యమం లేదు. ప్రెస్‌కి సంబంధించిన వాళ్లు అన్ని మ్యాగజైన్స్‌లో, అన్ని పత్రికల్లో నా గురించి బాగా రాశారు. ఇవన్నీ అందరిలోనూ ఒక గుర్తింపు తెచ్చాయి. తొలి బ్రేక్ నా తొలి పాట అనే చెబుతాను.



**2018 ఏప్రిల్ 1న ఆంధ్రప్రభలో ఎస్పీ బాలు ఇంటర్వ్యూ**

### రోజుకు నాలుగు పాటలు

గాయకుడిగా నా కెరీర్‌ను ప్రారంభించిన సందర్భంలో నేను చిన్నవాడిని.. లెక్క ప్రకారం పెద్ద వాళ్లందరూ.. రావడానికి ముందే రికార్డింగ్ థియేటర్‌కు వెళ్లాలి. రిహార్సల్స్‌కి మ్యూజిక్ డైరెక్టర్, మ్యూజీషియన్స్ అందరూ ఆఫీసులో నిరీక్షిస్తూ.. ఉంటారు. కనుక ముందుగా వెళ్లాలి అనే నియమం పెట్టుకున్నాను. రోజుకి కనీసం 4 పాటలు పాడుతూ ఉండే వాడిని.. మొదటి రికార్డింగ్‌కు తప్పకుండా టైంకు వెళ్లిపోయేవాడిని.. న్యాయంగా పొద్దుటి పూట ఒకటి.. మధ్యాహ్నం ఒకటి రికార్డింగ్ చేయాలి. ఎవరైనా అంతే.. కానీ నాకు ఆ రోజుల్లో ఉన్న పరిస్థితులను బట్టి.. రోజుకు కనీసం 4 పాటలు పాడాలి. ఉదయం మొట్ట మొదటి రికార్డింగ్‌కు వెళ్లి.. అది అయిన తరు వాత రెండో రికార్డింగ్‌కు వెళ్లాలి. త్వరగా అయితే.. రెండో రికార్డింగ్‌కు త్వరగా వెళ్లే వాడిని.. లేదంటే రెండో రికార్డింగ్ ఆలస్యం అయ్యేది. ఆ రెండో రికార్డింగ్‌కు సంబంధించిన సంగీత దర్శకులకు ముందుగా చెప్పేవాడిని.. నేను ఫస్ట్ కమ్స్ ఫస్ట్ సెర్వ్ బేసిస్ మీద పని చేస్తానని చెప్పేవాడిని.. ఎవరైనా సరే.. క్లారిటీతో మాట్లాడేవాణ్ని.

### రెహమాన్.. ఎవరినీ నొప్పించడు..

రెహమాన్ నా వాద్య బృందంలో పని చేయలేదు. కానీ ఆయన సంగీతంలో మొట్టమొదటి పాట నుంచి ఇప్పుడు పాడుతున్న పాట వరకు కూడా నాకు మహదానందంగా ఉంటుంది. చాలా గొప్పగా ఉంటుంది. అతను చాలా స్థిత ప్రజ్ఞుడు. రెండు కాళ్లు భూమి మీద బ్యాలెన్స్‌డ్‌గా ఉన్న వ్యక్తి. సమతుల్యంతో ఉం టాడు. ఎవ్వరినీ నొప్పించడు. నొప్పించేలా ఒక్క చిన్న పరుషమైన మాట కూడా

పాడేటప్పుడు గాయకుడి వెనుకాల ఎంత మంది ఉం టారో.. నటన సందర్భంలో కూడా ఒక నటుడి వెనకాల బోలెడంత మంది ఉంటారు. ముఖ్యంగా ఇక్కడ నేను భరణి గురించి చెప్పాలి. ఆయన గొప్ప నటుడు.. గొప్ప కవి.. ఇవన్నీ కాకుండా గొప్ప దర్శకుడిగా ఈ సినిమా ద్వారా నిరూపించుకున్నారు. తనకు కావాల్సింది నిష్కర్షగా అడిగి చేయించుకున్నారు.

### ఓవర్‌గా చేయదల్చుకోలేదు..

మొదటి నుంచి నాలో ఒక మంచి నటు డున్నాడని నాకొక నమ్మకం. ఓవర్‌గా చేయకుండా సంయమనంతో పాత్రని చేయాలన్నది తపన. తాపత్రయం.. దానికి సహకరించిన దర్శకులు ఉన్నారు. సహకరించని దర్శకులూ ఉన్నా రు. సహకరించని సందర్భంలో మన ఏమీ చేయలేం. నేను పెద్ద హీరోల్లా.. కాదు నేను ఇలాగే చేస్తాను.. అని గట్టిగా చెప్పలేను. వాళ్లను కన్విన్స్ చేయడానికి ప్రయత్నిస్తాను.

### వేర్వేరు దేశాల్లో..

నా పూర్తి స్థాయి ప్రొఫెషన్ మ్యూజిక్. దానికి అడ్డం వచ్చేది ఏదైనా సరే నేను ఎంపిక చేసుకో దల్చుకోలేదు. మీరు అడగచ్చు. ప్రస్తుతం మీరు పూర్తి స్థాయిలో పాడట్లేదు కదా అని..? గతంలో ఉన్నంత బిజీగా లేకపోయినా.. రోజుకు ఒక్క పాటైనా పాడతాను. టెలివిజన్‌కు సంబంధించిందో.. భక్తిరస ప్రధానమైన ఆల్బమో.. దేనికో ఒక దానికి పాడుతూనే ఉన్నాను. పాడుతా తీయగా కండక్ట్

అడగొచ్చు. చదువుకు అప్పుడు నేను స్వస్తి చెప్పలేదు. చిన్న కామా పెట్టలేదు. నేపథ్యగానంలో ఎప్పుడు మనం విఫలం అవుతామో.. అప్పుడు మళ్లీ చదువు కోవాలన్నదే నా కోరిక. కానీ అలాంటి అవకాశం రాకుండా.. నా టాలెంట్‌ను అందరికీ చూపించి కేవలం స్వశక్తి మీద వచ్చాను. ఒకటి రెండు సార్లు కింద పడ్డా పైకి వచ్చాను.

### ఘంటసాలకే తొలి ప్రాధాన్యత

ఒక చోట కృష్ణగారితో చిన్న అభిప్రాయ బేధం రావడం వల్ల చిన్న ఇబ్బందికరమైన పరిస్థితి వచ్చింది. అది ఒక సంవత్సరమో.. సంవత్సరమున్నరో ఉంది. అప్పటికే మిగితా వాళ్లందరికీ నేను పాడుతున్నాను. కాబట్టి సినిమాల్లో పాటలు తగ్గిపోయేంత పెద్ద సందర్భం రాలేదు. ఆ తరువాత వారు నేను, సుహృద్భావంతో కలిశాం. కృష్ణగారికి మళ్లీ పాడటం

### అన్ పార్లమెంటరీ భాష వద్దు..

నేను చెప్పాల్సిన అంశాలేమీ లేవు. ఒక ముఖ్యమైన విషయం మాత్రం ఈ సందర్భంగా నేను మనవి చేయదలుచుకున్నాను. ఇది నా వృత్తికి సంబంధించినది కాదు. ప్రతీ ఒక్కరూ సాంఘిక మాధ్యమాల్లో వస్తున్న వార్తలను అన్నింటినీ నమ్మేసి వాటినే తన అభిప్రాయంగా చేసుకుని.. మళ్లీ వాళ్లు పోస్టులు పెడుతున్నారు. చాలా ఇబ్బందికరమైన వార్తలను దయచేసి షేర్ చేయడానికి

ప్రయత్నించకండి.. దీని వల్ల చాలా కుటుంబాలు నాశం అవుతాయి. చాలా విలువలు కోల్పోతాము. ఇవే కాకుండా ప్రతీ ఒక్కళ్లం, ప్రభుత్వాలను విమర్శిస్తాం.. ఒక వార్త చూడ గానే వాళ్లు ఇలా అన్నారు.. అలా అన్నారు. అంటాం. దానికి మనకు అధికారం ఉంది. హక్కు ఉంది. కారణం



### నాన్న వల్లే.. తెలుగుపై అభిమానం

తెలుగు భాష పట్ల నాకు ఉన్న అభిమానానికి ముఖ్యమైన కారణం మా తండ్రిగారు. ఆయన పంచ కావ్యాలు చదువుకున్నారు. చక్కటి పాటలు రాసుకున్నారు. ఆయన వేరే వారు రచించిన హరికథలు చెప్పలేదు. ఆయనంతట ఆయనే రాసుకుని, ఆయనే స్వర పర్చుకుని చెప్పారు. ఆశువుగా అక్కడక్కడ కవిత్వాలు చెప్పారు. కావ్యాలలో నుంచి శ్లోకాలు తీసుకుని అక్కడికక్కడే తాళబద్ధం చేసి.. స్వర బద్ధం చేసి వేదిక మీద పాడే జ్ఞానం ఆయనది. ఆయన పెద్దలతోటి, పిన్నలతోటి ఏదైనా సంభాషణలు చేసినప్పుడు అవన్నీ నేను విని నేర్చుకునే వాణ్ని.. భాష మీద పట్టుకు పుస్తకాలు చదువుకున్నాను. నేను ఏ సభకు వెళ్లినా పెద్దవాళ్ల ప్రసంగాలు బాగా వింటాను. ఒక కొత్త విష యాన్నీ.. కొత్త పదాన్నీ.. నేర్చు కోవాలని చూశాను. ఏంటంటే..

### యు కెనాట్ జస్ట్ వాక్ ఇన్ టూ మై ప్లేస్

ఏదైనా కార్యక్రమం ఒప్పుకున్నాక.. అనివార్య కారణాలవల్ల ఆలస్యం జరిగేది. దారిలో ఏదైనా యాక్సిడెంట్ జరిగో.. పిడు



# బాలు మృతి దిగ్భ్రాంతికరం

## ప్రముఖుల సంతాపం

**ప్రముఖ నేపథ్య గాయకుడు ఎస్పీ బాలసుబ్రహ్మణ్యం మృతిపై గవర్నర్ తమిళిసై సౌందరరాజన్, సీఎం కేసీఆర్, రాష్ట్ర మంత్రులు, ఆయా పార్టీల ముఖ్య నేతలు, ముఖ్యులు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తంచేశారు. బాలు ఆత్మకు శాంతి కలగాలని ప్రార్థిస్తూ వారి కుటుంబ సభ్యులకు, అభిమానులకు ప్రగాఢ సానుభూతి ప్రకటించారు.**

**బంగారు దత్తాత్రేయ** : బాలు మరణం ప్రజలకు, సంగీత ప్రియులకు తీరని లోటు. బాలు సంగీతకారుడు, ప్లేబ్యాక్ గాయకుడు, సంగీత దర్శకుడు, నటుడు, డబ్బింగ్ ఆర్టిస్ట్, ప్రపంచంలోనే అరుదైన రికార్డును సాధించారు. భారతీయ సినిమాకు బాలు చేసిన సేవలు మరిచిపోలేనివి.

**పోచారం శ్రీనివాస్‌రెడ్డి** : బాలు మరణం సంగీత లోకానికి తీరని లోటు. సంగీత స్వర పుత్రుడు బాలు. బాలు కుటుంబానికి నా సానుభూతి. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలి.

**గుత్తా సుఖేందర్‌రెడ్డి** : బాలు స్వరం అజరామరం. బాలు మరణం సంగీత ప్రపంచంతో పాటు అందరినీ తీవ్ర విషాదంలోకి నెట్టేసింది. దిగ్గజ గాయకుడు బాలు. భారత సంగీతం ఓ మధుర స్వరాన్ని కోల్పోయింది.

**ఇంద్రకరణ్** : తన పాటలతో ప్రపంచంలోని కోట్లాది అభిమానులను ఆదరించారు. నేపథ్య గాయకుడిగానే కాకుండా నటుడిగా, సంగీత దర్శకుడిగా చిత్ర పరిశ్రమకు ఎనలేని సేవలందించారు.

**ఎర్రబెల్లి దయాకర్** : పాటల ప్రపంచంలో బాలు గానగాంధర్వుడు. అనేక భారతీయ భాషల్లో పాడిన అద్భుత గాయకుడు.

**వినోద్ కుమార్** : పాటల రూపంలో ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిపోతారు. భౌతికంగా మాత్రమే ఆయన దూరమయ్యారు.

**శ్రీనివాస్ గౌడ్**: సుమధుర గేయాలు ఆలపించిన బాలు సంగీత ప్రియులందరికీ అభిమాని. గాయకుడిగా, నటుడిగా, సంగీత దర్శకుడిగా సినీ లోకానికి ఎనలేని సేవలందించారు.

**ఈటల రాజేందర్** : బాలు గానగాంధర్వుడు, బహుముఖ ప్రజ్ఞాశాలి, బహుభాషా నేపథ్య గాయకుడు. పాటకు పట్టంకట్టి తెలుగు గొప్పతనాన్ని ప్రపంచ స్థాయికి తీసుకువెళ్ళిన తెలుగు గాయకుడు. ఆయన పాటకు మరణం లేదు. ధ్రువతారగా మిగిలిపోతారు.

**వేముల ప్రశాంత్‌రెడ్డి** : మధుర గేయాలు ఆలపించిన బాలు కోట్లాది మంది అభిమానాన్ని సంపాదించుకున్నారు. ఆయన లేని లోటు ఎప్పటికీ పూడ్చలేనిది. గాయకుడిగా, నటుడిగా, సంగీత దర్శకుడిగా సినీ

# పరిధుల్లేని... ప్రతిభావంతుడు





బాలసుబ్రహ్మణ్యం గొంతు అన్ని స్వరాలను పలికిస్తుంది. ఒక్క అపస్వరాన్ని తప్ప అనే పేరు గడించారు ఈ గాయక శిఖామణి. నేపథ్యగాయకునిగా చలన చిత్రరంగంలో ఐదు దశాబ్దాల అనుభవాన్ని గడించారు. ఈ కీర్తి ఆయనకు ఆయాచితంగా ఒక్కసారిగా వచ్చిపడలేదు. ఇంత పేరు రావడానికి నిరంతర కృషి, బాలు పట్టుదల ఎంతైనా ఉంది.

గాన గంధర్వుడు శ్రీపతి పండితారాధ్యుల బాలసుబ్రహ్మణ్యం గాయకునిగా, సంగీత దర్శకునిగా, నటునిగా తెలుగువారికే కాదు.. దేశానికే అభిమాన పాత్రుడు. ఆయన పాడుతుంటే చెవిలో అమృతం పోసినట్టుగా ఉంటుందని అంటారు. బాల్యం నుండి ఆయనకు సంగీతం అంటే ప్రీతి. గాయకునిగా సినీరంగ ప్రవేశం చేసి, భారతీయ భాషలన్నింటిలో పాడారు. జాతీయ, రాష్ట్రీయ పురస్కారాలు అందుకున్నారు. విదేశాల్లో కచేరీలు ఇచ్చారు.




బాలు అని అభిమానంగా పిలుచుకునే ఎస్.పి. బాలసుబ్రహ్మణ్యం 1946 జూన్ 4న నెల్లూరు జిల్లాలోని కోనేటమ్మ పేట గ్రామం లో జన్మించారు. బాలు తండ్రి సాంబమూర్తి పేరొందిన హరికథా పండితులు. దాంతో బాల్యమునుండే బాలుకు పాడటం అలవాటైంది. ఇంజనీరును చేయాలనేది తండ్రి కోరిక. దాంతో మద్రాసు చేరుకుని ఏఎంఐఈ కోర్సులో చేరారు.

ఒకవైపు చదువు కొనసాగిస్తూనే మరోవైపు వివిధ పాటల పోటీలో పాల్గొనే వారు. బహుమతులు గెల్చుకున్నారు. మరో వైపు సినీ ప్రయత్నాలు చేయ సాగారు.




## తొలి అవకాశం వచ్చింది ఇలా....

మద్రాసులో సోషల్ అండ్ కల్చరల్ క్లబ్ వాళ్ళు నాట పోటీలతో పాటుగా సంగీత పోటీలు నిర్వహించారు. బాలు నెల్లూరు నుండి వచ్చి ఈ పోటీలో పాల్గొన్నారు. బాలుకే మొదటి బహుమతి వచ్చింది. ప్రేక్షకుల్లో కూర్చుని ఆ పాట విన్న సంగీత దర్శకుడు కోదండపాణికి బాలు పాట బాగా నచ్చింది. నీ పాట పాడే పద్ధతి నాకు బాగా నచ్చింది. నీ చేత సినిమాల్లో పాడిస్తాను. ఐతే ఇప్పుడు నీ గొంతు మరీ లేతగా ఉంది అని అంటూ బాలుని అభినందించారు. కోదండపాణి అభినందన బాలుకు అంతకంటే బాగా నచ్చింది. తన లేత గొంతు ఎప్పుడు పాస్త ముదిరితే అప్పుడు కోదండపాణిని చూడాలని అనుకున్నాడు.

అప్పటి నుండి తన గాత్రం మీద మరింత శ్రద్ద తీసుకున్నారు. కొద్ది రోజుల తర్వాత బాలుకు కబురు వచ్చింది. నటుడు పద్మనాభం ముందు పాడారు. నచ్చడంతో మర్యాద రామన్న చిత్రంలో ఏమి ఈ వింత మోహం అనే పాటని పాడారు. అప్పుడే పి.సుశీల, పిబి. శ్రీనివాస్, రఘురామయ్యలతో బాలుకు పరిచయం కలిగింది. వారితో కలిసి పాడారు.

బాలు సంగీతం నేర్చుకోలేదు. ఆ తర్వాత నేర్చుకునే ప్రయత్నం చేశారు. కోదండపాణి సంగీత దర్శకత్వంలో వచ్చిన మూగజీవులు అనే చిత్రంలో బాలు పద్యం, శ్లోకాలు చదివారు. ఆ తర్వాత కేవీ. మహాదేవన్ ప్రైవేట్ మాస్టారు చిత్రంలో అవకాశం ఇచ్చారు. సంగీతం ఒకరి వద్ద నేర్చుకోక పోయినా రాగతాళాల జ్ఞానం, సంగీత జ్ఞానం పుష్కలంగా ఉండటంవల్ల బాలసుబ్రహ్మణ్యం ఏ మాత్రం ఇబ్బంది, కష్టం పడకుంటా అవలీలగా ట్యూన్ పట్టుకుని పాడగలిగేవారు. ప్రారంభంలోనే బాలు ప్రతిభ గమనించిన సంగీత దర్శకులు అతనికి మంచి భవిష్యత్తు ఉంటుందని ఆశీర్వదించారు.




తనకు తొలి అవకాశం కల్పించిన కోదండపాణి మీద అభిమానంతో ఆ తర్వాత తాను నెలకొల్పిన ఆడియో ల్యాబ్‌కు ఆయన పేరు పెట్టుకుని అభిమానం చాటుకున్నారు. బాలు గళం విలక్షణంగా ఉంటుంది. ఏ రాగాన్ని అయినా అలవోకగా పలిగించగల సమర్ధుడు. ఆయన పాటలు, మాటలు పొందికగా ఉంటాయి. గాయకునిగా బాలు తొలి అడుగులు వేస్తున్నప్పుడు ప్రఖ్యాత గాయకుడు ఘంటసాల బిజీగా ఉండేవారు. ఆయన ముందు ఇతరులు నిలువలేరనే మాట వినిపించేది. కానీ బాలు మాత్రం దీనికి మినహాయింపు. ఘంటసాల క్రమక్రమంగా నిలదొక్కుకున్నాడు. ఘంటసాలతో కలిసి పాడారు. ఆయనచేత సెహభాష్ అనిపించుకున్నారు.

ఘంటసాలను అమితంగా గౌరవించే బాలు ఆయన స్మారకార్థం హైదరాబాద్‌లో విగ్రహాన్ని నెలకొల్పారు. బాలు స్వరంలో సప్తస్వరాలు పలుకుతాయి. ఆయన గళం విప్పినా, స్వరం కూర్చిన పాటలోని భావాన్ని సుస్పష్టంగా శ్రోతల ముందుకు తీసుకెళతారని చెప్పవచ్చు. చిత్ర కథానాయకుడు ఎవరైనా సరే బాలు పాడితే వారే ఆలపించారా అని ఆశ్చర్యం కలిగేది. ఎన్టీఆర్, అక్కినేని, శోభన్ బాబు, కృష్ణ, కృష్ణంరాజు, చిరంజీవి, బాలకృష్ణ, నాగార్జున, వెంకటేష్ ఇలా మూడు తరాలతో ఆయన పనిచేశారు. వారికి తన గాత్రం అందించారు. అంతేకాదు క్యారెక్టర్ నటులకు, హాస్య నటులకు తగినట్టుగా పాడేవారు. బాలు పలుకులో స్పష్టత ఉంటుంది. ఇక ఆయన అజాత శత్రువు. పాజిటివ్ గా మాట్లాడటమే తెలుసు. అందుకే చిత్ర పరిశ్రమలో ఎలాంటి వివాదాలకు తావు ఇవ్వకుండా ప్రస్థానం కొనసాగించారు.

తెలుగుతో పాటుగా 11 భాషల్లో బాలు పాటలు పాడారు. సుమారు నలభై ఐదు వేల పాటలు పాడి ఉంటారని అంచనా. ఏక్ దూజే కేలియే చిత్రం ద్వారా బాలీవుడ్‌కు పరిచయం అయ్యారు. ఆతర్వాత బాలునే మా సినిమాకు పాడాలి అనేంతగా మమేకం అయ్యారు. బాలును ఏ ఒక్క భాషకి పరిమితం చేయడం సరికాదని సంగీత ప్రియులు అంటారు. అతను భారతీయ గాయకునిగా పేర్కొంటారు.

గాయకునిగా, డబ్బింగ్ ఆర్టిస్టుగా, సంగీత దర్శకునిగా, నటునిగా, నిర్మాతగా ఇలా అన్ని విభాగాల్లో బాలుకు ప్రవేశం ఉంది. 29 సార్లు ఉత్తమ గాయకునిగా నంది పురస్కారాలు అందుకున్నారు. ఇక స్థానిక సంస్థలు అందించిన పురస్కారాలు అనేకం. ఒకవైపు గాయకునిగా బిజీ ఉంటూ కూడా పలు చిత్రాల్లో నటించారు. రోజుకు పది పాటలు పాడిన సందర్భాలున్నాయి. కొందరు దర్శకుల కోరిక మేరకు బాలు తెరపై కనిపించారు. జంధ్యాల దర్శకత్వం వహించిన మల్లెపందిరి చిత్రంలో మొదటిసారి కనిపించారు. ఆ తర్వాత పక్కింటి అమ్మాయి, పవిత్ర బంధం, పర్వతాలు పానకాలు, ఆరోప్రాణం, మనసుపడ్డాను కానీ, దీర్ఘసుమంగళి ప్రేమికుడు ఇలా అనేక చిత్రాల్లో బాలు నటించి మెప్పించారు.

2001లో బాలుకు పద్మ పురస్కారం లభించింది. 2011లో పద్మభూషణ్‌తో భారత ప్రభుత్వం గౌరవించింది. అంతకు ముందు తెలుగు విశ్వవిద్యాలయం డాక్టరేట్ తో గౌరవించింది.

వర్ధమాన గాయకులను ప్రోత్సహించే ఉద్దేశంతో పాడుతా తీయగా కార్యక్రమం బాలు వ్యాఖ్యాతగా కొనసాగుతోంది. ఈ కార్యక్రమం ద్వారా అనేక మంది నూతన గాయనీ గాయకులు సినీరంగానికి పరిచయం అయ్యారు. బాలు సోదరి శైలజా, తనయుడు చరణ్, కుమార్తె పల్లవి కూడా గాయకులే.



## అమెరికాలో రికార్డింగ్..

అమెరికాలో ఓ తెలుగు పాటని తొలిసారి రికార్డింగ్ చేయించిన ఘనత బాలుకే దక్కుతుంది. జంధ్యాల దర్శకత్వం వహించిన ఆనందభైరవి చిత్రం మంచి విజయం సాధించింది. ఈ చిత్ర యూనిట్‌ను ప్రత్యేకంగా సన్మానించేందుకు అమెరికాలోని తెలుగువారు ఆహ్వానించారు. అప్పుడే ప్రవాసాంధ్రులు జంధ్యాల దర్శకత్వంలో సినిమా చేయాలని, దానికి బాలు సంగీతం అందించాలని నిర్ణయించారు. అప్పటికప్పుడే పిబరే రామరసం... పాటకి కొన్ని మార్పులు చేసి, అమెరికాలోని ఒమేగా స్టూడియోలో బాలు, శైలజ ఆలపించగా రికార్డ్ చేశారు.

## అక్కినేని, ఎన్టీఆర్‌కు...

వేలాది పాటలు. సన్నివేశాలకు తగినట్టుగా పాడి మెప్పించిన బాలు గాత్రం తొలిపాట పాడే సమయానికి మాత్రం లేతగా అంటే పరిణతి లేదు. మొదటి పాట పాడిన సమయానికి బాలు వయస్సు కేవలం 20 ఏళ్లు మాత్రమే. అందువల్లే లేతగా అనిపించింది. పాడిన పాటకు మంచి పేరు వచ్చింది. కానీ ఆ తర్వాత అవకాశాలు మాత్రం రాలేదు. అదే సమయంలో ఘంటసాల, పిబి. శ్రీనివాస్ బిజీగా ఉన్నారు. అయినప్పటికీ బాలు నెమ్మదిగా ఎదగసాగారు. కోదండపాణి తర్వాత బాలును ప్రోత్సహించింది కేవీ. మహదేవన్. తొలిసారి సోలో పాట పాడే అవకాశం కూడా మహదేవన్ ఇచ్చారు. 1972 నాటికి బాలు క్రమంగా బిజీ కాసాగారు. కృష్ణ శోభన్‌బాబు, చలం వంటి హీరోలు పాడేవారు.

1974లో ఘంటసాల మరణించారు. అప్పుడు అక్కినేని, ఎన్టీఆర్‌కు కొత్త గొంతు కావాల్సి వచ్చింది. అప్పుడు వారికి బాలు చేత పాడించసాగారు. మరో ఏడాదికి బాలు గాయకునిగా పూర్తిస్థాయిలో స్థిరపడ్డారు.

## నటునిగా....

గాయకునిగా బిజీగా ఉన్నప్పటికీ నటునిగా అప్పుడప్పుడు కనిపించేవారు. తమిళంలో కేలడి కన్మణి (ఓ పాపాలాలి) చిత్రంలో కథానాయకునిగా నటించారు. ఆ తర్వాత ప్రేమికుడు, పవిత్రబంధం, మల్లెపందిరి, పక్కింటి అమ్మాయి, ఆరోప్రాణం, దీరఘసుమంగళీ భవ వంటి చిత్రాల్లో నటించారు. తనికెళ్ళ భరణి దర్శకత్వంలో వచ్చిన మిథునం చిత్రంలో లక్ష్మితో కలిసి నటించారు. ఈ సినిమా నంది పురస్కారం లభించింది.

## డబ్బింగ్ కళాకారునిగా...

బాలు డబ్బింగ్ చెబితే అత్యంత సహజంగా ఉంటుంది. కమల్‌హాసను తెలుగు చిత్రాలకు బాలు డబ్బింగ్ చెప్పేవారు. హీరోలకు తగినట్టుగా డబ్బింగ్ చెప్పడం ఆయన ప్రత్యేకత. రజనీకాంత్, భాగ్యరాజ్, గిరీష్ కర్నాడ్, అర్జున్, రఘువరన్ వంటి నటులకు ఆయన గొంతు అరువు ఇచ్చారు. దశవతారం చిత్రంలో కమల్ పది పాత్రలు పోషించారు. ఇందులో ఏడు పాత్రలకు బాలు డబ్బింగ్ చెప్పడం విశేషం. అన్నమయ్యలో వెంకటేశ్వరస్వామి పాత్రధారి సుమన్‌కు డబ్బింగ్ చెప్పారు. అలాగే తెలుగు సినిమాలు ఇతర భాషల్లోకి అనువాదం అయినప్పుడు ఆయా భాషల్లో కూడా బాలు డబ్బింగ్ చెప్పేవారు.

## బాగా పాడతారు..మాట్లాడుతారు...


బాలు పాడ ఎంత మధురంగా ఉంటుందో... మాట కూడా అంతే సౌమ్యంగా ఉంటుంది. ఎంతసే పు మాట్లాడినా వినాలని అనిపిస్తుంది. ఆయన భాషా పరిజ్ఞానం, వాక్చాతుర్యం చూస్తుంటే ఆయనలో ఓ కవి ఉన్నాడని అనిపిస్తుంది. పాడుతా తీయగా కార్యక్రమాన్ని వీక్షించేవారు ఇది గమనించే ఉంటారు. ఔత్సాహికులను ప్రోత్సహిస్తారు. చిన్న తప్పు చేసినా దాన్ని సున్నితంగా చెబుతూ బాగా పాడావు అని ప్రోత్సహిస్తారు.

## ఘంటసాల.... బాలు

ఇద్దరు పాటకి సూర్యచంద్రుల్లాంటి వారు. ఘంటసాలని బాలు అనుకరించలేదు. అలా చేసి ఉంటే బాలు గురించి ప్రత్యేకంగా చెప్పుకోవాల్సి వచ్చేది కాదు. బాలు ఎదుగుదల ఒక్కరోజుతో లేదా ఒక్క నెలకో వచ్చింది కాదు. ప్రతి అడుగు జాగ్రత్తగా వేసుకుంటూ శిఖరం చేరుకున్నారు. ఈ ప్రయాణంలో ఆయనకు ఎన్నో అవమానాలు ఎదురయ్యాయి. పాటని ఎప్పుడు తేలికగా తీసుకోలేదు. నిత్యం కొత్త గాయకునిగా భావిస్తారు. కచ్చేరి చేసే ముందు తప్పకుండా ప్రాక్టీస్ చేస్తుంటారు.

## ఘంటసాల కాంస్య విగ్రహం

ఘంటసాలపై తనకున్న గౌరవాన్ని బాలు చాటుకున్నారు. ఘంటసాల కాంస్య విగ్రహాన్ని హైదరాబాద్ పబ్లిక్ గార్డెన్‌లో ప్రతిష్ఠించారు. 1993లో ఈ కార్యక్రమం



జరిగింది. దీనికోసం దక్షిణ భారత సంగీత కళాకారులందరిని ప్రత్యేకంగా హైదరాబాద్ ఆహ్వానించారు బాలు. లతామంగేష్కర్ సహా అంతా వచ్చారు.

## హీరో కృష్ణతో విభేదాలు...

అజాయ శత్రువుగా ఉన్న బాలుకు సైతం విభేదాలు తప్పలేదు. సూపర్ స్టార్ కృష్ణతో ఆయనకు మనస్పర్థలు వచ్చాయి. దాంతో తనకు బాలు పాడకూడదని కృష్ణ చెప్పేశారు. అంతేకాదు రాజ్ సీతారామ్ అనే గాయకుడిని ప్రోత్సహించారు. తన చిత్రాలకు ఆయనతోనే పాడించారు. సింహాసనం వంటి ప్రతిష్ఠాత్మక చిత్రానికి సైతం రాజ్ సీతారామ్ పాడారు. ఆ తర్వాత గీత రచయిత వేటూరి బాలు, కృష్ణ మధ్య సయోధ్య కుదిర్చారు.

## ఇళయరాజాతో విభేదాలు...

సంగీత దర్శకుడు ఇళయరాజా, బాలు మంచి స్నేహితులు. బాలు బృందంలో ఇళయరాజా పనిచేశారు. ఆ తర్వాత ఆయన సంగీత దర్శకునిగా ఎదిగారు. బాలు వేలాది పాటలు పాడారు. కొంత కాలానికి తను స్వరపరిచిన పాటలను పాడకూడదని ఇళయరాజా నిర్ణయానికి వచ్చారు. అంతే కాదు ఈ విషయం తెలుపుతూ బాలుకు లీగల్ నోటీసు ఇచ్చారు.

## గాయకులకు రాయితీ కావాలి..

ఒక పాటని స్వరపరిచిన సంగీత దర్శకునికి, పాట రాసిన రచయితకి, నిర్మాతలకి పాటలో రాయల్టీ ఉంటుంది. మరి గాయనీగాయకులు ఎందుకులేదు దీనిపై బాలు తన నేతృత్వంలో ఓ కమిటీ ఏర్పడింది. న్యాయపరంగా పోరాడి గాయనీగాయకులకు కూడా రాయల్టీ వచ్చేలా చేశారు.

## రెహమాన్ రాకతో...


సంగీత దర్శకుడు ఎ.ఆర్. రెహమాన్ కొత్త గాయనీగాయకులను ప్రోత్సహించడంతో బాలు వంటి సీనియర్ కు అవకాశాలు తగ్గాయని అంటారు. కొత్త గళాలను ప్రోత్సహించాలనేది రెహమాన్ ఉద్దేశం. కానీ బాలు మాత్రమే పాడాలి అని భావించిన సంగీత దర్శకులు ఉన్నారు. శతమానంభవతి వంటి చిత్రాల్లోని పాటలు బాలు ఆలపించినవే.

## పాడుతా తీయగా...

తెలుగులో వస్తున్న పాడుతా తీయగా ఎంత ప్రాచుర్యం పొందిందో తెలిసిందే. అయితే ఈ కార్యక్రమం తమిళ్, కన్నడలో కూడా బాలు కొనసాగించారు. వర్ధమాన గాయనీగాయకులను వెలికితీశారు.

## తీరని కోరిక...

నిర్మాతగా కూడా విజయం సాధించిన బాలుకు ఓ కోరిక ఉండేదంటారు. బాపు, రమణ ఆధ్వర్యంలో ఓ సినిమా ముఖ్యంగా రామాయణం తీయాలని. అది తీరలేదు. కానీ రామరాజ్యం అనే సినిమాకు బాపు, రమణతో కలిసి బాలు పనిచేశారు.



## శంకరాభరణానికి మొదటి జాతీయ అవార్డు

కె విశ్వనాథ్ దర్శకత్వం వహించిన శంకరాభరణానికి మొదటి జాతీయ అవార్డు రావడంతో బాలివుడ్ లో ఆయన పేరు మారుమ్రోగిపోయింది. దీంతో కమల్ హాసన్ నటించిన ఏక్ దూజే కే లియే బాలివుడ్ చిత్రానికి పాటలు పాడే అవకాశం దక్కింది. దీంతో అక్కడ కూడా ఆయన తన సత్తా చూపారు. అప్పటివరకు బాలివుడ్‌లో తెలుగు సింగర్స్‌కి అవకాశాలు లేవు. బాలసుబ్రమణ్యం రాకతో బాలివుడ్‌లో కొత్త కంఠం వినిపించింది. రాను రాను ఆయన అనేక హిందీపాటలు పాడి బాలివుడ్‌లో టాప్ సింగర్స్ జాబితాలో చేరిపోయారు. శంకరాభరణం తర్వాత రెండోసారి ఏక్ దూజే కే లియే చిత్రానికి రెండోసారి జాతీయ అవార్డు లభించింది.

### ఫిల్మ్ అవార్డులు

1990 ఉత్తమ నేపథ్యగాయకుడు మైనే ప్యార్ కియా
2007 ఉత్తమ నేపథ్య గాయకుడు శ్రీరామదాసు
2008లో ఉత్తమ నేపథ్య గాయకుడు మోజి
2011 ఉత్తమ నేపథ్యగాయకుడు ఆప్తరక్షక
1987 ఔట్ స్టాండింగ్ అచీవ్‌మెంట్ ప్లేబ్యాక్ సింగర్
1984 లైఫ్ టైమ్ అచీవ్‌మెంట్ అవార్డు

### జాతీయ అవార్డులు

1996 ఉత్తమ మేల్‌ప్లేబ్యాక్ సింగర్ మిన్‌సర కన్నావు
1995 బెస్ట్ మేల్ ప్లేబ్యాక్ సింగర్ సంగీత సాగర గానయోగి పంచాక్షర గవాయ్
1988 బెస్ట్ మేల్ ప్లేబ్యాక్ సింగర్ రుద్రవీణ
1983 బెస్ట్ మేల్ ప్లేబ్యాక్ సింగర్ సాగర సంగమం
1981 బెస్ట్ ప్లే బ్యాక్ సింగర్ ఏక్ దూజె కే లియే
1979 బెస్ట్ మేల్ ప్లే బ్యాక్ సింగర్ శంకరాభరణం తదితర చిత్రాలు ఆయన్ని అమాంతం శిఖరాగ్రానికి చేర్చాయి.

# నెల్లూరంటే ప్రాణం!



• బాల్యమంతా సింహపురిలోనే
• ఖాళీ దొరికితే నెల్లూరులో
వాలిపోయే బాలు

**అమరావతి, ఆంధ్రప్రభ బ్యూరో:** గాన గాంధర్వుడు ఎస్పీ బాలసుబ్రహ్మణ్యం మృతితో సింహపురి మూగబోయింది. ఆయన మరణాన్ని నెల్లూరు జిల్లా వాసులతోపాటు యావత్ తెలుగు ప్రజలు జీర్ణించుకోలేకపోతున్నారు. నెల్లూరు జిల్లాలో పుట్టి పెరిగిన బాలుకి జిల్లాతో ప్రత్యేక అనుబంధం ఉంది. ముఖ్యంగా ఆయనకు ప్రాణమిత్రులు ఎందరో నెల్లూరులోనే ఉన్నారు. అందుకే సినీ నేపథ్యంలో ఆయన ఎంత బిజీగా ఉన్నా .. ఖాళీ సమయం దొరికితే నెల్లూరు వచ్చి సందడి చేసేవారు. ప్రస్తుతం ఎస్పీ గానంతోపాటు ఆ సందడి దూరమవడంతో జిల్లా వాసులు కంట తడి పెడుతున్నారు. సింహపురితో ప్రత్యేక అనుబంధం ఆంధ్రా తమిళనాడు సరిహద్దులోని కోనేటమ్మ పేటలో జన్మించిన బాలు నెల్లూరు వీఆర్ హైస్కూల్‌లో పదవ తరగతి వరకూ చదువుకున్నారు. ఆ తరువాత మద్రాస్‌లో ఏఎంఐఈలో చేరి అనంతరం సింగర్‌గా అక్కడి నుండే తన యాత్రను ప్రారంభించారు. అయితే, అప్పటివరకూ నెల్లూరు జిల్లాలో ఉన్న బాలు ఆతరువాత తన కుటుంబాన్ని చెన్నైకి మార్చారు. అక్కడి నుండి పూర్తిగా బిజీ షెడ్యూల్ గడుపుతున్నప్పటికీ ఖాళీ దొరికితే మాత్రం ఎంత దూరంలో ఉన్నా నెల్లూరుకు వచ్చి ఒకటి, రెండు రోజులు సరదాగా గడిపి వెళ్లేవారు. అయితే, బాలు మాత్రం నెల్లూరు వస్తే తిప్పరాజా వారి వీధిలోని తన తండ్రి సాంబమూర్తి నిర్మించిన నివాసంలోనే ఉండేవారు.

## స్నేహితులతో అనుబంధం

నెల్లూరు నగరంలో ఎస్పీ బాలసుబ్రహ్మణ్యానికి ప్రాణ స్నేహితులున్నారు, వారి లో వై కామేశ్వరరావు, వెన్నెలకంటి రాజేంద్రప్రసాద్, హజరత్ బాబు, శేషగిరి దేవీ ప్రసాద్, తుంగా శివప్రభాత్ రెడ్డిలు ప్రముఖంగా ఉన్నారు. వీరి ఆధ్వర్యంలో విజేత ఆర్ట్స్ ఫౌండేషన్‌ను ఏర్పాటుచేసి ప్రతి ఏడాది బాలు తన పుట్టిన రోజున నెల్లూరు టౌన్ హాల్ లో నాటక పోటీలు, పాటల పోటీలు నిర్వహించేవారు. ఈ పోటీల్లో గెలుపొందిన వారికి రూ. లక్ష ప్రోత్సాహక బహుమతిగా బాలు అందజేసేవారు. అయితే, ఈ ఫౌండేషన్ ఏర్పాటుచేశాక ప్రతి ఏడాది బాలు ఏ ప్రాంతంలో ఉన్నా పుట్టిన రోజు వేడుకలకు మాత్రం నెల్లూరులోనే జరుపుకునేవారు. ఒక్క 2017లో మాత్రమే ప్రస్తుతం తమిళనాడులో కలిసిన కోనేటమ్మపేట గ్రామంలో తొలిసారిగా జన్మదిన వేడుకలు జరుపుకున్నారు.

## ప్రారంభోత్సవానికి రాలేకపోయిన బాలు

తన తల్లి జ్ఞాపకార్థం నెల్లూరులోని నివాసాన్ని వేద పాఠశాలకు దానమిచ్చి, రూ. 10 లక్షలతో ఆధునీకరించారు. వాస్తవానికి ఆ వేద పాఠశాలను ఈఏడాది ఏప్రిల్‌లో ప్రారంభించాల్సి ఉంది. అయితే, మార్చి నుండే కరోనా ప్రభావం పెరగడంతో ఆ కార్యక్రమం వాయిదాపడుతూ వచ్చింది. అనేక సందర్భాల్లో వేద పాఠశాల నిర్వాహకులు బాలును కలిసినప్పుడల్లా కరోనా తగ్గాక వస్తానని చెబుతూ వచ్చారు. చివరకు ప్రారంభం చేయకుండానే ఆయన కరోనాతో కన్నుమూశారు.



## స్వచ్ఛ భారత్ అంబాసిడర్‌గా...

స్వచ్ఛభారత్‌కు బ్రాండ్ అంబాసిడర్‌గా నియమితులయ్యారు. ఆ సమయంలో నెల్లూరులో 20 వేల మంది విద్యార్థినీ విద్యార్థులతో నెల్లూరు నగరంలో భారీ ర్యాలీ నిర్వహించారు. పరిశుభ్రత అవసరాన్ని నెల్లూరు ప్రజలకు వివరిస్తూ నగరంలోని రహదారులను శుభ్రంగా ఉంచాలంటూ ఆయనే స్వయంగా పిలుపునిచ్చారు.

## ఆయనతో అనుబంధం నా పూర్వజన్మ సుకృతం

మధుర గాయకుడు ఇప్పుడు అమర గాయకుడయ్యాడంటే నమ్మలేక పోతున్నానని బాలుకు అత్యంత సన్నిహితుల్లో ఒకరైన తుంగా శివప్రభాత్ రెడ్డి చెప్పారు. భారతీయ సినిమా గాయకుడు, గాన గంధర్వుడు, నెల్లూరు ముద్దు బిడ్డ శ్రీపతి పండితారాధ్యుల బాలసుబ్రహ్మణ్యంతో తనకు 23 ఏళ్లనాటి నుండి అనుబంధం ఉందని తెలిపారు. ఆయన పరిచయం ఆత్మీయ అనుబంధంగా, కుటుంబంగా మారి 8 ఏళ్లు పూర్తయిందని తెలిపారు. తొలిపాట పాడింది 1966లో అని, తాను పుట్టింది అదేఏడాదని వయస్సు లో అంత తేడా ఉన్నా బాలు ఎప్పుడూ ఆవ్యత్యాసాన్ని చూపలేదనిగుర్తు చేసుకున్నారు.

# నెల్లూరంటే ప్రాణం!



- బాల్యమంతా సింహపురిలోనే
- ఖాళీ దొరికితే నెల్లూరులో వాలిపోయే బాలు


**అమరావతి, ఆంధ్రప్రభ బ్యూరో:** గాన గాంధర్వుడు ఎస్పీబాలసుబ్రహ్మణ్యం మృతితో సింహపురి మూగబోయింది. ఆయన మరణాన్ని నెల్లూరు జిల్లా వాసులతోపాటు యావత్ తెలుగు ప్రజలు జీర్ణించుకోలేకపోతున్నారు. నెల్లూరు జిల్లాలో పుట్టి పెరిగిన బాలుకి జిల్లాతో ప్రత్యేక అనుబంధం ఉంది. ముఖ్యంగా ఆయనకు ప్రాణమిత్రులు ఎందరో నెల్లూరులోనే ఉన్నారు. అందుకే సినీ నేపథ్యంలో ఆయన ఎంత బిజీగా ఉన్నా .. ఖాళీ సమయం దొరికితే నెల్లూరు వచ్చి సందడి చేసేవారు. ప్రస్తుతం ఎస్పీ గానంతోపాటు ఆ సందడి దూరమవడంతో జిల్లా వాసులు కంట తడి పెడుతున్నారు. సింహపురితో ప్రత్యేక అనుబంధం ఆంధ్రా తమిళనాడు సరిహద్దులోని కోనేటమ్మ పేటలో జన్మించిన బాలు నెల్లూరు వీఆర్ హైస్కూల్‌లో పదవ తరగతి వరకూ చదువుకున్నారు. ఆ తరువాత మద్రాస్‌లో ఏఎంఐఈలో చేరి అనంతరం సింగర్‌గా అక్కడి నుండే తన యాత్రను ప్రారంభించారు. అయితే, అప్పటివరకూ నెల్లూరు జిల్లాలో ఉన్న బాలు ఆతరువాత తన కుటుంబాన్ని చెన్నైకి మార్చారు. అక్కడి నుండి పూర్తిగా బిజీ షెడ్యూల్ గడుపుతున్నప్పటికీ ఖాళీ దొరికితే మాత్రం ఎంత దూరంలో ఉన్నా నెల్లూరుకు వచ్చి ఒకటి, రెండు రోజులు సరదాగా గడిపి వెళ్లేవారు. అయితే, బాలు మాత్రం నెల్లూరు వస్తే తిప్పరాజావారి వీధిలోని తన తండ్రి సాంబమూర్తి నిర్మించిన నివాసంలోనే ఉండేవారు.

## స్నేహితులతో అనుబంధం

నెల్లూరు నగరంలో ఎస్పీ బాల సుబ్రహ్మణ్యానికి ప్రాణ స్నేహితులున్నారు, వారి లో వై కామేశ్వరరావు, వెన్నెలకంటి రాజేంద్ర ప్రసాద్, హజరత్ బాబు, శేషగిరి దేవీ ప్రసాద్, తుంగా శివప్రభాత్ రెడ్డిలు ప్రముఖంగా ఉన్నారు. వీరి ఆధ్వర్యంలో విజేత ఆర్ట్స్ ఫౌండేషన్‌ను ఏర్పాటుచేసి ప్రతి ఏడాది బాలు తన పుట్టిన రోజున నెల్లూరు టౌన్ హాల్ లో నాటక పోటీలు, పాటల పోటీలు నిర్వహించేవారు. ఈ పోటీల్లో గెలుపొందిన వారికి రూ. లక్ష ప్రోత్సాహక బహుమతిగా బాలు అందజేసేవారు. అయితే, ఈ ఫౌండేషన్ ఏర్పాటుచేశాక ప్రతి ఏడాది బాలు ఏ ప్రాంతంలో ఉన్నా పుట్టిన రోజు వేడుకలకు మాత్రం నెల్లూరులోనే జరుపుకునేవారు. ఒక్క 2017లో మాత్రమే ప్రస్తుతం తమిళనాడులో కలిసిన కోనేటమ్మపేట గ్రామంలో తొలిసారిగా జన్మదిన వేడుకలు జరుపుకున్నారు.

### ప్రారంభోత్సవానికి రాలేకపోయిన బాలు

తన తల్లి జ్ఞాపకార్థం నెల్లూరులోని నివాసాన్ని వేద పాఠశాలకు దానమిచ్చి, రూ. 10 లక్షలతో ఆధునీకరించారు. వాస్తవానికి ఆ వేద పాఠశాలను ఈఏడాది ఏప్రిల్‌లో ప్రారంభించాల్సి ఉంది. అయితే, మార్చి నుండే కరోనా ప్రభావం పెరగడంతో ఆ కార్యక్రమం వాయిదాపడుతూ వచ్చింది. అనేక సందర్భాల్లో వేద పాఠశాల నిర్వాహకులు బాలును కలిసినప్పుడల్లా కరోనా తగ్గాక వస్తానని చెబుతూ వచ్చారు. చివరకు ప్రారంభం చేయకుండానే ఆయన కరోనాతో కన్నుమూశారు.



### స్వచ్ఛ భారత్ అంబాసిడర్‌గా...

స్వచ్ఛభారత్‌కు బ్రాండ్ అంబాసిడర్‌గా నియమితులయ్యారు. ఆ సమయంలో నెల్లూరులో 20 వేల మంది విద్యార్థినీ విద్యార్థులతో నెల్లూరు నగరంలో భారీ ర్యాలీ నిర్వహించారు. పరిశుభ్రత అవసరాన్ని నెల్లూరు ప్రజలకు వివరిస్తూ నగరంలోని రహదారులను శుభ్రంగా ఉంచాలంటూ ఆయనే స్వయంగా పిలుపునిచ్చారు.

### ఆయనతో అనుబంధం నా పూర్వజన్మ సుకృతం

మధుర గాయకుడు ఇప్పుడు అమర గాయకుడయ్యాడంటే నమ్మలేక పోతున్నానని బాలుకు అత్యంత సన్నిహితుల్లో ఒకరైన తుంగా శివప్రభాత్ రెడ్డి చెప్పారు. భారతీయ సినిమా గాయకుడు, గాన గంధర్వుడు, నెల్లూరు ముద్దు బిడ్డ శ్రీపతి పండితారాధ్యుల బాలసుబ్రహ్మణ్యంతో తనకు 23 ఏళ్లనాటి నుండి అనుబంధం ఉందని తెలిపారు. ఆయన పరిచయం ఆత్మీయ అనుబంధంగా, కుటుంబంగా మారి 8 ఏళ్లు పూర్తయిందని తెలిపారు. తొలిపాట పాడింది 1966లో అని, తాను పుట్టింది అదేఏడాదని వయస్సు లో అంత తేడా ఉన్నా బాలు ఎప్పుడూ ఆవ్యత్యాసాన్ని చూపలేదనిగుర్తు చేసుకున్నారు.

# 'ఎక్మో'తో ఆగని మృత్యువు..?


- జయలలిత విషయంలోనూ ఇదే..
- బాలసుబ్రహ్మణ్యంకు ఎక్మో చికిత్స
- ఇద్దరికీ చెన్నై ఎంజీఎంలోనే వైద్యం
- ఇద్దరికీ లండన్ నుంచి వైద్యులు

చెన్నైలోని ఎంజీఎం ఆస్పత్రి అనగానే గురుతొచ్చేది.. జయలలిత ఆఖరి రోజులు.. 2016 ఆమె ఈ వైద్యశాలలోనే కన్నుమూసింది. ఎన్నో అత్యాధునిక సౌకర్యాలకు నెలవైన ఈ ఆస్పత్రిలో చాలా మంది వీఐపీలే చికిత్స తీసుకుంటారు. తాజాగా మరోసారి ఎంజీఎం ఆస్పత్రి వార్తల్లో నిలిచింది. గాన గంధర్వుడు ఎస్పీ బాల సుబ్రహ్మణ్యం శుక్రవారం మధ్యాహ్నం 1.04 నిమిషాలకు కన్నుమూశారు. ఒకే ఆస్పత్రి.. ఒకే రకమైన వైద్యం.. లండన్ నుంచి వైద్యుల రాక.. చివరికి పరిస్థితి విషమించి.. భౌతికంగా దూరం కావడం.. జయలలిత విషయంలో జరిగిందే.. ఎస్పీ బాల సుబ్రహ్మణ్యం విషయంలో జరిగింది.. జయలలిత వైద్య విషయంలో.. లండన్ బ్రిడ్జ్ హాస్పిటల్ నుంచి రిచర్డ్ బీలే వచ్చారు. ఇతను ఇంటెన్సివిస్ట్ స్పెషలిస్టు. ఇంటెన్సివ్ కేర్ ట్రీట్ అందించడంలో నిపుణుడు. మూడు నెలల కాలంలో మూడు సార్లు లండన్ నుంచి చెన్నైకు వచ్చాడు. చివరికి ఆయన నేతృత్వంలోనే జయలలితకు ఎక్మో ట్రీట్ అందించడం జరిగింది. అలాంటి వైద్యమే ఎస్పీ బాలుకు అందించారు. జయలలిత ఆరోగ్య పరిస్థితి ఆ చికిత్సకు సపోర్టు చేయకపోవడంతో ఆమె ప్రాణాలు వదిలారు. దీంతో మరోసారి ఈ ఎక్మో ట్రీట్‌మెంట్ తెరపైకి వచ్చింది.

కరోనా వచ్చిన తరువాత ఎక్మో వైద్యం పేరు ప్రముఖంగా వినిపిస్తోంది. ఎక్మో ట్రీట్‌మెంట్ హైదరాబాద్‌లో జులై 9న వరంగల్ జిల్లాకు చెందిన పీడియాట్రిషియన్ డాక్టర్ దయానంద్ సాగర్‌కు అందించారు. ఆ తరువాత అతను కోలుకున్నాడు. ఇది దక్షిణ భారతదేశంలో కరోనా విషయంలో తొలి ఎక్మో ట్రీట్‌మెంట్. ఎక్మో అంటే.. ఎక్స్‌ట్రాకార్పోరియల్ మెంబ్రేన్ ఆక్సిజనేషన్.

### ఆపదలో ప్రాణరక్షణ 'ఎక్మో'

ఎక్మో అత్యాధునిక వైద్య విధానం. సుదీర్ఘ అస్వస్థత నుంచి కోలుకుంటున్న దశలో ఉన్నట్టుండి గుండెపోటు ముంచుకురావటం, అత్యవసరంగా 'ఎక్మో' యంత్రం మీద ఉంచి కొన్ని గంటల పాటు చికిత్స అందించటంతో దీనిపై అందరికీ ఆసక్తి పెరిగింది. అసలేమిటీ యంత్ర చికిత్స? దీన్ని ఎవరికి చేస్తారు? దీంతో ఎంత క్లిష్టమైన సందర్భాన్ని అయినా అధిగమించొచ్చా?.. ఇటువంటి ఎన్నో ప్రశ్నలు ప్రజల్లో ఉత్సుకతను రేకెత్తించాయి. ఈ నేపథ్యంలో ఈ అత్యాధునిక చికిత్సా విధానానికి సంబంధించిన పూర్తి వివరాలను తెలుసుకుందాం..





### పాశ్చాత్య దేశాల్లోనే వాడకం

పాశ్చాత్య దేశాల్లో చాలా విస్తృతంగా వాడకంలో ఉంది. కీలక ఘడియల్లో మన ఊపిరితిత్తుల పనినీ, అవసరమైతే గుండె పనిని కూడా బయటే పూర్తి చేసి.. మన దేహాన్ని నిలబెట్టే సంక్లిష్టమైన ప్రత్యేక చికిత్సా విధానం ఇది. వెంటిలేటర్ల గురించి అందరికీ తెలుసు. రోగి శ్వాస పీల్చుకోలేకపోతున్న తరుణంలో బయటి నుంచి ఆక్సిజన్‌ను ఇచ్చి.. రోగిని బతికించే కీలకమైన విధానం ఇది. అయితే రోగి ఊపిరి తిత్తులు బాగా పని చేస్తున్నప్పుడే ఈ విధానం పనికొస్తుంది. కానీ రోగి ఊపిరితిత్తులు కూడా సరిగా పనిచేయక.. వెంటిలేటర్‌తో కూడా ఉపయోగం లేని సందర్భాల్లో.. రోగి ప్రాణ రక్షణ కోసం అక్కరకొచ్చే విధానమే 'ఎక్మో'!



# శ్రీవారికి పాటల మాలిక

**తిరుమల, ప్రభన్యూస్:** ఆధ్యాత్మిక పాటల ఆలాపనలో బాలుది ప్రత్యేక స్థానం. మరీ ముఖ్యంగా శ్రీవారిపై పాటలంటే మరీ ఇష్టపడేవారు. భక్తిపారవశ్యంలో ఆలపించేవారు. అనేక పర్యాయాలు శ్రీవారిసేవలో తరించారు. అంతేకాకుండా శ్రీవారిపై రూపొందించిన అనేక చిత్రాలలో పాటలను ఆయనే పాడారు. అన్నమయ్య, వేంకటేశ్వరస్వామి మహత్యం, శ్రీరామదాసు వంటి భక్తిరస చిత్రాలలో వేంకటేశ్వరస్వామివారిపై అపారమైన భక్తిభావంతో పాటలను ఆలాపన చేశారు. అలాగే తిరుపతిలో జరిగిన తెలుగు మహాసభలు, మహతి ఆడిటోరియంలో జరిగిన అనేక కార్యక్రమాల్లో ఆయన పాల్గొని స్వామివారిపై ఉన్న భక్తిభావాన్ని చాటుకున్నారు. ఇక శివభక్తుడైన బాలు పాడిన బిల్వాష్టకం కర్ణపేయం. కాశీలోని విశ్వనాథ ఆలయంలో ఆయన బిల్వాష్టకం రోజూ వినిపిస్తారని చెబుతారు. ఇక శంకరాభరణంలో ఆయన ఆలపించిన 'శంకరా' వంటి పాటలు జనరంజకమయ్యాయి. షిర్డీ సాయిపైకూడా ఆయన ఎన్నో పాటలు పాడారు.



# నెగెటివ్ వచ్చిందని నిర్లక్ష్యం తగదు

**ఆంధ్రప్రభతో ప్రముఖ వైరల్ స్పెషలిస్ట్ డాక్టర్ ప్రభుకుమార్**

కరోనా నెగెటివ్ వచ్చినప్పటికీ మరణాల సంఖ్య తగ్గడం లేదనడానికి ఎస్పీబాలు మృతి ఒక నిదర్శనమని, తొలుత పాజిటివ్ వచ్చి చికిత్స తర్వాత నెగెటివ్ వచ్చింది కదాని ఊపిరిపీల్చుకుంటే ప్రమాదమేనని ప్రముఖ వైరల్ స్పెషలిస్ట్ డాక్టర్ చల్లగాలి ప్రభుకుమార్ చెప్పారు. ఎస్పీ బాలు ఆరోగ్య సమస్యలు తెచ్చిన అనర్థంపై డాక్టర్ ప్రభుకుమార్ ఆంధ్రప్రభ ప్రతినిధితో మాట్లాడారు. కరోనా వచ్చిన పేషెంట్‌కు ఇతరత్రా ఆరోగ్య సమస్యలున్నా వైరస్ తతంగం ఆగదు. తన పని తాను చేసుకుంటూ పోతుందని బాలసుబ్రమణ్యం విషయంలో రుజువయిందని ఆయన అన్నారు. ఆరంభంలో నిర్లక్ష్యం చేశారని, ఊపిరితిత్తులు డ్యామేజ్ అయిన తర్వాత తెలుసుకున్నారని అభిప్రాయపడ్డారు. చికిత్స ప్రారంభం అయినప్పటికీ శరీరంలోని ఇతర అవయవాలు ఒక్కొటి దెబ్బతినడం వల్ల శరీర వ్యవస్థ కుయుపడిందని ఆయన తెలిపారు. స్థూలకాయం వంటి ఆరోగ్య సమస్యలు ఉండటం కూడా సమస్యగా మారిందని, ఆరంభంలో చికిత్స చేయించుకుంటే ఇంత అనర్థం జరిగేది కాదని, ఎవరైనా శ్వాసనాళాలు దెబ్బతినకముందే జాగ్రత్త పడటం మంచిదన్నారు.



# 'ఎక్మో'తో ఆగని మృత్యువు..?

• జయలలిత విషయంలోనూ ఇదే.. • బాలసుబ్రహ్మణ్యంకు ఎక్మో చికిత్స


• ఇద్దరికీ  చెన్నై ఎంజీఎంలోనే వైద్యం • ఇద్దరికీ లండన్ నుంచి వైద్యులు

**చె**న్నైలోని ఎంజీఎం ఆస్పత్రి అనగానే గురుకొచ్చేది.. జయలలిత ఆఖరి రోజులు.. 2016 ఆమె ఈ వైద్యశాలలోనే కన్నుమూసింది. ఎన్నో అత్యాధునిక సౌకర్యాలకు నెలవైన ఈ ఆస్పత్రిలో చాలా మంది వీఐపీలే చికిత్స తీసుకుంటారు. తాజాగా మరోసారి ఎంజీఎం ఆస్పత్రి వార్తల్లో నిలిచింది. గాన గంధర్వుడు ఎస్పీ బాల సుబ్రహ్మణ్యం శుక్రవారం మధ్యాహ్నం 1.04 నిమిషాలకు కన్నుమూశారు. ఒకే ఆస్పత్రి.. ఒకే రకమైన వైద్యం.. లండన్ నుంచి వైద్యుల రాక.. చివరికి పరిస్థితి విషమించి.. భౌతికంగా దూరం కావడం.. జయలలిత విషయంలో జరిగిందే.. ఎస్పీ బాల సుబ్రహ్మణ్యం విషయంలో జరిగింది.. జయలలిత వైద్య విషయంలో.. లండన్ బ్రిడ్జ్ హాస్పిటల్ నుంచి రిచర్డ్ బీలే వచ్చారు. ఇతను ఇంటెన్సివిస్ట్ స్పెషలిస్టు. ఇంటెన్సివ్ కేర్ ట్రీట్ అందించడంలో నిపుణుడు. మూడు నెలల కాలంలో మూడు సార్లు లండన్ నుంచి చెన్నైకు వచ్చాడు. చివరికి ఆయన నేతృత్వంలోనే జయలలితకు ఎక్మో ట్రీట్ అందించడం జరిగింది. అలాంటి వైద్యమే ఎస్పీ బాలుకు అందించారు. జయలలిత ఆరోగ్య పరిస్థితి ఆ చికిత్సకు సపోర్టు చేయకపోవడంతో ఆమె ప్రాణాలు వదిలారు. దీంతో మరోసారి ఈ ఎక్మో ట్రీట్‌మెంట్ తెరపైకి వచ్చింది.

కరోనా వచ్చిన తరువాత ఎక్మో వైద్యం పేరు ప్రముఖంగా వినిపిస్తోంది. ఎక్మో ట్రీట్‌మెంట్ హైదరాబాద్‌లో జులై 9న వరంగల్ జిల్లాకు చెందిన పీడియాట్రిషియన్ డాక్టర్ దయానంద్ సాగర్‌కు అందించారు. ఆ తరువాత అతను కోలుకున్నాడు. ఇది దక్షిణ భారతదేశంలో కరోనా విషయంలో తొలి ఎక్మో ట్రీట్‌మెంట్. ఎక్మో అంటే.. ఎక్స్‌ట్రాకార్పోరియల్ మెంబ్రేన్ ఆక్సిజనేషన్.

## ఆపదలో ప్రాణరక్షణ 'ఎక్మో'

ఎక్మో అత్యాధునిక వైద్య విధానం. సుదీర్ఘ అస్వస్థత నుంచి కోలుకుంటున్న దశలో ఉన్నట్టుండి గుండెపోటు ముంచుకురావటం, అత్యవసరంగా 'ఎక్మో' యంత్రం మీద ఉంచి కొన్ని గంటల పాటు చికిత్స అందించటంతో దీనిపై అందరికీ ఆసక్తి పెరిగింది. అసలేమిటీ యంత్ర చికిత్స? దీన్ని ఎవరికి చేస్తారు? దీంతో ఎంత క్లిష్టమైన సందర్భాన్ని అయినా అధిగమించొచ్చా?.. ఇటువంటి ఎన్నో ప్రశ్నలు ప్రజల్లో ఉత్సుకతను రేకెత్తించాయి. ఈ నేపథ్యంలో ఈ అత్యాధునిక చికిత్సా విధానానికి సంబంధించిన పూర్తి వివరాలను తెలుసుకుందాం..






## పాశ్చాత్య దేశాల్లోనే వాడకం

పాశ్చాత్య దేశాల్లో చాలా విస్తృతంగా వాడకంలో ఉంది. కీలక ఘడియల్లో మన ఊపిరితిత్తుల పనినీ, అవసరమైతే గుండె పనిని కూడా బయటే పూర్తి చేసి.. మన దేహాన్ని నిలబెట్టే సంక్లిష్టమైన ప్రత్యేక చికిత్సా విధానం ఇది. వెంటిలేటర్ల గురించి అందరికీ తెలుసు. రోగి శ్వాస పీల్చుకోలేకపోతున్న తరుణంలో బయటి నుంచి ఆక్సిజన్‌ను ఇచ్చి.. రోగిని బతికించే కీలకమైన విధానం ఇది. అయితే రోగి ఊపిరి తిత్తులు బాగా పని చేస్తున్నప్పుడే ఈ విధానం పనికొస్తుంది. కానీ రోగి ఊపిరితిత్తులు కూడా సరిగా పనిచేయక.. వెంటిలేటర్‌తో కూడా ఉపయోగం లేని సందర్భాల్లో.. రోగి ప్రాణ రక్షణ కోసం అక్కరకొచ్చే విధానమే 'ఎక్మో'!



# ఆంధ్రప్రభ వారపత్రికలో... తీపిగుర్తులు

# 55 ఏళ్లక్రితం... బాలు పరిచయం




**ఎస్పీ బాలసుబ్రహ్మణ్యం గాయకుడిగా మారేందుకు దారితీసిన పరిణామాలు.. ఎలా అవకాశందక్కింది.? ఆయనలో దాగివున్న అద్భుత స్వరాన్ని గుర్తించి.. ప్రోత్సహించినవారు ఎవరో తెలియజేస్తూ 55 ఏళ్ల క్రితం ఆంధ్రప్రభ వార పత్రికలో 'పరిచయం- కొత్త గాయకుడు బాలసుబ్రహ్మణ్యం' పేరిట విశేషాలు ప్రచురితమయ్యాయి. అలనాడు ప్రచురితమైన కథనంలో ప్రత్యేక విశేషాలు పాఠకుల కోసం...**

శ్రీశ్రీశ్రీ మార్యాదరామన్న చిత్రంలో ఒక కొత్త అబ్బాయి పాడారు. మంచి గొంతు.. పాట అద్భుతంగా ఉంది. పాట పాడిన ఆ అబ్బాయి పేరు బాలసుబ్రహ్మణ్యం. చిత్రాల్లో పాడటం ఆయనకు అదే మొదటిసారి. బాల సుబ్రహ్మణ్యం పాట విని ఆయన్ని చూసిన వాళ్లు అతనే ఆ పాట పాడాడంటే నమ్మరు. ఎందుకంటే ఘనమైన కూత కూసిన పిట్ట.. ఇంత కొంచెం ఉండడం ఏమిటని అనుకుంటారు. ఆ అబ్బాయి ఇంకా అబ్బాయే. ఇరవై రెండేళ్ల వాడు. ఏఎంఐఈ చదువుకున్నాడు. బాల సుబ్రహ్మణ్యం తండ్రి గారు హరికథలు చెబుతారు. ఆయన పేరు శ్రీపతి పండితారాధ్యుల సాంబమూర్తి. ఆ వాసన బాలసుబ్రహ్మణ్యంలో చిన్నప్పుడు ప్రవేశించింది. తండ్రిగారి పాటలు, సినిమాపాటలూ పాడడం సాగించారు. పాటలు పాడడంలో మంచి ఉత్సాహం చూపారు. అయితే సంగీతం నేర్చుకోలేదు. చదువుకోవడంతోనే సరిపోయింది.

## పాటల పోటీ మలుపుతిప్పింది

1963లో మద్రాసులో సోషల్ అండ్ కల్చరల్ క్లబ్ వారు నాటక పోటీలు, సంగీతంలో పాటల పోటీలూ జరిపేవారు. ఉత్సాహం గల బాలసుబ్రహ్మణ్యం నెల్లూరు నుంచి వెళ్లి ఆ పోటీల్లో పాల్గొనేవారు. తెలిక పాటల పోటీలలో బాల సుబ్రహ్మణ్యంకు ప్రథమ బహుమతి లభించింది. ఆ పోటీకి న్యాయనిర్ణేతలు పెండ్యాల, ఘంటసాల, సుసర్ల.

## సంగీత దర్శకుడు కోదండపాణి పాట విన్నారు

ప్రేక్షకుల్లో కూర్చొని బాలసుబ్రహ్మణ్యం పాట విన్న సంగీత దర్శకుడు కోదండపాణికి గొంతు బాగా నచ్చింది. "మీ పాట పాడే పద్ధతి నాకుబాగానచ్చింది. మీచేతనేను చిత్రాల్లో పాడిస్తాను. ఐతే ఇప్పుడు మీ గొంతు మరీ లేతగా ఉంది" అని చెప్పి బాలును అభినందించారు. కోదండపాణికి బాలు గొంతు ఎంత నచ్చిందో... బాలుకు కూడా కోదండపాణి అభినందనలు అంత బాగా నచ్చాయి. తనలేతగొంతు ఎప్పుడు కాస్త ముదిరితే అప్పుడు వెళ్లి కోదండపాణిని చూడాలని అనుకున్నారు. అక్కడి నుంచి తన గాత్రం మీద శ్రద్ధ తీసుకున్నాడు. వీలునప్పుడు కోదండపాణిని చూడడం కూడా సాగించారు. బాల సుబ్రహ్మణ్యం సొంత ఉరు నెల్లూరే అయినా మద్రాసులో ఏఎంఐఈ చదవ డం వల్ల కోదండపాణి గారిని చూడడానికి అప్పుడప్పుడు చూడ డానికి అవకాశం లభించింది.



55ఏళ్ల క్రితం బాలును పరిచయం చేస్తూ ఆంధ్రప్రభ వీక్లీలో ప్రచురితమైన కథనం..

## పద్మనాభానికి బాలు పాట బాగా నచ్చింది

మర్యాదరామన్న చిత్రప్రారంభానికి ముందు కోదండపాణి, బాల సుబ్రహ్మణ్యానికి కబురు చేసి పద్మనాభానికి అతని పాట విని పించారు. పద్మనాబానికి బాల సుబ్రహ్మణ్యం గొంతు బాగా నచ్చింది. కొత్త వారిని ప్రోత్సహించాలన్న గట్టి నమ్మకం గల పద్మనాభం వారం తర్వాత బాల సుబ్రహ్మ ణ్యాన్ని పిలిపించి పాట ఇచ్చారు. ఆ పాటే 'మర్యాద రామన్న'లో అతను శోభన్ బాబాకు పాడిన '' ఏమి ఈ వింత మోహం" అన్నపాట. బాల సుబ్రహ్మణ్యానికి ప్రారంభంలో మరో మంచి అవకాశం కూడా కలిగింది. సుశీల, శ్రీనివాస్, రఘురామయ్యల పరిచయం కలగడం.. వారితో కలిసి పాడటం, తర్వాత దర్బార్‌లో పద్మనాభం ముసలి పాత్రలో చదివిన '' విశ్వముకంటెను విపులమైనది ఏది?" అన్న పద్యాన్ని కూడా పాడాడు. అతని పాటను మె చ్చుకున్న వాళ్లు.. పద్యాన్నీ మెచ్చు కున్నారు.నాకు మొదటి అవకా శాన్ని కలగజేసిన కోదండపాణి గారికీ, పద్మనాభం గారికి నేను కృతజ్ఞతలు చెప్పుకోవడం కంటే వేరే చెప్పుకోవడానికి నాకేం లేదు.. అని ఆనాడు

## కోదండపాణి, పద్మనాభానికి కృతజ్ఞతలు

నాకు మొదటి అవకాశాన్ని కలగ జేసిన కోదండపాణి గారికీ, పద్మనాభం గారికి నేను కృతజ్ఞ తలు చెప్పుకోవడం కంటే వేరే చెప్పుకోవడానికి నాకేం లేదు.. అని ఆనాడు బాలసుబ్రహ్మణ్యం ఆంధ్రప్రభతో చెప్పారు.









## సంగీతం నేర్చుకోకపోయినా అవలీలగా ట్యూన్ పట్టారు

బాలసుబ్రహ్మణ్యం సంగీతం నేర్చుకోలేదు. అప్పుడప్పుడే నేర్చుకుంటున్నాడు. హిందుస్తానీ, కర్ణాటకసంగీతాలనుశాస్త్రీయంగా నేర్చుకోవాలని కృషి చేస్తున్నారు. కోదండపాణి సంగీత దర్శకత్వంలో నిర్మించిన 'మూగజీవులు' చిత్రంలో కూడా బాలసుబ్రహ్మణ్యం పద్యం, శ్లోకాలూ చదివారు. కోదండపాణీ, అతన్ని మహాదేవన్‌కు పరిచయం చేశారు. మహాదేవన్ అతనికి 'ప్రైవేట్ మాస్టారు' చిత్రంలో అవకాశం ఇచ్చారు. అందులో రామ్ మోహన్‌కు 'సోలో' పాడారు బాలసుబ్రహ్మణ్యం. అప్పుడు ఒక కన్నడ చిత్రంలో కూడా ఆయనకు అవకాశం కలిగింది. చదువుకుంటున్న రోజుల్లోనే బాలసుబ్రహ్మణ్యానికి పాటల పోటీలలో బహుమతులు వచ్చాయి. ఆలిండియా వారు జరిపిన పాటల పోటీలలో కూడా ఆయన బహుమతి పొందారు. చాలా సభలలోనూ సమావేశాలలోనూ అతను పాటలు పాడారు. సంగీతం ఒకరి దగ్గర నేర్చుకోకపోయినా రాగతాలాల జ్ఞానం, సంగీత జ్ఞానం పుష్కలంగా ఉండడం వల్ల బాల సుబ్రహ్మణ్యం ఏమాత్రం ఇబ్బందీ.. కష్టమూ పడకుండా అవలీలగా ట్యూన్‌ను పట్టగలిగి.. పాడగలిగారు. అతనిచేత పాడించిన సంగీతదర్శకులిద్దరూ అతను తప్పకుండా పైకి రాగలరనే ఆశాభావాన్ని వ్యక్తం చేశారు.



## బాలు... కుటుంబం

- బాలు సోదరి ఎస్పీ శైలజ కూడా సినీ నేపథ్య గాయని. ఈమె సోదరుడితో కలిసి పలు చిత్రాల్లో పాటలు పాడింది. ఈమె నటుడు శుభలేఖ సుధాకర్‌ను వివాహమాడింది.
- బాలు తల్లి శకుంతలమ్మ 2019 ఫిబ్రవరి 4 న 89 సంవత్సరాల వయసులో నెల్లూరులో మరణించింది.
- నెల్లూరులోని శ్రీ కస్తూర్బా కళాక్షేత్రంలో బాలసుబ్రహ్మణ్యం తన తండ్రి సాంబమూర్తి విగ్రహాన్ని ఆవిష్కరించారు.
- ఎస్పీ బాలుకు సావిత్రితో వివాహం జరిగింది. వీరికి ఇద్దరు పిల్లలు పల్లవి, ఎస్పీ చరణ్ ఉన్నారు. కొడుకు ఎస్పీ చరణ్ కొన్ని సినిమాల్లో పాటలు పాడి, తర్వాత సినీ నిర్మాతగా కూడా మారారు.
- ఈటీవీలో పాడుతా తీయగా కార్యక్రమంతో బాల సుబ్రహ్మణ్యం బుల్లితెర ప్రవేశం చేశారు. అనేక మంది కొత్త గాయనీ గాయకులను ఈ కార్యక్రమం ద్వారా ఆయన పరిచయం చేశారు. 1996లో మొదలైన ఈ కార్యక్రమం ఇంకా కొనసాగుతూనే ఉంది.



# సరిగమల కంట కన్నీరు!




## నా విజయం వెనుక బాలు ఉన్నారు : చిరంజీవి


గాన గంధర్వుడు ఎస్.పి.బాలసుబ్రమణ్యం మరణ వార్త సినీ ప్రముఖులను కలచివేసింది. అజాత శత్రువుగా అందరితో బాలు స్నేహభావంతో ఉండేవారు. ఎప్పుడూ చిరునవ్వుతో కనిపించేవారు. ఆయన ఆలోచన ఎప్పుడూ పాట కోసమే. దాదాపు ఐదున్నర దశాబ్దాలుగా వివాదరహితుడిగా ఉన్నారు. చాలా మందితో వ్యక్తిగత సంబంధాలున్నాయి. అందుకే బాలు మరణ వార్తను వారు తట్టుకోలేకపోతున్నారు. బాలు గురించి చెప్పండి అంటే కన్నీళ్లు ఆపుకోలేకపోతున్నారు. కొందరైతే బోరు విలపిస్తున్నారు. భరణి, సిరివెన్నెల దుఃఖ: ఆపుకోలేకపోయారు. మెగాస్టార్ చిరంజీవిని సైతం బాలు మరణ వార్త విషాదంలో ముంచింది. తన సక్సెస్‌లో బాలు పాత్ర ఉందని చెబుతూ కంటనీరు పెట్టారు.



బాలసుబ్రమణ్యంగారు ఇక మనమధ్య లేరు అనే చేదు నిజాన్ని జీర్ణించుకోలేకపోతున్నాను. ఆయన హాస్పటల్‌లో చేరినప్పటికి నుండి మళ్లీ మనమధ్యకు వస్తారని, ఆయన వైభవం చూస్తామని ఎంతో ఆశగా ఎదురు చూసిన నాకు ఆయన లేరు శాశ్వతంగా దూరమయ్యారని తెలిసి గుండె తరుక్కుపోతోంది. ఎంతగా అంటే నా సొంత కుటుంబసభ్యుడిని, అన్నయ్యని పోగొట్టుకున్న బాధ కలుగుతోంది. మా మధ్య కుటుంబఅనుబంధం ఉంది. చెన్నైలో పక్క పక్క వీధుల్లో ఉండేవారం. అన్నయ్యా అని పిలిచేవాడిని. తమ్ముడు అని ఆప్యాయంగా పిలిచేవారు. తరచుగా వారి కుటుంబ సభ్యులతో మాట్లాడుతున్నా. బాలు అన్నయ్య తిరిగి వచ్చేస్తారని అంటున్నారు. నేను అదే నమ్మకంతో ఉన్నా. కానీ ఇంత త్వరగా బాలుగారు విడిచిపోతారని అనుకోలేదు. నా సక్సెస్ వెనుక ఆయన ఉన్నారని నమ్ముతాను. ఎందుకంటే సాంగ్స్ విషయంలో ఆయన కంట్రీబ్యూషన్ అంతా ఇంత కాదు. నా సక్సెస్‌కు కారణం సాంగ్స్. వాటికి కారణం బాలుగారు. నా విజయం వెనుక, నా అభివృద్ధి, ప్రజాదరణ వెనుక ఆయన ఉత్సాహం, ప్రోత్సాహం ఉందని నమ్ముతాను. ఎప్పటికీ ఆయనకు రుణపడి ఉంటాను. 80, 90 దశకాల్లో సూపర్‌హిట్ సాంగ్స్ ఇచ్చిన బాలుగారు నా కెరీర్ పరంగా ఈ స్థాయిలో ఉండటానికి కారణమైన బాలుగారిని ఎప్పటికీ మరిచిపోలేదు. కెరీర్ ప్రారంభంలో అన్నయ్యా అని నువ్వు అని అనేవాడిని. ఆయన గొప్పదనం తెలియడంతో మీరు అని పిలిచేవాడిని. అది గమనించి "ఏమయ్యా .... నన్ను మీరు మీరు అంటూ దూరం చేస్తావేమిటీ?" అని చనువుగా మందలించేవారు. అలాంటి అన్నయ్య దూరం కావడం బాధ అనిపిస్తోంది. ఘంటసాల గారి తర్వాత ఆ స్థానం ఎవరు భర్తీ చేస్తారని అనుకుంటున్న తరుణంలో బాలుగారు భర్తీ చేశారు.

బహుముఖ ప్రజ్ఞాశాలి బాలు తర్వాత ఆ స్థానం ఎవరు పూరిస్తారనేదానికి సమాధానం లేదు. ఎవరూ పూరించలేరు. మళ్లీ బాలు పునర్జన్మిస్తేనే ఆ స్థానం భర్తీ అవుతుంది. తెలుగే కాదు ఏ భాషను అయినా సరే గౌరవించే వారు. తెలుగును అమితంగా ప్రేమిస్తారు. తెలుగు తీయదనం ఆయన పాటల్లో, మాటల్లో కనిపించేది. ఇతర భాషా గాయకులు పాడితే తెలుగును ఖూనీ చేయకండని అనేవారు. నేను కమర్షియల్ చట్రంలో పడి నటనకు దూరం అవుతున్నాను అనే వారు. నువ్వు మంచి నటుడివి అని ప్రోత్సహించేవారు.

రుద్రవీణ, ఆపద్బాంధవుడు, ఆరాధన వంటి చిత్రాలు చేయడానికి ఆయన మాటలే కారణం కావచ్చు. వారి కుటుంబసభ్యులకు సానుభూతిని తెలియజేస్తూ, బాలు అమర్ హై....



### సంగీత ప్రపంచంలో నిశ్శబ్దం
### కె రాఘవేంద్రరావు

రాగాలన్నీ మూగబోయాయి.. నువ్వు లేని లోటు తీర్చలేనిది.!! నా ప్రియమైన బాలు .. సంగీత ప్రపంచంలో నిశ్శబ్దం ఆవరించించింది. సరిగమలన్నీ కన్నీళ్లు పెడుతున్నాయి.



### బాలు నా ఆరోప్రాణం
### - కె.విశ్వనాథ్

బాలు నా సోదరుడే కాదు నా ఆరోప్రాణం. ఇంత త్వరగా వెళతాడని అనుకోలేదు. ఇలాంటప్పుడు మాట్లాడేందుకు మాటలు రావు. వాడి ఆత్మకు శాంతిచేకూరాలని, వారి కుటుంబ సభ్యులు ఓర్చుకుని, మామూలుగా కావాలని కోరుకుంటున్నాను.

### బాలు తన పాటలతో మనతో ఉంటారు : కృష్ణ



ఎస్.పి. బాలసుబ్రహ్మణ్యం గాయకునిగా ఎదుగుతున్న తరుణంలో నేను హీరోగా నటించిన నేనంటే నేనే చిత్రంలోని అన్ని పాటలను ఆయనతో పాడించాలని సంగీత దర్శకుడు కోదండపాణిగారు ప్రపోజల్ పెట్టారు. దానికినిర్మాత డూండీగారు, నేను వెంటనే ఓకే అన్నాం. అలా బాలు ఒక సినిమాలోని అన్ని పాటలు పాడే అవకాశాన్ని నేనంటే నేనే సినిమాతో దక్కించుకున్నారు. ఆ సినిమా సూపర్‌హిట్ అయింది. సింగర్‌గా బాలుని బిజీ చేసింది. ఘంటసాల గారు పీక్‌లో ఉన్నప్పుడు కూడా నా సినిమాలన్నింటికీ బాలునే పాడేవారు. వ్యక్తిగతంగా కూడా మేము ఆత్మీయులం. అలాంటి బాలు హఠాత్తుగా దూరం అవడం నాకు ఎంతో బాధగా ఉంది. బాలు మనతో లేకపోయినా ఆయన పాడిన అద్భుతమైన పాటలతో మనతో కలిసే ఉంటారు. బాలుగారి ఆత్మకు శాంతి చేకూరాలని కోరుకుంటూ ఆ కుటుంబానికి నా సంతాపాన్ని తెలియజేస్తున్నాను.

### బాలు మహా విద్యాలయం : సిరివెన్నెల



ఏం మాట్లాడాలని అనిపించడం లేదు. భారతీయ సంస్కృతిలో విడదీయలేని ఒక ముఖ్యమైన భాగం బాలు ముఖ్యంగా దక్షిణ భారతదేశం... చాలా మందిలా కాకుండా నాకు వేరే దుఃఖం. వేరే ఉక్రోశం ఉంది. ఇది కాలధర్మ కాదు. కార్యసూర్యస్తమయం. ఆయన వయసు చిన్నదా పెద్దదా అని కాను. మన గుండెల్లో ఉన్న బాలు స్థానం వేరు. దానికి మనం ఇస్తున్నది వేరు. గొప్పగాయకుడు. నలభై వేల పాటలు పాడారు. ఇంకా చాలా మంది వస్తారు వెళతారు. కానీ కొందరు వస్తారు వెళ్ళరు. వారు వెళ్లారనుకుంటున్న రోజున కాలం కొత్తగా పుడుతుంది. ఈ రోజు (శుక్రవారం) ఒంటిగంటకి తెలుగు వారి ఇళ్లల్లో కాలం మళ్లీ వారి పేరుతో పుట్టింది.

బాలుగారు గొప్పగాయకుడు అని ప్రస్తావించడానికి ముందర ఓ విషయం చెబుతాను. సినిమా పాట పట్ల సమాజానికి పెద్ద ఆరాధ్యభావన లేని రోజులు. పూజించాల్సిన భావన లేదు. అలాంటి సినిమా పాటకు హక్కు తెచ్చినవారిలో బాలు ఒకరు. తెలుగు సినిమా పాటకి ప్రాతినిధ్యం బాలుగారు.

కేర్ టేకర్, గార్డియన్, పెద్ద దిక్కు. ఏ గాయకుడి గళమైనా కొంతకాలం తర్వాత మూగబోతుంది. కానీ పాట పట్ల బాలుగారికి ఉన్న అక్కర. పాట పట్ల ఆయన చేసిన పూజ. ఈ రోజున మౌనంగా ఆలోచిస్తే ప్రతి ఇంట్లోని బాలుగారు ఒక ముఖ్యమైన సభ్యుడు. బాలుగారి పాట వినని రోజు, ఇల్లు తెలుగు వారు ఎరుగుదురా...


ప్రతి ఇంట్లోను గాయకుడిగా మాత్రమే కాదు. పాటపట్ల ఉన్న అక్కర , పాట పట్ల ఉన్న గౌరవం, భక్తి అది పాడడానికి గొంతుతో పాటు మనస్తత్వం, శారీరక ఆహార్యం, సంస్కృతిక సంస్కారం ఇన్ని ఉండాలని నేర్పిన మహానుభావుడు.

సినిమా పాటల్లో పాత్రలకి గొంతు అరువిచ్చిన కళాకారుడు మాత్రమే కాదు. గత ఇరవై సంవత్సరాలుగా పాడుతా తీయగా, స్వరాభిషేకం ఇంకో విధంగా ప్రతివాళ్ళ ఇంట్లోను విస్మరించలేని ఇప్పటికీ విస్మృతిలేని, శ్రుతిలేని, మృతి లేని ఒక కుటుంబ సభ్యుడు. ఇప్పుడు ఎవరైనా ఏమైనా వినగలరా... వింటే బాలు గారు, ఆయన మాటలు, వ్యక్తిత్వం, వినయం గుర్తుకురాదా...

సినిమా పాట, దాని వెనుక ఉన్న వ్యక్తుల గురించి వివరించిన మహావిద్యాలయం బాలుగారు. ఎంతమంది సంగీత దర్శకుల గురించి. ముఖ్యంగా సినిమా పాటలో ఉండే మాట తాలుకు, సాహిత్య స్థానం ఇవ్వడానికి సంకోచించే ఒకానొక పరిస్థితిలో పాటలోని మాట పట్ల ప్రత్యేకంగా మాట్లాడే వ్యక్తి బాలు గారు మాత్రమే.

సినిమా ఉన్నంతకాలం బాలుగారు గుర్తుంటారు.

### అద్భుతం జరుగుతుందని ఆశతో ఉన్నాం : భరణి



ఏదో ఒక అద్భుతంగా జరగకపోతుందా అని ఎంతో ఆశతో ఉన్నాం. ఇవ్వాల వెళ్లిపోయారు. నేను దర్శకత్వం వహించిన 'మిథునం' చిత్రానికి ఆయన నా హీరో. లక్ష్మీ మరో పాత్రధారిణి. రెండు పాత్రలకు జీవం పోసి ఎక్కడికో తీసుకెళ్ళారు. ఆయనకు ప్రత్యేక భోజనం ఏర్పాటుచేయాలని ప్రత్యేకంగా వంట మనిషిని ఏర్పాటుచేశాం. కానీ నేను తినేది కొంచెమేనయ్యా అన్నారు. ఇద్దరం దాదాపు నెలరోజులు కలిసి ఉన్నాం. నా జోకులను ఎంజాయ్ చేసేవారు.

బాలుగారు వెరీగుడ్ హ్యూమన్ బీయింగ్. ఆయన చెప్పిన ఓ మాట ఎప్పటికీ గుర్తుంటుంది. "భరణి ఎప్పటికైనా నా జీవిత చరిత్ర రాస్తే మిథునంకు ముందు మిథునం తర్వాత" అని అన్నారు. బాలు స్థానం చలనచిత్రరంగానికి సంబంధించి ఖాళీ అయింది.



# బాలు స్వరం బతికే ఉంది

## సంతాపం వ్యక్తం చేసిన సినీ ప్రముఖులు

ప్రఖ్యాత గాయకుడు బాలసుబ్రమణ్యం మరణించడం పట్ల చలనచిత్ర పరిశ్రమకు తీరని లోటని సినీ ప్రముఖులు ఆవేదన వ్యక్తం చేశారు. సోషల్ మీడియాలో ఆయన మరణానికి తీవ్ర విచారం వ్యక్తం చేస్తూ పోస్టులు పెట్టారు. కె. రాఘవేంద్రరావు, ఎఆర్ రమమాన్, అక్షయ్ కుమార్, మహేష్ బాబు, ఎన్టీఆర్, రవితేజ, నాని, తమన్, మంచు లక్ష్మి, దుల్కర్, సల్మాన్ తదితరులు సంతాపం తెలిపిన వారిలో ఉన్నారు.

**ఎన్టీఆర్**



తెలుగువారి ఆరాధ్య స్వరం మూగపోయింది. భారతీయ సంగీతం తన ముద్దు బిడ్డను కోల్పోయింది. ఐదు దశాబ్దాలుగా 16 భాషల్లో 40వేలకు పైగా పాటలకు జీవం పోసిన గాన గంధర్వ ఎస్పీబీగారు ఇకలేరనే వార్త తీవ్రంగా కలచివేస్తోంది.

**చిత్ర**



ఓ శకం ముగిసింది. సంగీతం ఎప్పుడూ ఒకేలా ఉండదు. ప్రపంచం కూడా ఎప్పుడూ ఇలానే ఉండదు. నేను ఉత్తమ గాయనిగా మారేందుకు ఆయన చేసిన సాయానికి ధన్యవాదాలు చెప్పడానికి మాటలు సరిపోవు. మీరు లేకుండా సంగీత విభావరిలో పాల్గొనడాన్ని ఊహించలేకపోతున్నా. ఆయన కుటుంబ సభ్యులకు నా సానుభూతి తెలుపుతున్నా.

**బాలకృష్ణ**



అలాంటి గొప్ప గాయకుడు, గొప్ప వ్యక్తి మనతో లేకపోవడం ఎంతో విచారకరం. బాలుగారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలి. ఆయన కుటుంబ సభ్యులకు నా ప్రగాఢ సంతాపాన్ని తెలియజేస్తున్నా. 16 భాషల్లో 40వేలకి పైగా పాటలు పాడిన గాన గంధర్వుడు ఎస్పీ బాలసుబ్రమణ్యం గారి నిష్క్రమణ యావత్ సినీ, సంగీత ప్రపంచానికే తీరని లోటు.

**రజనీకాంత్**




బాలు సర్. గత కొన్నేళ్లుగా మీరు నా స్వరం అయ్యారు. మీ జ్ఞాపకాలు, మీ స్వరంనాతో ఎప్పటికీ ఉంటాయి. మిమ్మల్ని చాలా మిస్ అవుతున్నా...

**రమ్యకృష్ణ**



మనకు ఎంతో ప్రత్యేకమైన బాలుసర్‌ని ఎప్పటికీ మర్చిపోలేం. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలి బాలు కుటుంబ సభ్యులకు నా సానుభూతి తెలియ జేస్తున్నా.

**సుమన్**



నేను నటించిన తెలుగు, తమిళ, కన్నడ చిత్రాలకు బాలు గారు వాయిస్ ఇచ్చారు. ఆయన పాడిన ఎన్నో పాటల్లో నటించాను. బాలుగారు భౌతికంగా దూరం కావడం భారతీయ సినిమాకు తీరని లోటు.

**రామ్‌చరణ్**




ఎప్పుడూ చిరునవ్వుతో ఉండే ఎస్పీబీగారు ఇకలేరనే వార్త విని షాక్‌అయ్యా. చిత్రపరిశ్రమలో ఆయనలోటును ఊహించలేకపోతున్నా. దీన్ని తట్టుకునే శక్తి దేవుడు కుటుంబ సభ్యులకు ఇవ్వాలి.

**నాని**



నా హృదయం లక్షలాది పాటలుగా మారి ముక్కలైంది. లెజెండ్ బాలుతో దిగిన ఫోటో జన్ను, జ్ఞాపకాల్లో ఉండాలి అనుకున్నా.

**నాగార్జున**



బాలుగారితో ముచ్చట్లు ఆయన జ్ఞాపకాలు ఒక్కసారిగా గుర్తుచ్చ సరికి కన్నీరు ఆగడం లేదు. నా సినిమా అన్నమయ్య విడుదలైన తర్వాత ఆయన ఫోన్ చేశారు. అప్పుడన్న మాటలు ఇంకా గుర్తున్నాయి. నా జీవితంలో ఆయన ఓ భాగం అయ్యారు. దాచుకో స్వామి మా బాలుని దాచుకో..!

**వెంకటేష్**



బాలసుబ్రమణ్యం ఖ్యాతి ఎప్పటికీ సజీవంగా ఉంటుంది. బాలు కుటుంబ సభ్యులకు నా సానుభూతి తెలుపుతున్నా.. ఆయన ఇకలేరనే వార్త నన్ను దిగ్భ్రాంతికి గురి చేసింది. ఇవాళ ఓ లెజెండ్‌ను కోల్పోయాం. నా కెరీర్‌లో హిట్లుగానిలిచిన ప్రేమ, పవిత్ర బంధం, వంటిసినిమాల్లో ఆయనతో కలిసి పనిచేయడం నా అదృష్టం.

**బోనికపూర్**



ఇవాళ ఓ లెజెండ్‌ను కోల్పోయాం. ఆయన స్వరం.. తరం, ప్రాంతం అనే తేడా లేకుండా సంగీత ప్రియుల్ని ఒక్కటి చేసింది. మీరు చిత్ర పరిశ్రమ కు చేసిన సేవ.. మా జ్ఞాపకాల్లో మిమ్మల్ని ఎప్పటికీ జీవంతోనే ఉంచుతుంది.



**చిన్మయి**




మాకెన్నో జ్ఞాపకాల్ని మిగిల్చినందుకు దన్యవాదాలు. ఓ సింగర్ నటించగలడు. కంపోజ్ చేయగలడు. మరెన్నో అంశాల్లోనూ రాణించగలడని నిరూపించినందుకు కృతజ్ఞతలు.

**అక్షయ్ కుమార్**



బాలసుబ్రమణ్యం జీ మరణవార్త నన్నెంతో బాదించింది. ఈ లాక్‌డౌన్‌లో కొన్ని నెలలక్రితం ఓ కాన్సర్ట్ కోసం బాలసుబ్రమణ్యం గారితో ఆన్‌లైన్‌లో మట్లాడా. ఆయన చాలా ఆరోగ్యంగా ఎప్పటిలాగే కనిపించారు. ఈ బాధను తట్టుకునే శక్తిని దేవుడు ఆయన కుటుంబ సభ్యులకు ఇవ్వాలని కోరుకున్నా.

**మంచు లక్ష్మి**



ఎస్పీబీ అంకుల్. మీ ఆత్మకు శాంతి చేకూరాలి. నా హృదయంలో ఓ భాగాన్ని మీతో తీసుకెళ్లారు. మనమంతా ఈ బాధను తట్టుకోవడం అంత సులభం కాదు. ఓ గాయకుడిగా, వ్యక్తిగా మీకు సాటిలేరు. ఈ రోజు మనకు దుఃఖాన్ని మిగిల్చింది.

**తమన్**



నా కన్నీటిని ఆపుకోలేకపోతున్నా. మిమ్మల్ని మిస్ అవుతున్నాం. నా హృదయం బాధతో నిండిపోయింది.

**మహేష్ బాబు**



ఎస్పీబీ ఇకలేరనే చేదువార్తను జీర్ణించుకోవడం కష్టంగా ఉంది. ఆయన అమృత స్వరానికి మరొకటి సాటిరాదు. మీ ఆత్మకు శాంతిచేకూరాలి సర్. మీ స్వరం జీవంతోనే ఉంటుంది. ఇటువంటి కష్ట సమయాన్ని తట్టుకునే శక్తి ఆ దేవుడు కుటుంబ సభ్యులకు ఇవ్వాలని ప్రార్థిస్తున్నా.

## అమరజీవి



గానగంధర్వుడు ఎస్పీబీని ప్రపంచం ఎప్పటికీ మరిచిపోలేదు. ఆయన మరణంతో దేశం ఒక గొప్ప గాయకుడిని కోల్పోయింది. బాలు శాశ్వతంగా దూరం కావడం దురదృష్టకరం

## మధుర గాయకుడు



ఎన్నో సుమధుర గేయాలు ఆలపించిన బాలు భారతీయ ప్రజలందరికీ అభిమాని అయ్యారు. ఆయన లేని లోటు ఎన్నటికీ పూడ్చలేనిది. గాయకుడిగా, నటుడిగా, సంగీత దర్శకుడిగా ఎనలేని సేవలు అందించారు.

## తీరని లోటు



సినీ ప్రపంచానికి, సంగీత అభిమానులకు బాలు మరణం తీరని లోటు. ఆయన ఆలపించిన ఎన్నో వేల పాటల ద్వారా ఆయన ప్రజల మనసుల్లో సుస్థిరంగా నిలుస్తారు.

## దురదృష్టకరం



గానగాంధర్వుడు ఎస్పీ మరణం దురదృష్టకరం. సినీ లోకానికి ఆయన చేసిన సేవలు వెల కట్టలేనివి. అనేక భాషల్లో పాటలు పాడి కోట్లాది మంది అభిమానులను సంపాదించుకున్నారు.


**విశ్వం నాకోసమే విస్తరించి ఉందని.. పుడమి నాకోసమే పుట్టిందని నిశ్చయంగా నమ్మిన మనిషిని నేను.. నన్ను నడిపేది వాడేనని నమ్మబలికాను.. ఏడంటే అడుగోనని చేతులు పైకెత్తాను.. వింత రోగమంటించుకుని ఊరంతా ఏగాను.. గండం గడిచే దాకా గమ్మున్గుంటానన్నాను.. గుమ్మం దాటనన్నాను.. ఈ అంతర్మథనం ఒక శ్లోకం.. ఒక శోకం.. ఒక వేదం.. ఒక నాదం..**

గానగాంధర్వుడి అంతరాత్మ ఆఖరి ఘడియల అంతర్వేదం.. అంతర్వేదనం.. జీవితం ఆఖరి దశలో ఎలాంటి శారీరక ఇబ్బందులు పడకుండా నిక్షేపంగా వెళ్లిపోవాలన్నది తన జీవితేచ్ఛ అని ఒకానొక సందర్భంలో అలనాడెప్పుడో చెప్పిన ఒక సంగీత తాత్త్వికుడు యాభయ్ రెండు రోజులు ఏకబిగిన ఆసుపత్రి మంచం మీద ఐసీయూలో.. కరోనా నుంచి కోమాలోకి వెళ్లి.. ప్రాణప్రదమైన సంగీత ప్రపంచానికి కడు దూరంగా మానసిక శారీరక క్షోభ అనుభవిస్తూ.. మృత్యువుతో పోరాటంలో విజయం సాధిస్తున్నారని సర్వులూ నమ్మకానికి వస్తున్న తరుణంలో ఉన్నట్టుండి ఓ హఠాత్ దుష్పరిణామం. ఊహించని మలుపులు తిరిగేదే జీవితమన్న నానుడిని నిజం చేస్తూ గురువారం ఒక్కసారిగా తీవ్ర జ్వరం తిరగబెట్టి కోలుకోవడం కష్టమన్న సంకేతాలిచ్చింది. ఆసుపత్రి వైద్యుల గొంతులో నిస్తేజం.. ఆశ నుంచి నిరాశలోకి వైద్యనిపుణులు నిశ్శబ్దంగా పయనిస్తున్న ఆనవాళ్లు.. ఆ క్షణాలే మృత్యువుతో ఆయన ఓడిన క్షణాలు. ఒక సంగీత విభావరి మధ్యలోనే అవాంతరమొచ్చి ఆగినట్టు.. ఒక వీణ తంత్రులు తెగకుండానే నిర్జీవమైనట్టు.. విశ్వమే స్తంభించింది!

ఎస్పీబీ.. ఒక వ్యక్తి పేరు కాదు. ఒక గాంధర్వశక్తి. ఆ గాత్రం మధురాతిమధురం.. ఆ గానం అజరామరం. మూడు తరాలను.. ముప్పేట గొంతుకలతో మంత్రముగ్ధుల్ని చేసిన ఒక బహుముఖ ప్రజ్ఞాశాలి. డెబ్బయ్‌నాలుగేళ్ల వయస్సులోనూ.. కడదాకా గొంతులో శృతి పలికిస్తూ అలుపెరుగని శ్రీపతి పండితారాధ్యుల బాల సుబ్రహ్మణ్యం శుక్రవారం మధ్యాహ్నం ఒంటిగంటా నాలుగు నిమిషాలకు అలసిసొలసి శాశ్వత సెలవు తీసుకున్నారు. కోట్లాది మంది అభిమానులను శోకసంద్రంలో ముంచి.. సంగీత ప్రపంచాన్ని శూన్యంలో ఉంచి భువినుంచి దివికేగారు. అవార్డులు, రివార్డులు తనకు సాదాసీదా ఆభరణాలుగా మార్చుకున్న ఈ సంగీత రారాజు అంతర్ముఖుడు. కొండొకచో బాహ్యోన్ముఖుడు. గానం అనేది ఒక ప్రధాన పార్శ్వం అయితే నటన, సంగీత దర్శకత్వం, సాహిత్యాభినివేశం, సంస్కారం, ఎదిగినకొద్దీ ఒదిగి ఉండటం ఆయనలోని అదనపు ఆకర్షణలు. వేకువజామున సుప్రభాతం నుంచి రాత్రివేళ పవళింపు సేవ వరకూ ఆయన గాత్రం దైవారాధనతో ప్రపంచవ్యాప్తంగా వేలాది దేవాలయాల్లో కోట్లాది మంది భక్తులను ఆచంద్రతారార్కం అలరిస్తూ శాశ్వతంగా సజీవమై ఉంటుంది. ఆధ్యాత్మికం నుంచి శృంగారం.. ఆవేదన నుంచి ఆక్రోశం.. ఇలా నవరసాలూ ఆయన గళం నుంచి పలికితేనే వాటికి సార్థకత అన్న గుర్తింపుతో తన ప్రత్యేకతను తానే చాటుకున్న బాలు తన నోట పలికించని రాగం లేదు. పలకని పదగీతిక లేదు. సంగీత సాహిత్య రంగంలో భారతావని ఒక మేరునగధీరుణ్ణి కోల్పోయి శోకిస్తోంది. ఆయనే స్వయంగా పాడి ప్రకటించుకున్నట్టు సంగీత భారతిలో ఆయన జ్వాజ్వల్యమానంగా దివ్యకాంతులీనే దివ్య దివ్వె.. ఆయన భౌతికంగా కనిపించకపోవచ్చు. ఆయన గళం.. గాత్రం నభూతో నభవిష్యత్ అన్నట్టు నిలిచిపోతుంది...


**ఆ సంగీత సామ్రాట్టుకి ఆంధ్రప్రభ ఘనంగా నివాళులర్పిస్తోంది!**

## సింగింగ్ మూన్



సంగీత ప్రపంచం శ్రావ్యమైన స్వరాన్ని కోల్పోయింది. బాలుని పాడం నీలా లేదా సింగింగ్ మూన్ అంటారని రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ గుర్తుచేసుకుంటూ సంతాపం తెలిపారు.

## సమ్మోహిత గాత్రం



బాలు మరణం దురదృష్టకరం. సాంస్కృతిక ప్రపంచం నిరుపేదగా మారింది. శ్రోతలను సమ్మోహితులను చేసే గాత్రం ఆయనిది అంటూ ప్రధాని నరేంద్ర మోడీ సంతాప సందేశం ప్రకటించారు.

## పాటకు ప్రాణం



ఐదున్నర దశాబ్దాలుగా అమృత గానంతో అలరించిన బాలు పరమపదించడం దిగ్భ్రాంతికరం. పాటకు ప్రాణం పోసిన బాలు వేలాది యువ తెలుగు గళాలను వెలుగులోకి తెచ్చారు.

## చెరగని ముద్ర



భారతీయ సంగీత చరిత్రపై బాలు చెరగని ముద్ర వేశారు. ఆయన మృతి తీరని లోటు. ఆయన ఆత్మకు శాంతి కలగాలి. కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి.

మన రాష్ట్రం మన పత్రిక

# నమస్తే తెలంగాణ

• వెల. రూ. 6.50 హైదరాబాద్ | పేజీలు : 12 + 16/8

శనివారం 26.9.2020

సంపుటి 10 • సంచిక 112

దశమి, హస్త కార్తె: రాత్రి 12.28 ని॥లకు ప్రవేశం. సూర్యోదయం: 6.06, సూర్యాస్తమయం: 6.09, శ్రీ శార్వరి నామ సంవత్సరం, దక్షిణాయనం, శరత్‌ఋతువు, అధిక ఆశ్వీయుజ మాసం, శుక్లపక్షం, శనివారం, తిథి: దశమి రాత్రి 7.00 వరకు తదుపరి ఏకాదశి, నక్షత్రం: ఉత్తరాషాఢ రాత్రి 7.26 వరకు తదుపరి శ్రవణం, వర్జ్యం: రాత్రి 11.40 నుండి 1.21 వరకు, అమృత ఘడియలు: పగలు 12.47 నుండి 2.27 వరకు, రాహుకాలం: ఉదయం 9.06 నుండి 10.37 వరకు, దుర్ముహూర్తం: ఉదయం 6.06 నుండి 7.42 వరకు.

PUBLISHED FROM HYDERABAD • KARIMNAGAR • WARANGAL • KHAMMAM • NALGONDA • MAHABUBNAGAR • NIZAMABAD

www.ntnews.com /ntdailyonline


గానం.. గాయంచేసి
వాయువులో లీనమైపోయింది..
రసరమ్యమైన అమృతధార
అకస్మాత్తుగా ఆగిపోయింది..

సరసస్వర సుర ఝరీగమనమైన
సామవేదగానం.. అనంత లోకాలకు
సాగిపోయింది.. సంగీత స్వరపేటిక
ఉన్నట్టుండి మూగబోయింది.. తమను
పలికేవాడు లేడని సరిగమలు
ఘోషిస్తున్నాయి.. దిక్కుతోచని పాట
చౌరాస్తాలో నిలబడి దిక్కులు
చూస్తున్నది.. ఎన్ని భాషలు..
ఎన్ని గీతాలు..? వీటికి ఇక
స్వరాభిషేకం చేసేదెవ్వరు?..
గుండె గుండెనూ మీటిన స్వరం..
గుండెలవిసేలాచేసి వెళ్లిపోయింది..
ఆపాత మధురం..
ఆ పాట మధురం..
ఆ స్వరం అజరామరం..
ఆచంద్రతారార్కం



ఎస్పీ బాలసుబ్రహ్మణ్యం (1946-2020)

# ప్రాణము నీవని.. గానమె నీదని!

బాలూ!
పాటిక్కడ
పదమిక్కడ
మేమిక్కడ
నువ్వెక్కడ!

ప్రాణమే గానమని.. గానమే ప్రాణమని జీవిత పర్యంతం నాదోపాసన చేసిన ఎస్పీ బాలసుబ్రహ్మణ్యం ఇక లేరు


## బాలు అస్తమయం

- చెన్నైలో అనారోగ్యంతో చికిత్స పొందుతూ కన్నుమూత
- శోకసంద్రంలో సినీ ప్రపంచం, అశేష అభిమానులు
- గానచంద్రుడిని కోల్పోయామన్న రాష్ట్రపతి కోవింద్
- ప్రతి ఇంట్లో మార్మోగిన గళం: ప్రధాని మోదీ
- ఆయన లేనిలోటు పూడ్చలేనిది: ముఖ్యమంత్రి కేసీఆర్
- నేడు ప్రభుత్వ లాంఛనాలతో చెన్నైలో అంత్యక్రియలు

ప్రముఖ గాయకుడు ఎస్పీ బాలసుబ్రహ్మణ్యం శుక్రవారం మధ్యాహ్నం 1.04 గంటలకు చెన్నైలోని ఎంజీఎం దవాఖానలో తనువు చాలించారు. మహాగాయకుడి మరణాన్ని తట్టుకోలేక సంగీత, సినీ ప్రపంచం తల్లడిల్లుతున్నది. రాష్ట్రపతి, ప్రధాని నుంచి సామాన్యుడి వరకు ఆయనకు అక్షర నివాళులు అర్పించారు. శనివారం ఉదయం 10.30 గంటలకు చెన్నై సమీపంలోని తమరాయిపక్కంలో ఉన్న వ్యవసాయ క్షేత్రంలో బాలు పార్థివ దేహానికి అంత్యక్రియలు జరుగనున్నాయి.

6,7

• దుర్గం చెరువుపై వేలాడే వంతెన



## ఆసియాలోనే అతిపెద్ద
# కేబుల్ బ్రిడ్జి

- కేంద్రమంత్రి కిషన్‌రెడ్డితో కలిసి ప్రారంభించిన మంత్రి కేటీఆర్
- బోటింగ్, జూబ్లీహిల్స్ రోడ్డు నంబర్ 45 ఫ్లైఓవర్ ప్రారంభం
- జూబ్లీహిల్స్, ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్‌ల మధ్య తగ్గనున్న దూరం



తెలంగాణ ప్రభుత్వం, జీహెచ్ఎంసీ కలిసి రూ.184 కోట్ల వ్యయంతో దుర్గం చెరువుపై పర్యావరణానికి హానిలేకుండా.. రెండు పిల్లర్లపై శక్తిమంతమైన తీగల సహాయంతో నిర్మించిన దుర్గంచెరువు కేబుల్ బ్రిడ్జి ఆసియాలోనే అతిపెద్దది.. మిరుమిట్లు గొలిపే ఎల్ఈడీ లైటింగ్‌తో వంతెన అందాలు నగరానికి ప్రత్యేక శోభను తీసుకువస్తున్నాయి. 735.639 మీటర్ల పొడవు, 18 మీటర్ల వెడల్పుతో దుర్గం చెరువుపై నాలుగు లేన్లతో నిర్మించిన వంతెనతో జూబ్లీహిల్స్, ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్ మధ్య దూరంతోపాటు, ట్రాఫిక్ తగ్గనున్నది.

2

## బీహార్ ఎన్నికలకు నగారా

- 243 స్థానాలకు మూడుదశల్లో ఎన్నికలు
- అక్టోబర్ 28, నవంబర్ 3, 7న ఓటింగ్
- నవంబర్ 10న ఫలితాలు.. అమల్లోకి ఎన్నికల కోడ్
- చివరి గంట ఓటింగ్ కరోనా రోగులకు కేటాయింపు
- ఉప ఎన్నికలపై 29న నిర్ణయం: సీఈసీ సునీల్ అరోరా

11



ఉమ్మడి నిజామాబాద్ స్థానిక ఎమ్మెల్సీకి..
## అక్టోబర్ 9న ఉపఎన్నిక

- 12న కౌంటింగ్.. ఎన్నికల సంఘం నోటిఫికేషన్
- నిజామాబాద్, కామారెడ్డి జిల్లాల్లో ఎన్నికల కోడ్
- బరిలో ముగ్గురు అభ్యర్థులు.. 824 మందికి ఓటు

2

## నేటినుంచి బార్లు ఓపెన్

- కొవిడ్ నిబంధనలు పాటించాలంటూ షరతు
- ఉత్తర్వులు జారీచేసిన సీఎస్ సోమేశ్‌కుమార్
- అందుబాటులోకి అర్బన్ పార్కులు

2


## జీఎస్టీ చట్టానికి తూట్లు

- అడ్డగోలుగా రాష్ట్రాలకు పరిహారాన్ని ఎగ్గొట్టారు
- రూ.47,272 కోట్లు అక్రమంగా అట్టిపెట్టుకున్నారు
- తెలంగాణ ప్రభుత్వ వాదనతో ఏకీభవించిన కాగ్

8







FOR MORE DETAILS CONTACT:
9908748594
9989922112





'ఇవాళ విషాదం చోటుచేసుకుంది. మా వైద్యుల బృందం తీవ్రంగా శ్రమించినప్పటికీ బాలసుబ్రహ్మణ్యం పరిస్థితి మెరుగుపడలేదు. ఆయనకు గుండె, శ్వాస సంబంధ సమస్యలు తీవ్రమయ్యాయి. ఈ మధ్యాహ్నం 1.04 గంటలకు ఆయన తుదిశ్వాస విడిచారని వెల్లడించటానికి చింతిస్తున్నాం' -ఎంజీఎం దవాఖాన హెల్త్ బులిటెన్



హాస్పిటల్‌లో చేరినప్పటి నుంచి బాలు ఆరోగ్య పరిస్థితిపై ఎప్పటికప్పుడు అభిమానులకు సమాచారం తెలియజేస్తున్న ఆయన కుమారుడు తన తండ్రి మరణవార్తను మీడియాకు వెల్లడించారు. 'నా తండ్రి ప్రాణాలు కాపాడేందుకు అన్నివిధాలా ప్రయత్నించిన వైద్యులు, వైద్య సిబ్బందికి, ఆయన కోలుకోవాలని ప్రార్థనలు చేసిన అభిమానులకు కృతజ్ఞతలు' - ఎస్పీ బాలు తనయుడు చరణ్

# ప్రాణమే గానమని!



- ఎస్పీ బాలసుబ్రహ్మణ్యం అస్తమయం
- చెన్నైలో అనారోగ్యంతో చికిత్స పొందుతూ కన్నుమూత
- శోకసంద్రంలో సినీ ప్రపంచం, అశేష అభిమానులు
- గానచంద్రుడిని కోల్పోయామన్న రాష్ట్రపతి; ప్రముఖుల సంతాపం
- నేడు ప్రభుత్వ లాంఛనాలతో చెన్నైలో అంత్యక్రియలు

చెన్నై, సెప్టెంబర్ 25: గానగంధర్వుడు, బహుముఖ ప్రజ్ఞాశాలి, భారతీయ సినీ జగత్తులో నాలుగు దశాబ్దాలపాటు మధుర గాయకుడిగా పేరొందిన శ్రీపతి పండితారాధ్యుల బాలసుబ్రహ్మణ్యం తన జీవన ప్రస్థానాన్ని ముగించారు. తీవ్ర అనారోగ్యంతో శుక్రవారం మధ్యాహ్నం 1.04 గంటలకు చెన్నైలోని ఎంజీఎం హెల్త్‌కేర్ దవాఖానలో తుదిశ్వాస విడిచారు. ఆయన వయస్సు 74 ఏండ్లు. కరోనా సోకటంతో ఆగస్టు 5న దవాఖానలో చేరిన బాలుకు గుండె, శ్వాస సంబంధిత సమస్యలు తీవ్రం కావటంతో.. ఆ లెజెండరీ గాయకుడి ప్రాణాలను కాపాడలేకపోయామని ఎంజీఎం దవాఖాన యాజమాన్యం ప్రకటించింది. బాలు మృతితో సినీ సంగీత ప్రపంచం శోకసంద్రంలో మునిగిపోయింది. ఎస్పీ భౌతికకాయాన్ని చెన్నైలోని కామదార్‌నగర్‌లోని ఆయన స్వగృహానికి తరలించారు. తమ అభిమాన, సుమధుర గాయకుడి చివరి చూపు కోసం వేలమంది అభిమానులు ఆయన ఇంటికి తరలివస్తున్నారు.



బాలు భౌతికకాయంవద్ద రోదిస్తున్న కుటుంబ సభ్యులు

**కరోనాను జయించినా..**

కరోనాతో బాలు ఆగస్టు 5న ఎంజీఎంలో చేరారు. శ్వాస తీసుకోవటంలో ఇబ్బందులు తలెత్తటంతో అదే నెల 14న ఆయనకు కృత్రిమశ్వాస అందించటం మొదలుపెట్టారు. దాంతో క్రమంగా కోలుకున్న బాలు ఈ నెల 4న కరోనా నుంచి బయటపడ్డారు. పరీక్షల్లో ఆయనకు కరోనా నెగెటివ్ వచ్చిందని దవాఖాన వర్గాలు 4వ తేదీన ప్రకటించటంతో అందరూ ఊపిరి పీల్చుకున్నారు. అప్పటినుంచి ఫిజియో థెరపీ తదితర చికిత్సలు అందించటంతో తనంతతానుగా ఆహారం తీసుకొనే స్థితికి చేరుకున్నారు. అంతలోనే అకస్మాత్తుగా ఆయన ఆరోగ్యం క్షీణించింది. దాంతో గురువారం నుంచి ఆయనకు అన్నిరకాల అత్యవసర చికిత్సలు అందించారు. అయినా ఫలితం లేకపోయింది.

## నింగికేగిన గాన గంధర్వుడు

### రెండురోజుల్లో తిరిగొస్తా

**దవాఖాన నుంచి బాలు చివరి వీడియో సందేశం**

చెన్నై: చెన్నైలోకి ఎంజీఎం దవాఖానలో చేరిన తర్వాత ఎస్పీ బాలసుబ్రమణ్యం విడుదల చేసిన చివరి వీడియో సందేశం ఇప్పుడు వైరల్ అవుతున్నది. 'ఎవ్వరూ ఆందోళన పడకండి. నేను ఆరోగ్యంగా ఉన్నారు. జలుబు, జ్వరం మాత్రమే ఉన్నాయి. జ్వరం కూడా దాదాపు తగ్గిపోయింది. మరో రెండు రోజుల్లో ఇంటికి తిరిగి వస్తాను. కంగారు పడి అదేపనిగా నాకు ఫోన్లు చేయకండి. అందరికీ ఫోన్లో సమాధానం చెప్పటం ఇబ్బందికరంగా ఉన్నది. నేను బాగున్నాను.. బాగానే ఉంటాను' అని ఆయన సంపూర్ణ ఆత్మవిశ్వాసంతో తెలిపారు. కానీ, ఎక్కడిదీ కరోనా.. ఏమిటి ఈ కరోనా అంటూ గళం విప్పి నిలదీసిన గాన గంధర్వుడు చివరకు ఆ కరోనాబారినే పడ్డారు.




చికిత్స పొందుతున్న బాలు(ఫైల్)

### నేడు అంత్యక్రియలు

ఎస్పీ బాలసుబ్రహ్మణ్యం పార్థివ దేహానికి శనివారం ఉదయం 10.30కు చెన్నైకి 50 కిలోమీటర్ల దూరంలో ఉన్న తమరాయిపక్కంలోని ఆయన వ్యవసాయక్షేత్రంలో అంత్యక్రియలు జరుగనున్నాయి. భారీసంఖ్యలో అభిమానులు తరలివస్తున్న నేపథ్యంలో.. కరోనా జాగ్రత్తలలో భాగంగా పార్థివ దేహాన్ని శుక్రవారం రాత్రే ఫాంహౌస్‌కు తరలించారు. గాన గంధర్వుడికి ప్రభుత్వ లాంఛనాలతో అంత్యక్రియలు నిర్వహించాలని తమిళనాడు ప్రభుత్వం నిర్ణయించింది.

### గాన చంద్రుడిని కోల్పోయాం



'భారతీయ సంగీతం అత్యంత అద్భుతమైన స్వరాన్ని కోల్పోయింది. యావత్‌దేశ సంగీత ప్రియులకు ఎస్పీ బాలు ఓ గాన చంద్రుడు. ఆయన మరణం తీరని లోటు. ఆయన కుటుంబ సభ్యులకు నా ప్రగాఢ సానుభూతి'

- రామ్‌నాథ్ కొవింద్, రాష్ట్రపతి

### ఎంతో బాధాకరం



'ప్రముఖ నేపథ్య గాయకుడు ఎస్పీ బాలు మరణం దిగ్భ్రాంతి కలిగించింది. ఆయన మా ఊరివాడైనందుకు చిన్నప్పటి నుంచి తనతో చాలా పరిచయముంది. ఆయన కోలుకుంటున్నారని తెలిసి ఎంతగానో సంతోషించాను. ఇంతలో ఇలా జరుగడం ఎంతో బాధాకరం'

- వెంకయ్యనాయుడు, ఉపరాష్ట్రపతి

### ప్రతి ఇంట్లో మార్మోగిన గళం



'ఎస్పీ బాలసుబ్రహ్మణ్యం హఠాన్మరణంతో మన కళా ప్రపంచం గొప్ప వ్యక్తిని కోల్పోయింది. ప్రతి ఇంట్లో మార్మోగిన ఆయన గళం దశాబ్దాలపాటు ప్రేక్షకులను అలరించింది. ఈ విచారకర సమయంలో వారి కుటుంబ సభ్యులకు, అభిమానులకు నా ప్రగాఢ సానుభూతి'

- మోదీ, ప్రధానమంత్రి

### ఆయన లేనిలోటు పూడ్చలేనిది



ప్రముఖ సినీ గాయకుడు ఎస్పీ బాల సుబ్రహ్మణ్యం మరణం తీవ్ర దిగ్భ్రాంతికి గురిచేసింది. ఎన్నో సుమధుర గేయాలు ఆలపించిన బాలు.. భారతీయులందరికీ అభిమాని అయ్యారు. ఆయన ప్రాణాలు కాపాడటానికి డాక్టర్లు చేసిన కృషి విఫలంకావడం దురదృష్టకరం. ఆయన లేని లోటు ఎన్నటికీ పూడ్చలేనిది. గాయకుడిగా, నటుడిగా ఎనలేని సేవలు అందించిన గొప్ప వ్యక్తి. బాలు కుటుంబసభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నా.

- సీఎం కే చంద్రశేఖర్‌రావు

### గానం అజరామరం..



గాన గంధర్వుడు ఎస్పీ బాలసుబ్రహ్మణ్యం మృతి తీవ్ర దిగ్భ్రాంతికి గురిచేసింది. బాలు గానం, పాడిన పాటలు అజరామరంగా నిలుస్తాయి. బాలు మరణం దేశానికి, సంగీత ప్రపంచం, సినీ కళారంగానికి తీరనిలోటు. బాలు కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి.

- గవర్నర్ తమిళిసై సౌందర్‌రాజన్

### మనసుల్లో నిలిచిపోతారు



మహోన్నత గాయకుడు బాల సుబ్రహ్మణ్యం మృతి సినీ ప్రపంచానికి, సంగీత అభిమానులకు తీరని లోటు. వేల పాటల ద్వారా ఆయన ప్రజల మనసుల్లో సుస్థిరంగా నిలిచిపోతారు. బాలు కుటుంబసభ్యులకు ప్రగాఢ సానుభూతి.

-పురపాలకశాఖ మంత్రి కే తారకరామారావు

### మన మదిలోనే ఉంటారు

ఎస్పీ ఇక లేరని తెలిసి తీవ్ర ఆవేదనకు గురయ్యానని, తను పాడిన పాటలతో మన హృదయాల్లో ఎప్పటికీ నిలిచిపోతారని కేంద్రమంత్రి అమిత్ షా తెలిపారు. సంతాపం తెలిపిన వారిలో తమిళనాడు సీఎం పళనిస్వామి, ఏపీ సీఎం జగన్ మోహన్‌రెడ్డి, కర్ణాటక సీఎం బీఎస్ యెడియూరప్ప, పశ్చిమ బెంగాల్ సీఎం మమత బెనర్జీ, మాజీ ప్రధాని హెచ్‌డీ దేవెగౌడ, కేరళ సీఎం పినరాయి విజయన్ తదితరులు ఉన్నారు.



# సినీలోకం శోక సంద్రం

గానగంధర్వుడు బాలసుబ్రహ్మణ్యం అస్తమయంతో భారతీయ చిత్రసీమలో విషాదఛాయలు అలుముకున్నాయి. ఆయన మరణవార్త విని సినీలోకం దిగ్భ్రాంతికిలోనయింది. అమృతగళంతో తరాల్ని ఓలలాడించిన అమరగాయకుడు బాలు అంటూ సినీ ప్రముఖులు కన్నీటినివాళులర్పించారు. బాలసుబ్రహ్మణ్యంతో తమకున్న అనుబంధాన్ని గుర్తుచేసుకొని భావోద్వేగానికి గురయ్యారు.

**■ పాటలన్నీ విజయవంతమయ్యాయి: కృష్ణ**

బాలు మనమధ్య లేకపోవడం దురదృష్టకరం. నేను నటించిన 'నేనంటే నేనే' చిత్రంలోని అన్ని పాటల్ని బాలు చేత పాడిద్దామని ఎస్.పి.కోదండపాణి సూచించారు. నేను, చిత్ర దర్శకుడు డూండీ ఆయన ప్రతిపాదనకు అంగీకరించాం. ఆ సినిమాలో బాలు పాడిన పాటలన్నీ విజయవంతమయ్యాయి. ఘంటసాల బతికున్న రోజుల్లో కూడా నా సినిమాల్లో బాలు పాటలు పాడేవాడు. బాలు కుటుంబానికి నా సంతాపం తెలియజేస్తున్నాను.

**■ దాచుకో స్వామి: నాగార్జున**

బాలుతో ముడిపడిన జ్ఞాపకాలు, పంచుకున్న భావాలు తలచుకుంటే కన్నీళ్లు ఆగడం లేదు. బాధగా ఉంది. దాచుకో స్వామి మా బాలును జాగ్రత్తగా దాచుకో.

**■ స్మృతులు నిలిచే ఉంటాయి: మహేష్‌బాబు**

బాలసుబ్రహ్మణ్యం ఇకలేరనే చేదువార్తను జీర్ణించుకోవడం కష్టంగా ఉంది. ఆయన అమృతస్వరానికి సాటి ఎవరూలేరు. బాలు స్మృతులు ఎప్పటికీ నిలిచే ఉంటాయి.

**■ ఆరాధ్యస్వరం మూగబోయింది: ఎన్టీఆర్**

తెలుగువారి ఆరాధ్యస్వరం మూగబోయింది. సంగీతం తన ముద్దుబిడ్డను కోల్పోయింది. ఎన్నో పాటలకు జీవం పోసిన బాలసుబ్రహ్మణ్యం ఇకలేరనే వార్త తీవ్రంగా కలచివేసింది.



బాలుగారు నాకు అత్యంత ఆప్తుడు, ఆత్మీయుడు. నేను అన్నయ్య అని పిలిచే నా కుటుంబసభ్యున్ని పోగొట్టుకున్న భావం కలుగుతోంది. సంగీత ప్రపంచానికి ఇది ఒక దుర్దినం. బాలు స్థాయిని భర్తీ చేయాలంటే మళ్లీ ఆయనే పునర్జన్మించాలి. నా విజయాల్లో ఆయనకు సింహభాగం ఇవ్వాలి. నా పాటలు పాపులర్ కావడానికి కారణంగా బాలు గళమే. ఆ మహానుభావుడికి ఏ రకంగా నేను నివాళి అర్పించగలను. మళ్లీ బాలు లాంటి మనిషిని ఈ పరిశ్రమ పొందటం దుర్లభం. బాలు తాను పాడిన పాటల ద్వారా ప్రతి రోజు హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిపోతారు.

-చిరంజీవి

**■ అదృష్టం దక్కింది: వెంకటేష్**

దిగ్గజ గాయకుడిని కోల్పోవడం బాధాకరం. 'ప్రేమ' 'పవిత్రబంధం'తో పాటు ఎన్నో మంచి సినిమాల్లో ఆయనతో కలిసి నటించే అదృష్టం నాకు దొరికింది. బాలు కుటుంబానికి నా ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నా.




**జ్ఞాపకాలు ఉండిపోతాయి: రజనీ**

భారతీయ భాషలన్నింటిలో పాటలు పాడి దేశవ్యాప్తంగా అసంఖ్యాక అభిమాన గణాన్ని సొంతం చేసుకున్న దిగ్గజ గాయకుడు బాలసుబ్రహ్మణ్యం. అపార ప్రతిభాసంపత్తులు కలిగిన మహోన్నత వ్యక్తిత్వమున్న మనిషి. మంత్రముగ్ధమైన ఆయన అమృతస్వరం శతాబ్దాల పాటు నిలిచే ఉంటుంది. గత కొన్నేళ్లుగా మీరు నా స్వరం అయ్యారు. మీ జ్ఞాపకాలు, పాటలు ఎప్పటికీ నాతో ఉండిపోతాయి. బాలు దూరమవ్వడం బాధాకరం.

**■ షాక్‌కు గురిచేసింది: రామ్‌చరణ్**

ఎప్పుడూ చిరునవ్వుతో కనిపించే బాలసుబ్రహ్మణ్యం గారు మరణించారనే వార్త నన్ను షాక్‌కు గురిచేసింది. సంగీతప్రపంచానికి, సినీ పరిశ్రమకు ఆయన లేని లోటును ఊహించడం కష్టంగా ఉంది.

**నా ఆరోప్రాణం-విశ్వనాథ్**



భగవంతుడు బాలు విషయంలో ఇంత అన్యాయం చేస్తాడని అనుకోలేదు. బాలు నా సోదరుడు. నా ఆరో ప్రాణం. ఇలాంటి విషాదసమయంలో మాటలు రావడం లేదు. బాలు ఆత్మకు శాంతి చేకూరాలి.



తనయుడు చరణ్‌తో బాలు

**సంగీతప్రపంచానికి లోటు: ఆశాభోంస్లే**

బాలు మరణవార్త నన్ను ఎంతగానో కలిచివేసింది. లతా మంగేష్కర్‌తో కలిసి బాలు ఎన్నో అజరామరమైన పాటల్ని పాడారు. ఇళయరాజా స్వరకల్పనలో తమిళంలో నేను పాడిన పాటల విషయంలో భాషను పలకడంలో ఎంతో సహాయం చేశారాయన. బాలు మరణం సంగీతప్రపంచానికి గొప్ప లోటు.

**గొప్ప కళాకారున్ని కోల్పోయాం: ఆమీర్‌ఖాన్**

బాలసుబ్రహ్మణ్యం మరణవార్త ఎంతగానో బాధించింది అత్యంత ప్రతిభావంతుడైన కళాకారుడిని కోల్పోయాం.

**శకం ముగిసింది: మాధురిదీక్షిత్**

గొప్ప శకం ముగిసింది. మీ గళం ఎప్పటికీ మా మనసుల్లో నిలిచే ఉంటుంది. మీ కీర్తి అజరామరం.

**మానవతావాది బాలు: అనిల్‌కపూర్**


నా తొలి తెలుగు, కన్నడ చిత్రాలకు తన గాత్రాన్ని అందించారు బాలసుబ్రహ్మణ్యం. గొప్ప గాయకుడు, మానవతావాది.

**మధురగళం దూరం: షారుఖ్‌ఖాన్**

బాలు మధుర గళాన్ని మిస్సవుతున్నాం. ఆయన కుటుంబసభ్యులకు నా ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నా.

**సేవలు గుర్తుండిపోతాయి: సల్మాన్ ఖాన్**

సంగీతప్రపంచానికి చేసిన సేవ ఎప్పటికీ గుర్తుండిపోతుంది. బాలు కుటుంబసభ్యులకు నా ప్రగాఢసానుభూతి.



### బాలు మరణం దురదృష్టకరం



గాన గంధర్వుడు ఎస్పీ బాలసుబ్రహ్మణ్యం మరణం దురదృష్టకరం. సినీ లోకానికి ఆయన చేసిన సేవలు వెలకట్టలేనివి. అనేక భాషల్లో పాటలు పాడి ప్రపంచవ్యాప్తంగా కోట్లమంది అభిమానులను సంపాదించుకున్నారు. బాలు లేని లోటు ఎప్పటికీ పూడ్చలేనిది. - ఆర్థికశాఖ మంత్రి టీ హరీశ్‌రావు

### చాలా బాధగా ఉన్నది



ఎస్పీ బాలు అకాల మరణం గురించి వినడానికే చాలా బాధగా ఉన్నది. సినీ సంగీత ప్రపంచంలో ఆయన గొప్ప కళాకారుడు. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని కోరుతున్నా. ఆయన కుటుంబసభ్యులకు ప్రగాఢ సానుభూతి.

- తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, మాజీ ఎంపీ కల్వకుంట్ల కవిత

### బాలు పాటలు వింటూనే..



చిన్నప్పటి నుంచి బాలు పాటలు వింటూ పెరిగాను. ఆ స్వరాలు ఎల్లప్పుడూ ప్రతిధ్వనిస్తూనే ఉంటాయి. అన్ని వయసులవారు అభిమానించే గాయకుడు బాలసుబ్రహ్మణ్యం మృతిచెందారన్న వార్తను నమ్మడానికి కష్టంగా ఉన్నది. ఆయన మరణం దురదృష్టకరం.

- ఎంపీ సంతోష్‌కుమార్

### బొగ్గుగనిలో మార్మోగుతున్న బాలు గాత్రం

హైదరాబాద్, నమస్తే తెలంగాణ: 'జై సింగరేణి.. జై సింగరేణి.. జై సిరులవేణి.. జై కల్పవల్లి.. జైజై కన్నతల్లి' గీతం సింగరేణీయులకు స్ఫూర్తిదాయకం. నేపథ్య గాయకుడిగా బిజీగా ఉన్నసమయంలో ఎస్పీ బాలసుబ్రమణ్యం ఈ గీతాన్ని పాడారు. 17 ఏండ్లుగా సింగరేణి గనుల్లో మార్మోగుతూ కార్మికులు, ఉద్యోగుల్లో స్ఫూర్తినింపుతున్న గీతాన్ని ఆలపించిన ఎస్పీబాలు ఇక లేరని తెలుసుకుని సింగరేణీయులు విషాదంలో మునిగిపోయారు.



'దేవస్థానం' చిత్రంలో కేవీ రమణాచారి, విశ్వనాథ్‌తో..

బాలుగారు తెలుగు, తమిళం, కన్నడ బాషల సంగీత ప్రపంచాన్ని కొన్ని దశాబ్దాల పాటు ఏకఛ్ఛత్రాధిపత్యంగా పాలించారు. ప్రపంచంలో మరెక్కడా ఇటువంటి అద్భుతం జరగలేదు. -రాజమౌళి

అమృతం గొంతు నిండా నింపుకున్న స్వరం బాలు గారిది. -పవన్‌కల్యాణ్

నాకు ఆత్మీయుడు. అప్తమిత్రుడు బాలసుబ్రహ్మణ్యం. మేమిద్దరం శ్రీకాళహస్తిలో కొన్నాళ్లు కలిసి చదువుకున్నాం. -మోహన్‌బాబు

కొందరికి వయసు రాదు. మరణం ఉండదు. అలాంటి వారిలో బాలు ఒకరు. ఆయన పాట చిరస్మరణీయం. -త్రివిక్రమ్

సంగీతప్రపంచంలో నిశ్శబ్దం ఆవరించింది. సరిగమలు కన్నీళ్లు పెడుతున్నాయి. బాలు లేని లోటు తీర్చలేనిది. -రాఘవేంద్రరావు

ఓ శకం ముగిసింది. నేను ఉత్తమగాయనిగా మారేందుకు ఆయన చేసిన సాయానికి ధన్యవాదాలు చెప్పడానికి మాటలు సరిపోవు. -చిత్ర

బాలుగారి నిష్క్రమణ యావత్ సినీ సంగీత ప్రపంచానికే తీరనిలోటు. -బాలకృష్ణ

అందరి మంచిని కాంక్షిస్తూ అందరితో ప్రేమతో మసలుకుంటూ సమాజశ్రేయస్సు కోరి ఎన్నో గొప్ప పనులు చేసిన బాలు లేని లోటు ఎప్పటికీ తీరనిది. -కీరవాణి

నమస్తే తెలంగాణ
www.ntnews.com
జిందగీ
గౌరమ్మ
7
హైదరాబాద్
శనివారం
26 సెప్టెంబర్ 2020

మధుర గళార్చన ఆగిపోయింది. అమృతధార మింటికేగింది.
శ్రుతిలయలు విలపిస్తున్నా చూడకుండా..
సంగతులు అడ్డుతగిలినా పట్టించుకోకుండా..
రాగాలన్నీ ఆగిపొమ్మంటూ బతిమాలినా..స్వరాలన్నిటినీ వదిలేసి
స్వర్గసీమకు పయనమయ్యాడు గాన గంధర్వుడు.
గానమె సోపానంగా అద్వైతసిద్ధితో అమరత్వ లబ్ధిని పొందాడు.
వందల గొంతుకలను అనుస్వరించి మనకు వేవేల పాటలు
అందించిన **శ్రీపతి పండితారాధ్యుల బాలసుబ్రహ్మణ్యం**
సురులకు అమృతం పంచడానికి తరలి వెళ్లాడు.
అజరామరమైన పాటలు ఆయనకు తరతరాలకూ చెరగని
యశస్సును కట్టబెట్టాయి. భాషాంతరాలను చెరిపేసిన
ఈ కళానిధి.. భారతీయ సంగీత సాంస్కృతిక మేలిపతాకగా
చిరంతరం రెపరెపలాడుతూనే ఉంటాడు.





# గానమే సోపానమై..

కోట్లాది సంగీత ప్రేమికుల ఆత్మీయ బంధువు బాలు.
అర్ధశతాబ్దంగా సాగుతున్న సుస్వర ప్రయాణంలో
నలభైవేలకుపైగా పాటలు.. ఒక్కో పాట ఓ ఆణిముత్యం,
తేనెలూరించిన రసగుళిక. బాలు పాట ఎందరెందరి హృదయాల్నో తడిమింది.
కొడిగట్టిన జీవితాలకు సంజీవనై కొత్త ఊపిరులూదింది.
కొన్ని తరాల్ని సరిగమల రాస్తాల మీద నడిపించింది. ఒక్కటేమిటి..
బాలు గళం సమస్త మానవోద్వేగాల్నీ పలికింది. ప్రణయ రాగ మాధురితో వలపు చెలిని
అభిషేకించింది. ఆ చైతన్య గీతికలు అభ్యుదయ వీచికలై గెలుపు తీరాలను తాకాయి.
విరహ గేయాలు ప్రతి కంటిలోనూ సంద్రాన్ని సృష్టించాయి. భక్తి పాటలకొస్తే, బాలూ గానలహరిలో
మునగని దేవుడు లేడు. హుషారెక్కించే పాటలు, ఆటపట్టించే గీతాలు, పద్యాలు, గద్యాలు, దండకాలు.. సంగీత
ప్రక్రియలో ఉన్నవన్నీ కంఠతా పలికేశాడు. బాలూ ఎక్కడికీ వెళ్లిపోలేదు. వేవేల రాగాలతో నిత్యం స్వరాభిషేకం
చేస్తూనే ఉంటాడు. కాకపోతే పరమాత్మ సన్నిధిలో, నారద తుంబురులు అసూయపడేలా!







శ్రీపతి పండితారాధ్యుల బాలసుబ్రహ్మణ్యం.. తన పేరంత పెద్ద ఖ్యాతి గడించిన బాలు 1946 జూన్ 4న ఆంధ్రప్రదేశ్‌లోని నెల్లూరు జిల్లా కోనేటమ్మపేటలో జన్మించాడు. తల్లిదండ్రులు సాంబమూర్తి, శకుంతలమ్మ. ముగ్గురు కుమారులు, ఐదుగురు కుమార్తెలలో బాలు రెండో వారు. ఏడో తరగతి వరకు నెల్లూరులోనే విద్యాభ్యాసం చేశారు. శ్రీకాళహస్తిలో ఎస్.ఎస్.ఎల్.సి పూర్తి చేశారు. తిరుపతి శ్రీ వేంకటేశ్వర ఆర్ట్స్ కాలేజీలో పీయూసీ చదివారు. అనంతపురం ఇంజినీరింగ్ కాలేజ్‌లో బి.ఇ. మొదటి సంవత్సరం వరకూ చదివారు. బాలసుబ్రహ్మణ్యం తండ్రి హరికథా పండితులు కావడంతో చిన్నతనం నుంచే బాలు సంగీత పరిమళాల్ని అద్దుకున్నారు. పాఠశాల వేడుకల్లో ఉత్సాహంగా పాటలు పాడేవారు. చిన్నప్పటి నుంచీ పాటలతో దోస్తీ చేసినా.. ఎవరిదగ్గరా శాస్త్రీయ సంగీతం నేర్చుకోలేదు బాలు.

### గాయకుడు కావాలన్న లక్ష్యంతో...

1964లో మద్రాస్ జరిగిన ఓ సంగీత పోటీల్లో పాల్గొన్నారు బాలు. ఆ సంగీత పోటీకి దిగ్గజ సంగీత దర్శకులు సుసర్ల దక్షిణామూర్తి, పెండ్యాల నాగేశ్వరరావు, ఘంటసాల వేంకటేశ్వరరావు హాజరయ్యారు. పోటీలో బాలు ప్రథమ బహుమతిని గెల్చుకున్నారు. ప్రేక్షకుల్లో కూర్చొని పాట విన్న ప్రముఖ సంగీత దర్శకులు కోదండపాణి బాలుని పిలిచి ప్రత్యేకంగా అభినందించారు. 'నీ గొంతు, పాట పాడే విధానం చాలా బాగుంది. అయితే చిన్న వయసు కావడంతో గాత్రం లేతగా ఉంది. కొద్దిరోజులు నిరీక్షించు. నా సినిమాల్లో తప్పకుండా పాటలు పాడిస్తాను' అని భరోసానిచ్చారు.

### మర్యాద రామన్నతో అరంగేట్రం

మద్రాస్‌లో ఇంజినీరింగ్ చదువుకుంటూనే గాయకుడిగా ప్రయత్నాలు మొదలుపెట్టారు బాలు. కోదండపాణి స్వరాలందించిన 'శ్రీశ్రీశ్రీ మర్యాద రామన్న' (1967) చిత్రంతో గాయకుడిగా సినీ ప్రయాణం మొదలైంది. అయితే ఆ సినిమాలో సుశీల, ఈలపాట రఘురామయ్య, పి.బి.శ్రీనివాస్ వంటి దిగ్గజాలతో కలిసి 'ఏమి వింత మోహము' పాటను ఆలపించారు. అలా భారతీయ చలన చిత్రసీమలో బాలు గంధర్వగానానికి తెరలేచింది.

### మలుపు కోసం ఎదురుచూపులు

కోదండపాణి తర్వాత బాలుని బాగా ప్రోత్సహించిన సంగీత దర్శకుడు కె.వి.మహదేవన్. ఆయన సారథ్యంలోనే కెరీర్ తొలినాళ్లలో మంచి పేరు తెచ్చుకున్నారు. బాలు సోలోగా పాడిన తొలి సినిమా 'ప్రైవేటు మాస్టారు'కు మహదేవన్ సంగీతాన్నందించారు. ఎన్టీఆర్, ఏఎన్నార్ సినిమాలకు బాలు గాత్రాన్ని అందించే అవకాశాల్ని కల్పించింది కూడా మహదేవనే కావడం విశేషం. తొలినాళ్లలో శోభన్‌బాబు, కృష్ణ, చలం వంటి హీరోలకు బాలు పాడిన పాటలు సంగీతప్రియుల్ని అలరించడం మొదలుపెట్టాయి. 1974లో ఘంటసాల మరణానంతరం కొత్త గొంతు కోసం ఎదురుచూస్తున్న తరుణంలో బాలు అందరికీ ఆశాదీపంలా కనిపించారు. హీరోలకు తగిన విధంగా గొంతులో వైవిధ్యాన్ని ప్రదర్శిస్తూ పాడుతుండటంతో అనతికాలంలోనే అందరికీ సుపరిచితుడయ్యారు. ఘంటసాల మాస్టారి తర్వాత తెలుగుపాటకు అసలైన వారసుడు బాలూ మాత్రమే అని తెలుగువారు ఏకగ్రీవంగా తీర్మానించుకున్నారు.



శంకరాభరణం, ఏక్ దూజేకే లియే, సాగర సంగమం, రుద్రవీణ, సంగీత సాగర గానయోగి పంచాక్షర గవై (కన్నడ), మిన్సారా కనవు (తమిళం) చిత్రాలకు ఉత్తమ గాయకుడిగా జాతీయ పురస్కారాల్ని పొందారు.

### తన బృందంలో

ఇళయరాజా-బాలు కలయికలో 80, 90 దశకాల్లో వచ్చిన గీతాలు ఆల్‌టైమ్ క్లాసిక్స్‌గా నిలిచాయి. సాగర సంగమం, స్వాతి ముత్యం, రుద్రవీణ చిత్రాల ద్వారా ఇద్దరూ జాతీయ పురస్కారాలను గెలుచుకున్నారు. తొలినాళ్లలో బాలు 'పావలార్' పేరుతో ఓ ఆర్కెస్ట్రా బృందాన్ని నిర్వహించేవారు. సినిమాల్లో అవకాశాల కోసం మద్రాస్ వచ్చిన ఇళయరాజాను భారతీరాజ బాలూకు పరిచయం చేశారు. ఇళయరాజాతోపాటు అతడి సోదరులకు బాలు తన బృందంలో అవకాశమిచ్చారు. తర్వాత ఇళయరాజా సంగీత దర్శకుడయ్యాక వీరిద్దరి స్వరార్చన రెండు దశాబ్దాలు కొనసాగింది.

### సంగీత దర్శకుడిగా..

సంగీత దర్శకుడిగా దాదాపు ఆరవై చిత్రాలకు స్వరాల్ని సమకూర్చారు బాలు. దర్శకుడు దాసరి నారాయణరావు 1977లో 'కన్యాకుమారి' సినిమాతో స్వరకర్తగా ఆయనను పరిచయం చేశారు. సంగీత దర్శకుడిగా బాలు జీవితాన్ని మలుపుతిప్పింది మాత్రం బాపు-రమణలే. బాపు దర్శకత్వంలో వచ్చిన 'తూర్పు వెళ్లే రైలు' చిత్రానికి బాలు స్వరపరచిన పాటలన్నీ హిట్టయ్యాయి. బాపు- బాలు కాంబినేషన్‌లో వచ్చిన జాకీ, సీతమ్మ పెళ్లి, హమ్‌పాంచ్ (నేపథ్య సంగీతం) పాటలన్నీ విజయవంతమయ్యాయి.బాపు తర్వాత జంధ్యాల సినిమాలకు బాలు ఎక్కువగా సంగీతాన్ని అందించారు.

### నాటి నుంచి నేటి వరకు..

నాటి తరంలో ఎన్టీఆర్, ఏఎన్నార్ మొదలుకొని నేటి యువతరం హీరోల వరకూ ఎందరికో బాలు గాత్రాన్ని అందించారు. కథానాయకుల గొంతుకు అనుస్వరించి వాళ్లే పాడుతున్నారా అన్న అనుభూతిని కలిగించారు. పాటలోని భావాల్ని, సాహిత్యాన్ని అర్థవంతంగా ఆకళింపుచేసుకొని గళంలో ఆర్ద్రత, భావోద్వేగాల్ని పలికించడంలో బాలూను మించిన వారు లేరు. చక్కటి ఉచ్చారణ, అంతకు మించిన గాత్ర మాధుర్యం పండిత పామరుల్ని మెప్పించాయి. 50 ఏండ్లకు పైగా సాగిన గాన ప్రస్థానంలో నలభై వేల పైచిలుకు పాటలు పాడి రికార్డు సృష్టించారు. సుదీర్ఘ కెరీర్‌లో వివిధ విభాగాల్లో 29 సార్లు నంది అవార్డులను అందుకున్న అరుదైన వ్యక్తిగా నిలిచారు.

### డబ్బింగ్ ఆర్టిస్టుగా...

బాలచందర్ దర్శకత్వం వహించిన 'మన్మథ లీల' చిత్రంలో కమల్‌హాసన్‌కు తొలిసారి డబ్బింగ్ చెప్పారాయన. రజనీకాంత్, విష్ణువర్ధన్, సల్మాన్‌ఖాన్, భాగ్యరాజా, అనిల్‌కపూర్, గిరీష్ కర్నాడ్, జెమిని గణేషన్, అర్జున్, గణేష్, కార్తీక్, రఘువరన్, బెన్ కింగ్‌స్లే వంటి తారలకు వివిధ భాషల్లో డబ్బింగ్ చెప్పారు. 'దశావతారం' చిత్రంలో కమల్‌హాసన్ పోషించిన పది పాత్రల్లో ఏడు పాత్రలకు వివిధ మాడ్యులేషన్స్‌లో గళాన్ని అందించి ప్రతిభను చాటుకున్నారు. అన్నమయ్య, శ్రీసాయి మహిమ చిత్రాలకు డబ్బింగ్ ఆర్టిస్టుగా నంది పురస్కారాల్ని అందుకున్నారు.

### బాలు ప్రేమకథ



బాలూది ప్రేమ వివాహం. మద్రాస్‌లో అవకాశాల కోసం ప్రయత్నిస్తున్న రోజుల్లో బంధువైన అగస్త్యేశ్వరరావు ఇంట్లో బాలు అద్దెకు ఉండేవారు. ఇంటి ఓనర్ పెద్ద కూతురు సావిత్రితో బాలుకు ఏర్పడిన పరిచయం ప్రేమగా మారింది. ఆచారాలు వారి ప్రేమకు అడ్డుగా నిలిచాయి. దాంతో సావిత్రి పెద్దలు ఆమెను బెంగళూరుకు పంపించారు. తన స్నేహితుల తోడ్పాటుతో బెంగళూరు నుంచి సావిత్రిని తీసుకొచ్చి మరీ సింహాచలం కొండపై పెళ్లాడారు. సినీ ఫక్కీలో జరిగిన వివాహానికి స్నేహితులే పెద్దలు!

### 'శంకరాభరణం' ఒక సవాల్

గాయకుడిగా బాలు సినీ ప్రస్థానంలో 'శంకరాభరణం' సినిమాలోని పాటలకు ఎంతో ప్రాశస్త్యం ఉంది. ఈ సినిమాలోని పాటలన్నీ శాస్త్రీయ సంగీతంలోని మాధుర్యాన్ని చాటి చెప్పాయి. ఆ గీతాలన్నీ బాలు పాడినవే కావడం విశేషం. అయితే ప్రధాన పాత్రధారి జేవీ సోమయాజులే పాడారా అన్నట్టుగా తన గొంతులో గాంభీర్యాన్ని ప్రదర్శిస్తూ బాలు అద్భుతంగా ఆలపించారు. శాస్త్రీయ సంగీతం నేర్చుకోని వ్యక్తి ఈ సినిమాలో పాటలు పాడటం ఏమిటని పలువురు విమర్శించారు. కానీ బాలు తన గాత్రంతో విమర్శకుల నోళ్లు మూయించారు. 'శంకరాభరణం' సినిమా కోసం ఆయన పడిన శ్రమకు జాతీయ అవార్డు రూపంలో ఫలితం దక్కింది.

### నట ప్రస్థానం..



బాలు తన అభినయంతో ప్రేక్షకుల్ని అలరించారు. తెలుగు, తమిళం, హిందీ, కన్నడ భాషల్లో దాదాపు వందకుపైగా చిత్రాల్లో నటించారు. 1972లో వచ్చిన 'మహమ్మద్ బిన్ తుగ్లక్' సినిమాతో వెండితెరపై అరంగేట్రం చేశారాయన. తర్వాత ఎన్నో విభిన్నమైన పాత్రల్ని పోషించారు. తక్కువ నిడివి పాత్రలే అయినా వైవిధ్యం ఉండేలా జాగ్రత్త పడ్డారు. పక్కింటి అమ్మాయి, ప్రేమ, పర్వతాలు- పానకాలు, పవిత్రబంధం, కళ్లు, ఊయల, దేవుళ్లు, ఆరో ప్రాణం, ద్రోహితో పాటు పలు తెలుగు చిత్రాల్లో హుందాతనం, హాస్యం మేళవించిన నటనతో అందర్నీ మెప్పించారు. తమిళంలో బాలచందర్, మణిరత్నం, శంకర్ వంటి దర్శకుల చిత్రాల్లో నటుడిగా కనిపించారు. 2012లో విడుదలైన 'మిథునం' బాలులో ఎంత గొప్ప నటుడు దాగున్నాడో చాటి చెప్పింది.

### కోదండపాణి ప్రోత్సాహంతో

తొలినాళ్లలో బాలులోని ప్రతిభను గుర్తించిన సంగీత దర్శకుడు కోదంపాణి అవకాశాలిచ్చి ప్రోత్సహించారు. కోదండపాణి లేకపోతే తాను సినిమాల్లోకి వచ్చుండేవాణ్ణి కాదని అంటుండేవారు బాలు. కోదండపాణి ద్వారా మహదేవన్‌తో ఏర్పడిన పరిచయం గాయకుడిగా బాలు జీవితాన్ని మలుపు తిప్పింది. ఏకవీర (ప్రతి రాత్రి వసంత రాత్రి), సుఖదుఃఖాలు (మేడంటే మేడా కాదు), ఉండమ్మా బొట్టుపెడతా (రావమ్మా మహాలక్ష్మి) లాంటి పాటలు విజయవంతమవడంతో ఆయనకు అవకాశాలు వెల్లువెత్తాయి. మంచి మిత్రులు సినిమాలో ఘంటసాలతో కలిసి ఆలపించిన 'ఎన్నాళ్లో వేచిన ఉదయం' పాట బాలుకు ఎనలేని పేరును తీసుకొచ్చింది. మహాబలుడు (విశాల గగనంలో), 'టక్కరి దొంగ చక్కని చుక్క' (నడకలు చూస్తే మనసవుతుంది), మనుషులు మారాలి (తూరుపు సింధూరపు) పాటలు తెలుగు చిత్రసీమలో బాలు స్థానాన్ని సుస్థిరం చేశాయి.

### వద్దన్న పాటకే జాతీయ పురస్కారం

బాలీవుడ్ చిత్రం 'ఏక్ దూజే కే లియే'లో బాలుతో పాడించడానికి సంగీత దర్శక ద్వయం లక్ష్మీకాంత్-ప్యారేలాల్ తొలుత ఇష్టపడలేదు. మద్రాసీలు హిందీ భాషకు న్యాయం చేయలేరనే సందేహాన్ని వ్యక్తం చేశారు. వారి విమర్శను చాలెంజ్‌గా తీసుకున్న బాలు తన గళంతో 'తేరే మేరే బీచ్‌మే' పాటకు ప్రాణం పోశారు. ఈ గీతానికి ఉత్తమ గాయకుడిగా బాలుకు జాతీయ పురస్కారం దక్కింది. హిందీలో స్ట్రెయిట్ సినిమా కోసం బాలు పాడిన మొదటి పాట ఇదే!

### 'శుభసంకల్పం'తో నిర్మాతగా

'శుభసంకల్పం' చిత్రంతో బాలు తెలుగులో పూర్తిస్థాయి నిర్మాతగా మారారు. అంతకుముందు సినిమాలు నిర్మించినప్పటికీ ఓ భాగస్వామిగానే వ్యవహరించారు. 'శుభ సంకల్పం'తో సోలో నిర్మాతగా అదృష్టాన్ని పరీక్షించుకున్నారు. ఈ సినిమాతో అవార్డులు, రివార్డులు అందుకున్నారు. తన అభిరుచులకు అనుగుణంగా కె. విశ్వనాథ్ దర్శకత్వంలో కమల్‌హాసన్ హీరోగా 'శుభ సంకల్పం' చిత్రాన్ని నిర్మించానని చెప్పేవారు. బాలు నిర్మించిన ఒకే ఒక స్ట్రెయిట్ సినిమా ఇదే! పలు తమిళ చిత్రాల్ని తెలుగులో అనువదించి కూడా విజయాల్ని అందుకున్నారు. కమల్‌హాసన్‌తో తనకున్న అనుబంధం కారణంగా తమిళంలో ఆయన నటించిన భామనే సత్యభామనే, తెనాలి.. చిత్రాల్ని తెలుగులోకి అనువదించారు. నాగార్జున నటించిన 'హలో బ్రదర్' చిత్రాన్నీ తమిళంలోకి డబ్ చేశారు. కొడుకు-కూతురు చరణ్, పల్లవిల పేర్లతో 'యోధ' చిత్రాన్ని తెలుగులో విడుదల చేసి విజయాన్ని అందుకున్నారు.

బాలు పెద్ద చెల్లెలు శైలజ, చిన్న చెల్లెలు వసంత, తనయుడు చరణ్, కూతురు పల్లవి కూడా మంచి గాయకులే.


తనకు సినీ జీవితాన్ని ప్రసాదించిన సంగీత దర్శకుడు కోదండపాణి పేరుమీద చెన్నైలో కోదండపాణి రికార్డింగ్ స్టూడియోను నిర్మించారు బాలు.

చిత్రసీమలో బాలు అందుకున్న తొలి పారితోషికం మూడు వందలు. అనంతర కాలంలో దక్షిణాదిలో అత్యధిక రెమ్యునరేషన్‌ను అందుకున్న గాయకుడిగా ఎదిగారు.

బహు-ముఖ ప్రజ్ఞాశాలి.. ఎస్పీబీ బహుముఖ ప్రజ్ఞాశాలి.. ఎస్పీబీ


సృష్టిలో సంగీతానికి ప్రకృతి కూడా పరవశిస్తుంది . దానికున్న సమ్మోహనశక్తి అలాంటిది . ఘంటసాలవంటి ఎందరో మహానుభావులు తెలుగు సినీ సంగీతానికి పునాది వేస్తే, తదనంతర కాలంలో ఆ పునాదిపై
సంగీత సౌధాన్ని నిర్మించింది 'బాలు' అని ముద్దుగా పిలుచుకొనే శ్రీపతి పండితారాధ్యులబాలసుబ్రహ్మణ్యం. ఆబాల గోపాలాన్ని కట్టిపడేసే సమ్మోనశక్తి బాలు గళానికే కాదు ఆయన వ్యక్తిత్వానికీ ఉంది. సినిమా ఇండస్ట్రీలో నటుడిగా ప్రస్థానం ప్రారంభించినా, ఆ తర్వాత గాయకుడిగా అజరామరమైనపాటలను ఎన్నో ఆలపించారాయన. తెలుగు, తమిళ, కన్నడ, హిందీ భాషల్లో ఆయన పాడినపాటలుఎప్పటికీచిరస్థాయిగానిలిచిపోతాయి.
గాయకుడిగా, నటుడిగా, డబ్బింగ్ ఆర్టిస్ట్ గా, బుల్లితెర వ్యాఖ్యాతగా
ఇలా బాలు ఒక బహుముఖ ప్రజ్ఞాశాలి. -ఇంటర్నెట్ డెస్క్

తండ్రే తొలి గురువు
ఎస్పీ బాలసుబ్రహ్మణ్యం **1946** జూన్ **4**న నెల్లూరు జిల్లా కోనేటమ్మ పేట గ్రామంలో జన్మించారు. తండ్రిసాంబమూర్తి, తల్లి శకుంతలమ్మ. తండ్రి హరికథా కళాకారుడు. ఆయన భక్తిరస నాటకాలు కూడా ప్రదర్శిస్తూ
ఉండేవారు. అలా బాలుకి చిన్నతనం నుంచే సంగీతం మీద ఆసక్తి పెరిగింది. దీంతో తండ్రే తొలి గురువుఅయ్యారు. ఐదేళ్ల వయసులో 'భక్తరామదాసు' నాటకంలో తండ్రితో కలిసి నటించారు. ప్రాథమిక విద్యనునగరిలో మేనమామ శ్రీనివాసరావు ఇంట పూర్తి చేసి, స్కూలు ఫైనల్ విద్యను శ్రీకాళహస్తి బోర్డు స్కూలులో కొనసాగించారు. అప్పుడు చదువులోనే కాదు, ఆటల్లో కూడా బాలు స్కూలులో ప్రథముడే .



సృష్టిలో సంగీతానికి ప్రకృతి కూడా పరవశిస్తుంది. దానికున్న సమ్మోహనశక్తి అలాంటిది. ఘంటసాల వంటి ఎందరో మహానుభావులు తెలుగు సినీ సంగీతానికి పునాది వేస్తే, తదనంతరకాలంలో ఆ పునాదిపై సంగీత సౌధాన్ని నిర్మించింది 'బాలు' అని ముద్దుగా పిలుచుకొనే శ్రీపతి పండితారాధ్యుల బాలసుబ్రహ్మణ్యం. ఆబాల గోపాలాన్ని కట్టిపడేసే సమ్మోనశక్తి బాలు గళానికే కాదు ఆయన వ్యక్తిత్వానికీ ఉంది. సినిమా ఇండస్ట్రీలో నటుడిగా ప్రస్థానం ప్రారంభించినా, ఆ తర్వాత గాయకుడిగా అజరామరమైన పాటలను ఎన్నో ఆలపించారాయన. తెలుగు, తమిళ, కన్నడ, హిందీ భాషల్లో ఆయన పాడిన పాటలు ఎప్పటికీ చిరస్థాయిగా నిలిచిపోతాయి. గాయకుడిగా, నటుడిగా, డబ్బింగ్ ఆర్టిస్ట్‌గా, బుల్లితెర వ్యాఖ్యాతగా ఇలా బాలు ఒక బహుముఖ ప్రజ్ఞాశాలి. -ఇంటర్నెట్‌డెస్క్

## తండ్రే తొలి గురువు



ఎస్పీ బాలసుబ్రహ్మణ్యం 1946 జూన్ 4న నెల్లూరు జిల్లా కోనేటమ్మపేట గ్రామంలో జన్మించారు. తండ్రి సాంబమూర్తి, తల్లి శకుంతలమ్మ. తండ్రి హరికథా కళాకారుడు. ఆయన భక్తిరస నాటకాలు కూడా ప్రదర్శిస్తూ ఉండేవారు. అలా బాలుకి చిన్నతనం నుంచే సంగీతం మీద ఆసక్తి పెరిగింది. దీంతో తండ్రే తొలి గురువు అయ్యారు. ఐదేళ్ల వయసులో 'భక్తరామదాసు' నాటకంలో తండ్రితో కలిసి నటించారు. ప్రాథమిక విద్యను నగరిలో మేనమామ శ్రీనివాసరావు ఇంట పూర్తి చేసి, స్కూలు ఫైనల్ విద్యను శ్రీకాళహస్తి బోర్డు స్కూలులో కొనసాగించారు. అప్పుడు చదువులోనే కాదు, ఆటల్లో కూడా బాలు స్కూలులో ప్రథముడే.

## స్కూల్లో పాటలు.. నాటకాలు..



శ్రీకాళహస్తి బోర్డు స్కూలులో పనిచేసే జి.వి.సుబ్రహ్మణ్యం అనే మాస్టారు బాలుతో 'చెంచులక్ష్మి' సినిమాలో సుశీల ఆలపించిన 'పాలకడలిపై శేషతల్పమున' అనే పాటను పాడించి టేప్ మీద రికార్డు చేశారు. బాలుకు అదొక మధురానుభూతి. మరో మేష్టారు రాధాపతి ప్రోత్సాహంతో 'ఈ ఇల్లు అమ్మబడును', 'ఆత్మహత్య', వంటి నాటికల్లో నటించి ప్రేక్షకుల మన్నన పొందారు. తిరుపతి శ్రీ వెంకటేశ్వర ఆర్ట్సు కాలేజీలో పీయూసీ చదువుతుండగా మద్రాసు ఆలిండియా రేడియోలో ప్రసారమయ్యే ఒక నాటకంలో స్త్రీ పాత్ర ధరించే అవకాశం వచ్చింది. తర్వాత విజయవాడ ఆకాశవాణిలో తాను స్వయంగా రాసి, బాణీ కట్టి ఆలపించిన ఒక లలిత గీతానికి బహుమతి లభించింది.

# ఆర్కెస్ట్రా టు ఆర్టిస్ట్



పీయూసీ పరీక్షలు రాసి నెల్లూరు చేరుకొన్న బాలు ఒక ఆర్కెస్ట్రా బృందాన్ని తయారు చేశారు. మిత్రులతో కలిసి ప్రోగ్రాములు ఇచ్చేవారు. తర్వాత అనంతపురంలో ఇంజినీరింగ్ సీటు రావడంతో అక్కడ చేరి వాతావరణం నచ్చక మళ్లీ నెల్లూరు వచ్చేశారు. ప్రత్యామ్నాయంగా మద్రాసు వెళ్లి ఇంజినీరింగ్ విద్యకు సరిసమానమైన ఎ.ఎం.ఐ.ఇ.లో చేరారు. అక్కడ చదువుతో పాటు సినిమాల్లో అవకాశాల కోసం ప్రయత్నాలు చేశారు. ఇంజినీరింగ్ కోర్సు రెండో సంవత్సరంలో బాలుకి సినిమాల్లో పాడే అవకాశం వచ్చింది. 'మహమ్మద్ బిన్ తుగ్లక్' అనే సినిమాలో రమాప్రభ పుట్టినరోజు వేడుకలో 'హ్యాపీ బర్త్ డే టు యూ' అంటూ పాటపాడుతూ తొలిసారి బాలు వెండితెరమీద దర్శనమిచ్చారు. తరువాత ఎన్నో సినిమాల్లో విభిన్న పాత్రలు పోషించి తనలోని నటనకు పదును పెట్టారు.

## గాయకుడు కావాలని...



**1964**లో మద్రాస్ సోషల్ అండ్ కల్చరల్ క్లబ్ నిర్వహించిన లలిత సంగీత పోటీల్లో పాల్గొన్న 'బాలు'కి మొదటి బహుమతి వచ్చింది. ఆ పోటీకి ప్రఖ్యాత సంగీత దర్శక త్రిమూర్తులు సుసర్ల దక్షిణామూర్తి, పెండ్యాల నాగేశ్వరరావు, ఘంటసాల వెంకటేశ్వరరావు న్యాయ నిర్ణేతలుగా వ్యవహరించారు. అంతేకాదు మరో సంగీత దర్శకుడు కోదండపాణి కూడా ప్రేక్షకుల మధ్య కూర్చుని ఆ పాట విన్నారు. 'బాలు' పాటపాడిన విధానం ఆయనకు నచ్చింది. అక్కడే బాలుని అభినందించి సినిమాల్లో పాటలు పాడే అవకాశం ఇస్తానని మాటిచ్చారు. అలా బాలు మద్రాసులో ఇంజినీరింగ్ చదువు కొనసాగిస్తూ సినిమా అవకాశాల కోసం తరచూ కోదండపాణిని కలుస్తూ ఉండేవారు. సంగీతం ఎవరి దగ్గరా నేర్చుకోకపోయినా రాగ తాళాల జ్ఞానం, సంగీత పరిజ్ఞానం పుష్కలంగా ఉండటంతో ట్యూను ఒకసారి వింటే యథాతథంగా పాడగలిగే విద్వత్తు బాలుకి సొంతం.

## తొలి పాట అలా..



ఇచ్చిన మాటకు కట్టుబడి కోదండపాణి బాలుకి 'శ్రీశ్రీశ్రీ మర్యాదరామన్న' సినిమాలో తొలిసారి పాడే అవకాశమిచ్చారు. 'ఏమి ఈ వింత మొహం' పాటను కోదండపాణి వారం రోజులపాటు బాలుతో ప్రాక్టీసు చేయించారు. చివరకు అది సోలో పాట కాదని నలుగురు కలిసి పాడేదని తెలిసింది. అలా పి.సుశీల, కల్యాణం రఘురామయ్య, పి.బి.శ్రీనివాస్‌తో కలిసి బాలు పాడిన తొలిపాట 1966న డిసెంబరు 15న విజయా గార్డెన్స్‌లో రికార్డిస్ట్ స్వామినాథన్ ఆధ్వర్యంలో రికార్డయింది. పాట మొదటి టేక్‌లోనే 'ఓకే' కావడం విశేషం. 1967 జూన్ 2న విడుదలైన ఈ సినిమా చలనచిత్ర సంగీత ప్రపంచంలో గానగంధర్వుడు 'బాలు' ప్రభంజనానికి తెరలేపింది. బాలు సగర్వంగా ఎప్పుడూ చెప్పేమాట ఒకటుంది. "కోదండపాణి గారనే వ్యక్తే ఆనాడు లేకుంటే ఈనాడు బాలు ఉండేవాడు కాదు. ఆయనకు గాయకుడిగా నా భవిష్యత్తు మీద ఎంతో నమ్మకం. నా మొదటి పాట విజయా గార్డెన్స్ ఇంజినీరు స్వామినాథన్ గారితో చెప్పి ఆ టేప్ చెరిపేయకుండా సంవత్సరంపాటు అలాగే ఉంచేట్లు చేశారు. ఏ సంగీత దర్శకుడు అక్కడికి వచ్చినా వారికి వినిపించి, అవకాశాలు ఇమ్మని అడిగేవారట. ఏమిచ్చినా కోదండపాణి రుణం నేను తీర్చుకోలేను" అని బాలు గుర్తు చేసుకుంటూ ఉండేవారు. అలా మొదలైన బాలు పాట ప్రస్థానం వందలు.. వేలు దాటింది. వివిధ భాషల్లో ఆయన 40వేలకు పైగా పాటలు పాడి గిన్నిస్ బుక్ ఆఫ్ రికార్డ్స్ సొంతం చేసుకున్నారు.

## అన్ని తరాల సంగీత దర్శకులతో..



ఎస్పీ బాలసుబ్రహ్మణ్యం గాత్రం నెమ్మదిగా అందరికీ నచ్చడం మొదలు పెట్టింది. ఆయన పాట లేకుండా సినిమా ఉండేది కాదంటే అతిశయోక్తి కాదు. స్వర్ణయుగంగా పేర్కొనే సంగీత దర్శకుల సారథ్యంలో పాటలు పాడే అవకాశం బాలసుబ్రహ్మణ్యం దక్కించుకున్నారు. 1969 నుంచే బాలు బాగా బిజీ అయ్యారు. బాలు స్వరంలో వచ్చిన పాటలు యువతను విశేషంగా ఆకట్టుకోవడం మొదలు పెట్టాయి. పెండ్యాల, సత్యం, తాతినేని చలపతిరావు, మాస్టర్ వేణు, ఆదినారాయణ రావు, టి.వి.రాజు, యం.యస్.విశ్వనాథన్, ఇళయరాజా, జి.కె.వెంకటేష్, రమేష్ నాయుడు, అశ్వత్థామ, చక్రవర్తి, రాజ్-కోటి, రాజన్-నాగేంద్ర, కీరవాణి వంటి సంగీత దర్శకుల వద్ద బాలు కొన్ని వేల మరపురాని మధురమైన పాటలు పాడారు. ఇక అన్ని తరాల కథానాయకులకు ఎస్పీబీ పాటలు పాడారు. ఎన్టీఆర్, ఏయన్నార్, కృష్ణ, శోభన్‌బాబు, చిరంజీవి, నాగార్జున, బాలకృష్ణ, వెంకటేశ్ సహా ఈతరంలోని అగ్ర హీరోలందరికీ ఆయన పాటలు పాడటం విశేషం.

# డబ్బింగ్ ఆర్టిస్ట్‌గా..



గాయకుడిగా తీరికలేకుండా ఉన్న ఎస్పీ బాలసుబ్రహ్మణ్యం డబ్బింగ్ ఆర్టిస్ట్ కావడం యాదృచ్ఛికంగా జరిగింది. కె. బాలచందర్ దర్శకత్వంలో వచ్చిన 'మన్మథలీల' చిత్రానికి తెలుగులో కమల్‌హాసన్‌కు గొంతు అరువివ్వడం ద్వారా ఆయన డబ్బింగ్ కెరీర్ మొదలైంది. ఆ తర్వాత రజనీకాంత్, విష్ణువర్ధన్, సల్మాన్‌ఖాన్, కె.భాగ్యరాజా, మోహన్, అనిల్ కపూర్, గిరీశ్ కర్నాడ్, జెమినీ గణేశన్, అర్జున్, నాగేశ్, కార్తీక్, రఘువరన్‌కు ఆయన డబ్బింగ్ చెప్పారు. 'దశావతారం'లో కమల్ నటించిన ఏడు పాత్రలకు ఎస్పీబీ డబ్బింగ్ చెప్పడం విశేషం. 'అన్నమయ్య'లో వేంకటేశ్వరస్వామి పాత్ర పోషించిన సుమన్‌కు డబ్బింగ్ చెప్పడం ద్వారా ఉత్తమ డబ్బింగ్ ఆర్టిస్ట్‌గా ఎస్పీబీ నంది అవార్డు గెలుచుకున్నారు. అటెన్ బరో దర్శకత్వంలో వచ్చిన 'గాంధీ' చిత్రంలో టైటిల్ రోల్ పోషించిన కింగ్ బెన్‌స్లేకు ఎస్పీబీనే డబ్బింగ్ చెప్పారు.

## నటుడిగానూ తనదైన ముద్ర



తెర వెనుక తన సుమధుర గానంతో అలరించిన బాలసుబ్రహ్మణ్యం.. నటుడిగా తెరపైనా అలరించారు. ఆయన నటించిన వాటిలో ఎక్కువగా అతిథిగా పాత్రలైనా అన్నీ గుర్తుండిపోయేవే. 'ప్రేమికుడు', 'రక్షకుడు', 'పవిత్రబంధం', 'మిథునం' తదితర చిత్రాల్లో ఆయన నటనతోనూ మెప్పించారు. చివరిగా నాగార్జున-నాని కథానాయకులుగా నటించిన 'దేవదాస్'లో తళుక్కున మెరిశారు.

## బుల్లితెర వ్యాఖ్యాతగానూ..



అప్పటి వరకూ గాయకుడిగా, నటుడిగా, డబ్బింగ్ ఆర్టిస్ట్‌గా మాత్రమే ప్రేక్షకులకు పరిచయమైన బాల సుబ్రహ్మణ్యంలో గొప్ప వ్యాఖ్యాత ఉన్నారన్నది 'పాడుతా తీయగా'తో బయటపడింది. 'ఈటీవీ'లో ప్రసారమయ్యే ఈ కార్యక్రమం ద్వారా ఎంతోమంది ప్రతిభావంతులైన కొత్త గాయనీ గాయకులను చిత్ర పరిశ్రమకు పరిచయం చేశారు. 1996లో మొదలైన ఈ కార్యక్రమం అనేక రూపాల్లో ప్రేక్షకులను రంజింప చేసింది. అమెరికాలోనూ 'పాడుతా తీయగా'కు విశేష స్పందన లభించింది.

## బాలు గానానికి అవార్డులు ఫిదా



ఎస్పీ బాలసుబ్రహ్మణ్యం గానానికి మంత్రముగ్ధులు కాని వారంటూ ఎవరూ లేరు. అవార్డులు సైతం ఆయన వెంట వచ్చాయి. భారత ప్రభుత్వం అందించే అత్యున్నత పురస్కారాలైన 'పద్మభూషణ్', 'పద్మశ్రీ' అవార్డులను బాలు అందుకున్నారు. 'శంకారభరణం'(1979) చిత్రానికి గానూ తొలిసారి బాలు జాతీయ అవార్డును దక్కించుకున్నారు. ఆ తర్వాత రెండేళ్లకు బాలీవుడ్‌కు వెళ్లిన ఆయనకు 'ఏక్ తుజే కే లియే' చిత్రానికి కూడా జాతీయ అవార్డు వచ్చింది. 'రుద్రవీణ', 'సంగీత సాగర గానయోగి పంచాక్షర గవాయ్' (కన్నడ), 'మిన్సర కన్నవు' (తమిళం) ( తెలుగులో మెరుపు కలలు) చిత్రాలకు జాతీయ పురస్కారాన్ని దక్కించుకున్నారు. 'మైనే ప్యార్‌కియా' చిత్రానికి గానూ తొలిసారి ఫిల్మ్‌ఫేర్ అవార్డు అందుకున్నారు. 2012లో ఎన్టీఆర్ జాతీయ పురస్కారం సహా, ఎనిమిది నంది అవార్డులు ఆయన సొంతమయ్యాయి.



## ఇక సెలవ్..!



## నెల్లూరులో జ్ఞాపిక

- సీఎం జగన్ దృష్టికి తీసుకెళతా: మంత్రి అనిల్



ఆంధ్రప్రదేశ్ తరపున జల వనరుల శాఖ మంత్రి అనిల్ కుమార్ యాదవ్, తిరుపతి ఎమ్మెల్యే భూమన కరుణాకర్‌లు హాజరై బాలు పార్థీవ దేహానికి నివాళులర్పించారు. అనంతరం బాలు కుమారుడు ఎస్పీ చరణ్‌ను ఓదార్చారు. 'నెల్లూరులో గాన గంధర్వుడికి తగిన స్థాయిలో జ్ఞాపిక ఏర్పాటుకు సీఎం జగన్ మోహన్ రెడ్డి దృష్టికి తీసుకెళ్తాను. ఆయన లేని లోటు ఎవరూ పూడ్చలేనిది. ఆయన నెల్లూరు వాసి కావడం నెల్లూరు వ్యక్తిగా గర్వపడుతున్నాం. అన్ని భాషల్లో అన్ని వేల పాటలు పాడిన వ్యక్తి ఎవరూ లేరు. ఇక ఉండబోరు. బాలు కుటుంబానికి సీఎం వైఎస్ జగన్ ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. సీఎం జగన్ తరఫున నివాళి అర్పించాం' అని మంత్రి అనిల్ కుమార్ యాదవ్ అన్నారు. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నేత, ఒంగోలు ఎంపీ మాగుంట శ్రీనివాసులు రెడ్డి కూడా అంత్యక్రియల్లో పాల్గొన్నారు.


## గంధర్వ లోకానికి

# అమర గాయకుడు



## అశ్రునయనాల మధ్య బాలు అంత్యక్రియలు

- తామరైపాక్కం ఫాంహౌస్‌లో కన్నీటి వీడ్కోలు
- తరలివచ్చిన సినీ, రాజకీయ ప్రముఖులు
- తమిళనాడు అధికారిక లాంఛనాలతో నివాళి
- మహిళా అభిమానుల కన్నీరు..
- శైవ సాంప్రదాయ ప్రకారం అంతిమ క్రతువులు
- బాలసుబ్రహ్మణ్యం పార్థీవదేహం ఖననం
- ఫాంహౌస్‌లో చుట్టూ భారీ బందోబస్తు







**చెన్నై:** ప్రముఖ గాయకుడు ఎస్పీ బాల సుబ్రహ్మణ్యం అంత్యక్రియలు చెన్నై.. తిరువళ్లూరు జిల్లా.. తామరైపాక్కం వ్యవసాయ క్షేత్రం(ఎస్పీబీ గార్డెన్స్)లో తమిళనాడు ప్రభుత్వ లాంఛనాలతో శనివారం ఉదయం ముగిశాయి. బాలు భార్య సావిత్రమ్మ, తనయుడు ఎస్పీ చరణ్, కుమార్తె పల్లవి, సోదరి శైలజ, బావ మరిది శుభలేఖ సుధాకర్, మేనల్లుడు శివలెంక కృష్ణ ప్రసాద్‌తో సహా పలువురు కుటుంబీకులు చివరి సారిగా బాలు పార్థివ దేహానికి శైవ సాంప్రదాయ ప్రకారం అంతిమ క్రతువులు నిర్వహించారు. తొలుత వీర శైవ ఆచారం ప్రకారం.. బాలు పార్థివ దేహాన్ని కూర్చోబెట్టి ఖననం చేయాలని భావించారు. కానీ చివరికి.. ఆయన్ను పడుకోబెట్టి అంతిమ సంస్కారాలు పూర్తి చేశారు. బాలు సోదరుడు, కుమారుడు, మరో ముగ్గురు కుటుంబ సభ్యులు స్వయంగా బాలు పార్థివ దేహాన్ని.. ఓ తెల్లటి వస్త్రంలో ఉంచి.. గొయ్యిలో దించారు. అనంతరం బాలు తనయుడు చరణ్.. తొలుత తన తండ్రి పార్థివ దేహంపై మట్టి వేయగా.. అనంతరం బాలు బంధువులు, సినీ ప్రముఖులు, సన్నిహితులు వేశారు. చూస్తుండగానే.. గాన గంధర్వుడి మూగబోయిన గొంతు కాస్త కనిపించకుండా పోయింది.. అందరూ కన్నీరు కారుస్తూ.. తలా పిడికెడు మట్టి వేస్తూ.. 'భౌతికంగా దూరమైనా.. నీవు మా మదిలో ఎప్పటికీ ఉండిపోతావు' అని మనస్సులో తలుచుకుంటూ.. అంత్యక్రియల కార్యక్రమాన్ని పూర్తి చేశారు. పలువురు ప్రముఖులు, బాలు తనయుడు ఎస్పీ చరణ్‌ను దగ్గరకు వచ్చి భుజం తట్టి ధైర్యం చెప్పారు. తన తండ్రిని ఇక చూడలేననే బరువెక్కిన గుండెతో కన్నీరు కారుస్తూ.. అందరికీ ధన్యవాదాలు చెబుతూ అంతిమ సంస్కార కార్యక్రమాలను ముగించారు.

### భౌతికంగా దూరమైనా..

నీవు మా నుంచి భౌతికంగా దూరమైనా.. మా గుండె కొట్టుకునేంత వరకు అందులో భద్రంగా ఉంటావనే ధీమాతో అక్కడి అభిమానులు బాలు అంత్యక్రియల్లో పాలుపంచుకున్నారు. బాలు పార్థీవ దేహాన్ని పాడెపై పెట్టినప్పటి నుంచి.. అంతిమ యాత్ర ముందుకు ఎలా వెళ్తుందో.. అలా ఒక్కొక్కరి కళ్లు సముద్రాలయ్యాయి. అంతిమ సంస్కరాలకు సంబంధించిన ఒక్కో క్రతువు పూర్తి అవుతూ ఉంటే.. ఒక్కొక్కరి గుండె కన్నీటితో బరువెక్కింది. అక్కడి వాతావరణం.. బాలు ఇక మన నుంచి శాశ్వతంగా దూరం అయ్యారనే బాధ.. ఇక ఆయన గొంతు నుంచి ఎలాంటి పాట జాలువారదే అనే దుఃఖం.. ప్రతీ ఒక్కరినీ కలిచివేసింది. బాలు పార్థివ దేహంపై ఒక్కో పిడికెడు మట్టి పడుతూ ఉంటే.. ఇప్పటికైనా.. బాలు గారు లేస్తారా.. అన్న ఓ చిన్న ఆశ వారిలో కనిపించింది. లేచి.. ఓ పాట పాడుతారన్న ఆశ అందరి మనస్సులో రేకెత్తించింది.. కానీ ఆయన ఈ లోకాన్ని వదిలి.. భగవంతుడి చెంతకు వెళ్లిపోతున్నాడన్న విషయం గ్రహించి.. చేసేదేమీ లేక అశ్రు నయనాలతోనే బాలుకు అంతిమ వీడ్కోలు పలికారు.

### తొలుత కూర్చోబెట్టి అనుకున్నా..

తొలుత బాలు కుటుంబ సభ్యులు, శ్రేయోభిలాషులు సంప్రదాయబద్ధంగా వైదిక క్రతువులు పూర్తి చేశారు. బాలు తండ్రి సాంబ మూర్తి గురు పరంపరకు చెందిన వ్యక్తి.. గాండ్ల వంశానికి కుల గురువు సాంబమూర్తి.. తండ్రి నుంచి గురుదీక్ష తీసుకున్న ఎస్పీ బాల సుబ్రహ్మణ్యం.. బాలు భౌతికకాయాన్ని వీర శైవ ఆచారం ప్రకారం.. కూర్చోబెట్టి ఖననం చేయాలని కుటుంబ సభ్యులు తొలుత భావించారు. దీనికి ముందు బాలు పార్థివ దేహానికి శైవ సాంప్రదాయ ప్రకారం అంతిమ క్రతువులు నిర్వహించారు. కానీ చివరికి.. ఆయన్ను పడుకోబెట్టి అంతిమ సంస్కారాలు పూర్తి చేశారు.



### అంతిమ యాత్రలో ప్రముఖులు

రాత్రే బాలు పార్థివ దేహాన్ని తామరైపాక్కం తీసుకొచ్చారు. దీంతో బాలును కడసారి చూసేందుకు ప్రముఖులు, అభిమానులు భారీగా తరలివచ్చారు. సినీ ప్రముఖులు, దర్శకుడు భారతీ రాజా, విజయ్, సంగీత దర్శకుడు దేవిశ్రీ ప్రసాద్, నేపథ్య గాయకుడు మనో, శుభలేఖ సుధాకర్, సినీ నటులు అర్జున్, విజయ్, రెహ్మాన్, తదితరులు బాలు భౌతిక కాయాన్ని కడసారి చూసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా బాలు పార్థివ దేహాన్ని చూసిన మనో.. కన్నీటి పర్యంతమయ్యారు. బాలు మరణం సంగీత ప్రపంచానికి తీరని లోటు అని దేవి శ్రీప్రసాద్ ఆవేదన వ్యక్తం చేశారు. ఈ రోజు చాలా చీకటి రోజని.. ఆయన లాంటి వ్యక్తి ఇక రారు.. ఆయనకు సాటి లేరని.. ఉద్వేగానికి లోనయ్యారు. ఎస్పీ భౌతిక కాయాన్ని చూసి దర్శకుడు భారతీ రాజ కన్నీటి పర్యంతమైయ్యారు. 'ఎస్పీ బాలు ఎప్పటికీ.. నాతోనే ఉంటారు. ఆయన ఆత్మ మాతోనే ఉంది.. భౌతికంగా మాత్రమే దూరం అయ్యాయి. పాటలు రూపంలో ఎప్పటికీ చిరస్థాయిగా ప్రజల మదిలో నిలిచిపోతారు' అని విలపించారు.

### ఇసుకేస్తే రాలనంత అభిమానం..

బాలు ఇక లేరన్న సమాచారం అభిమాన లోకాన్ని కన్నీటి సంద్రంలో ముంచింది. తమ అభిమాన గాయకుడిని కడసారి చూసుకునేందుకు పోటెత్తారు. సినీ ప్రముఖులతో పాటు ఆయన అభిమానులు ఈ మరణ సమాచారాన్ని జీర్ణించుకోలేకపోయారు. తమ అభిమాన గాయకుడిని కడసారి చూసు కునేందుకు పోటెత్తారు. అభిమానులు రాక పోటెత్తడంతో ఎస్పీబీ ఇంటి పరిసరాలు ఇసుకేస్తే రాలనంతగా పరిస్థితి మారింది.

### పోలీసుల బందోబస్తు

బాలు అంత్యక్రియల సందర్భంగా చెన్నై శివారులోని తామరైపాక్కం వ్యవసాయ క్షేత్రంలో పోలీసులతో పటిష్ఠ బందోబస్తు ఏర్పాటు చేశారు. ట్రాఫిక్ పోలీసులతో వాహనాల రాకపోకలు నియంత్రించినట్టు తిరువళ్లూరు ఎస్పీ తెలిపారు. కోవిడ్ నిబంధనల మేరకు పరిమిత సంఖ్యలోనే అంత్యక్రియలకు అధికారులు అనుమతించారు. కరోనా నేపథ్యంలో బాలు అంతిమ యాత్రకు పోలీసులు అనుమతి ఇవ్వలేదు. అంత్యక్రియలకు కుటుంబ సభ్యులు, ప్రముఖులకు మాత్రమే అనుమతి ఇచ్చారు. కోవిడ్ నిబంధనల దృష్ట్యా బాలు భౌతిక కాయాన్ని సందర్శించేందుకు ప్రజలకు అనుమతి లేదని తెలిపారు. అభిమానులు ఎవరూ బాలు అంత్యక్రియలకు రాకుండా.. ఫాం హౌజ్‌కు 2 కి.మీ దూరంలో బారికేడ్లు ఏర్పాటు చేశారు.



## పుడమి తల్లి ఒడిలో శాశ్వత నిద్ర

గొయ్యిని చూసిన వారంతా.. ఇక్కడే.. పుడమి తల్లి ఒడిలో బాలు శాశ్వత నిద్రలో వెళ్లిపోతారా.. అంటూ.. భావించారు.. మట్టితో బాలు పార్థివ దేహాన్ని కప్పుతున్నంత సేపు.. ఆయన మోహం కనిపిస్తున్నంత సేపు.. అందరి అశ్రు నయనాలు చెమ్మగిల్లుతూనే ఉన్నాయి. క్రతువు పూర్తయిన తరువాత.. అయ్యో.. బాలు ఇక్కడే శాశ్వత నిద్ర తీసుకుంటున్నారా..? అయ్యో.. బాలు గారిని ఒంటరిగా వదిలి వెళ్లిపోతున్నామే... అనే బాధ ప్రతీ ఒక్కరిలో కనిపించింది.. మీ గొంతు మూగబోయినా.. మీరు మా నుంచి భౌతికంగా దూరమైనా.. దేవుడు మీ స్వరాన్ని మాకు ఉంచారని.. ఆ పాటలే తమను ముందుకు నడిపిస్తాయని.. ఆ పాటలే మీరు మాతోనే ఉన్నారన్న విషయాన్ని గుర్తు చేస్తాయంటూ.. ఆ పాట విన్నప్పుడల్లా మీరు మా పక్కనే ఉండి పాడుతున్నారనే భావన కలిగిస్తుందనే ఆశతో బతుకుతామంటూ పలువురు అభిమానులు కంటతడి పెట్టుకున్నారు.

### తెల్లటి వస్త్రంలో గంధర్వ లోకానికి..

గాన గంధర్వుడిని ఓ తెల్లటి వస్త్రంలో పడుకోబెట్టి.. నూతన వస్త్రాలు ధరింపజేసి.. పూలమాలలు వేసి.. బొట్టు పెట్టి.. పూజ చేసి.. ఒక్కో క్రతువు ముగుస్తున్న సమయంలో అక్కడికి వచ్చిన వారంతా బోరున విలపించారు. మూగ బోయిన గొంతు కాస్త.. ఇక శాశ్వతంగా కనిపించకుండా పోతుందే అని రోదిస్తూ.. బాలుపై తమకు ఉన్న ప్రేమను అక్కడి అభిమానులు వ్యక్తపరిచారు. మీ లాంటి గాన గంధర్వుడిని చూడాలంటే.. ఇంకెన్ని ఏళ్లు వేచి చూడాలంటూ.. అశ్రు నయనాలతో అక్కడి మహిళా అభిమానులు కంట తడిపెట్టుకున్నారు. మీరు మా కంటే ముందు దేవుని వద్దకు వెళ్తున్నారే.. మేము ఈ పరిస్థితి చూస్తూ ఎలా ఉండగలమంటూ అభిమానులు, ప్రముఖులు రోదిస్తున్న తీరు ప్రతీ ఒక్కరినీ కంటతడి పెట్టించింది.
















# సల్మాన్ - బాలు బంధం ఈనాటిది కాదు

బాలసుబ్రమణ్యం వీడియోలో తన ఫ్యాన్స్‌తో మాట్లాడుతూ విచారించకండి. త్వరలోనేను పూర్తి ఆరోగ్యంగా మీ ముందుకొస్తాను అని అన్నారు. కానీ తర్వాత ఆయన ఆరోగ్యం పూర్తిగా క్షీణించింది.

బాలీవుడ్‌లో ప్రఖ్యాత గాయకుడు ఎస్‌పి బాలసుబ్రమణ్యం శుక్రవారం మధ్యాహ్నం చనిపోయారు. గత నెలలో ఆయనకు కరోనావైరస్ సోకి తీవ్ర అస్వస్థతకు గురై కొద్దిరోజుల్లోనే మళ్లీ తేరుకున్నారు. చెన్నయ్‌లోని ఏ ఆస్పత్రిలో అయితే బాలు చికిత్స పొందుతున్నారో అదే ఆస్పత్రి నుంచి విడుదలైన బులిటెన్‌లో ఆయన పరిస్థితి మరింత విషమంగా ఉంది అని మీడియాకి సమాచారం వచ్చింది.

గత ఆగస్టు ఐదో తేదీన ఆయన ఆస్పత్రిలో చేరినట్లు సమాచారం వచ్చింది. ఇటీవల ఫేస్ బుక్‌లో ఒక వీడియో కనపించింది. బాలుకి కరోనాలక్షణాలు తక్కువగా ఉన్నాయి అని ఆ వీడియో సారాంశం. మీరేం విచారించకండి. నేను త్వరలోనే మీ దగ్గరికి పూర్తి ఆరోగ్యంగా ప్రత్యక్షం అవుతానని బాలు వీడియోలో స్పష్టంగా చెప్పారు.

ఎస్‌పి బాలసుబ్రమణ్యం మైనేప్యార్ కియా చిత్రం హీరో అయిన సల్మాన్ ఖాన్‌కు పాటలు పాడారు. బాలివుడ్‌లో ఎంట్రీ ఇచ్చిన సల్మాన్‌ఖాన్‌కు సింగర్ ఎవరు అని ఎదురు చూస్తుండగా బాలు పేరు వినిపించింది. ఆ చిత్రంలో అన్ని పాటలకు బాలు స్వరాలు సమకూర్చారు. సల్మాన్ ఖాన్ గొంతుకు బాలు పాటలు సరిగ్గాసరి పోయాయి. ఈ చిత్రం బాక్సాఫీసు రికార్డులు బద్దలు కొట్టింది. బాలు సల్మాన్ బంధం ఇక్కడ నుంచి ఆరంభమైంది. గురువారం బాలసుబ్రమణ్యం ఆరోగ్యం క్షీణించడంతో సల్మాన్ తీవ్ర ఆందోళన చెందారు. అంతేకాదు ఆయన కోసం ప్రత్యేక ప్రార్థనలు చేశారు. బాలు ఆయురారోగ్యాలు పెంచాలని ఆయన దేవుడిని కోరారు.

సల్మాన్ ఖాన్ ట్విట్టర్ లో ఓ ట్వీట్ చేశారు. బాలసుబ్రమణ్యం సర్, మీరు వీలయినంత త్వరలోనే ఇంటికి రావాలి. మీరు ఏ పాట పాడారో ఆ పాట నా జీవితంలో గొప్ప పాటగానిలిచిపోయింది. దీనికి ధన్యవాదాలు. లవ్ యూ షూర్ అంటూ సల్మాన్ ట్వీట్ చేశారు.

మన రాష్ట్రం మన పత్రిక


# తెలంగాణ

క్షతో మొక్కలు నాటండి హైదరాబాద్ | పేజీలు : 10 + 16/8+ 36 పేజీల ఆదివారం అనుబంధం

, శ్రీ శార్వరి నామ సంవత్సరం, దక్షిణాయనం,
7.46 వరకు తదుపరి ద్వాదశి, నక్షత్రం: శ్రవణం
ృత ఘడియలు: ఉదయం 9.49 నుండి 11.31
ూర్తం: పగలు 4.30 నుండి 5.18 వరకు.

PUBLISHED FROM HYDERABAD • KARIMNAGAR • WARANGAL • KHAMMAM • NALGONDA • MAHABUBNAGAR • NIZAMABAD

www.ntnews.com /ntdailyonline




# అమరగాయకుడికి



# అశ్రునివాళి

## శ్రౌతశైవ ఆరాధ్య పద్ధతిలో అంత్యక్రియలు

వ్యవసాయక్షేత్రంలో వేదమంత్రాల మధ్య ఖననం

వేలాదిగా తరలివచ్చిన అభిమానులు, ప్రముఖులు

అధికార లాంఛనాలతో గౌరవించిన తమిళనాడు ప్రభుత్వం

9

గాన గంధర్వుడు, సంగీత చంద్రుడు, బహుముఖ ప్రజ్ఞాశాలి ఎస్పీ బాలసుబ్రహ్మణ్యం.. తనను ఆరాధించే కోట్లాది అభిమానులకు వీడ్కోలు చెప్తూ శాశ్వతంగా విశ్రమించారు. చెన్నై సమీపంలోని తామరైపాక్కంలో ఉన్న సొంత వ్యవసాయ క్షేత్రంలో వేదమంత్రాల మధ్య, శ్రౌతశైవ ఆరాధ్య సంప్రదాయం ప్రకారం బాలసుబ్రహ్మణ్యంకు తమిళనాడు ప్రభుత్వ అధికార లాంచనాలతో నిర్వహించారు.

# ప్రతి అనుభూతిలోనూ.. నువ్వే!



'అదేంటో
రాసుకున్న ప్రతీమాట
మీ వాయిస్‌లోనే వినిపిస్తుంది..
ఒక్క పాటేంటి..
ప్రతీ వాక్యం, కథా, నవల ఏదైనా సరే..
వాటి గొంతు మాత్రం మీదే..
అంతలా మాలో అంతర్భాగమైపోయింది.. మీ గాత్రం
మీ పాటలు వింటూనో..
మీ రాగాలు హమ్ చేస్తూనో..
మీ గాత్రమాధుర్యం గురించి చర్చిస్తూనో..
ఎన్నో గంటలు.. కాదు
రోజులు, సంవత్సరాలు బతికేశాం.. బతికేస్తాం..
ఆ రోజులన్నీ మీవే కదా..
అంటే ఒకే రోజు కొన్ని కోట్ల రోజులు
బతకగల నైపుణ్యం మీది..
ఇంకా మీకు మరణం ఏంటి..??
మరణం పిచ్చిది..
పాపం తనొచ్చాక మీరుండరని అనుకుంది..
ఇలా వచ్చి..
అలా చేయి పట్టుకుని తీసుకెళ్లి పోవచ్చు అనుకుంది..
కానీ ఎక్కడ చూసినా మీరే,
ఎక్కడ విన్నా మీ పాటే..
మా ప్రతి అనుభూతిలోనూ మీ గానామృతమే..
మా హృదయాలలో..
మా అంతరంగాలలో..
అజరామరమైన మిమ్మల్ని..
ఎలా తీసుకెళ్లాలో దానికర్థం కాలేదు..
మిమ్మల్ని తీసుకెళ్లడమంటే..
ఈ భూమండలం మొత్తాన్ని మోసుకెళ్లడమేనని
దానికర్థమైంది..
మొదటిసారి మరణం ఒంటరైంది.
ఏం చేయాలో తెలియక.. బిత్తర చూపులు చూస్తోంది..
దిక్కుతోచక భోరున ఏడుస్తోంది..
'మృతిలో తలదాచుకున్న బతుకు..
శృతిలో కలిపింది నిన్ను జతుకు..
మళ్లీ మీ పాటే దానికి ఓదార్పు..
పోన్లెండి బాలు సార్..
ఈసారికి దాన్ని క్షమించేయండి..
ఇంకెప్పుడూ రాదులేండి..

(''మరణంతో నిజమయ్యే
ఈ బతుకు.. ఒక కల
యేలే..కల నిజాల సంధిరేఖ
కలిసిపోవు నీలోనే..''
ఎప్పుడో రాసుకున్న
వాక్యాలు గుర్తొస్తున్నాయి..
అది కూడా మీ గొంతుతోనే)



– సుకుమార్

# విశ్రమించిన గానచంద్రుడు

- ఎస్పీ బాలసుబ్రహ్మణ్యం అంత్యక్రియలు పూర్తి
- వ్యవసాయక్షేత్రంలో వేదమంత్రాల మధ్య క్రతువు
- శ్రౌతశైవ ఆరాధ్య సంప్రదాయం ప్రకారం ఖననం



చెన్నై, సెప్టెంబర్ 26: గాన గంధర్వుడు, సంగీత చంద్రుడు, బహుముఖ ప్రజ్ఞాశాలి ఎస్పీ బాలసుబ్రహ్మణ్యం.. తనను అభిమానించే, ఆరాధించే కోట్లాదిమంది అభిమానులకు వీడ్కోలు చెప్తూ శాశ్వతంగా విశ్రమించారు. చెన్నై సమీపంలోని తామరైపాక్కంలో ఉన్న సొంత వ్యవసాయ క్షేత్రంలో వేదమంత్రాల మధ్య, శ్రౌతశైవ ఆరాధ్య సంప్రదాయం ప్రకారం బాలసుబ్రహ్మణ్యం పార్థివ దేహాన్ని ఖననం చేశారు. బాలు కుమారుడు ఎస్పీ చరణ్ తన తండ్రికి అంతిమ సంస్కారాలు నిర్వహించారు. తమిళనాడు ప్రభుత్వం అధికారిక లాంఛనాలతో మహాగాయకుడిని గౌరవించింది. పోలీసులు 24 రౌండ్లు గాల్లోకి కాల్పులు జరిపి వందనం సమర్పించారు.

**వరదలా అభిమాన వాహిని**

తమ అభిమాన గాయకుడి అంత్యక్రియలకు అభిమానులు, మిత్రులు వరదలా తరలివచ్చారు. కరోనా దృష్ట్యా 150 మందికి మాత్రమే ప్రభుత్వం అనుమతించింది. దాదాపు 500 మంది పోలీసులను బందోబస్తు విధుల్లో ఉన్నప్పటికీ అభిమాన సంద్రాన్ని నియంత్రించలేకపోయారు. తమిళనాడు సాంస్కృతికశాఖ మంత్రి పాండియరాజన్, ఆంధ్రప్రదేశ్ మంత్రి అనిల్‌కుమార్ యాదవ్, ప్రముఖ తమిళ నటులు విజయ్, అర్జున్, దర్శకుడు భారతీ రాజా, సంగీత దర్శకుడు దేవీప్రసాద్ తదితరులు అంత్యక్రియలకు హాజరయ్యారు. కరోనా సోకిన అనంతరం తీవ్ర అనారోగ్యంతో చైన్నైలోని ఎంజీఎం దవాఖానలో బాలసుబ్రహ్మణ్యం శుక్రవారం కన్నుమూసిన విషయం తెలిసిందే.

## మండలిలో మాకు చోటెప్పుడు? : మోదీ

**ఐరాస:** ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్య దేశమైన భారత్‌ను ఐక్యరాజ్యసమితి (ఐరాస) భద్రత మండలిలో శాశ్వత సభ్యత్వానికి ఇంకెంతకాలం దూరంగా ఉంచుతారని ప్రధాని మోదీ ప్రశ్నించారు. ఈ మేరకు ఐరాస సర్వసభ్య 75వ వార్షిక సమావేశంలో శనివారం ఆయన ఆన్‌లైన్ వేదికగా మాట్లాడారు. ప్రస్తుత కాలానికి అనుగుణంగా ఐరాసలో సంస్కరణలు అవసరమని నొక్కి చెప్పారు.

## ఆక్సిజన్ ధరపై అదుపు

**న్యూఢిల్లీ:** కరోనా కారణంగా దేశంలో ఆక్సిజన్‌సిలిండర్ల డిమాండ్ పెరిగిపోవటంతో వాటి ధరలను నియంత్రించేందుకు కేంద్రం ఉపక్రమించింది. లిక్విడ్‌మెడికల్ ఆక్సిజన్ క్యూబిక్ మీటర్‌కు రూ.15.22, మెడికల్ ఆక్సిజన్ సిలిండర్ క్యూబిక్ మీటర్‌కు రూ.25.71 ఉత్పాదక ధరగా నేషనల్ ఫార్మాస్యూటికల్ ప్రైస్ అథారిటీ ప్రకటించింది.

## కూలిన విమానం.. 26 మంది మృతి

**మాస్కో:** ఉక్రెయిన్‌లో మిలిటరీ ఏవియేషన్ స్కూల్‌కు చెందిన 20 మంది క్యాడెట్లు, ఏడుగురు సిబ్బందితో బయలుదేరిన విమానం శుక్రవారం రాత్రి కుప్పకూలింది. ఈ దుర్ఘటనలో 26 మంది మరణించారు. ఒకరు ప్రాణాలతో బయటపడ్డారు. చుహిలోని విమానాశ్రయంలో విమానం దిగటానికి ప్రయత్నిస్తున్నప్పుడు ఈ ప్రమాదం చోటుచేసుకుంది.

http://telugudevotionalswaranjali.blogspot.com/2020/07/bhakti-links.html

http://gitamakarandam.blogspot.com/2020/07/bhakti-links.html

https://hindudevotionalswaranjali.blogspot.com/2020/07/bhakti-links.html

https://telangana-gundechappudu.blogspot.com/2020/07/bhakti-links.html

https://www.youtube.com/user/hindudevotional0

https://www.youtube.com/channel/UCw8z9ldxPuF8pE7MUoGD71Q

https://twitter.com/teluguswarnanj1

https://www.youtube.com/user/ysreddy94hyd

https://www.youtube.com/channel/UCs-Gj92yWK3yJSCWXJRKBjQ

https://www.mediafire.com/?86epi81waeayl

https://www.mediafire.com/?7900suod857zc

Melody bhajans
https://mega.nz/folder/uzwRyLzT#RpQsRA6BWq1Q1LNfkq89ZQ

https://mega.nz/folder/a3hVyJrZ#aozjKbWijMsz07CNhvprdw

T.S MEGA.NZ.= https://mega.nz/folder/UbxnEaAb#O0ZcC297wXLdA8FeXdNPqQ

Telugubhaktiuploads:https://mega.nz/folder/XEwxxYIQ#KJ_w76KJ1orLP1XJ6BAEZA

https://mega.nz/folder/JE4gCCoZ#dMiI2jTITOg3-FdS1sZEfQ

https://mega.nz/folder/nl5X1QjC#PIZE8AAo5nuRfOXUnl6xCw

https://my.pcloud.com/publink/show?code=kZsmuUZ71NFgNLsLgho1fhTIGvUah3HzG9V

SRI BHAGAVATM_EPISODES_DOWNLOAD LINK:
https://mega.nz/#F!AZZxhJQB!K8sQpIbEaPoY_1cFb7YYLA

GOOGLE DRIVE FOLDERS LINKS:
http://goo.gl/T93dwd

http://goo.gl/Mdqm4g

http://goo.gl/xngM96

http://goo.gl/OBNXqz

http://goo.gl/CPq3fz

http://goo.gl/VLNCgv

http://goo.gl/Wf4H4Q

http://goo.gl/PQ55AK

http://goo.gl/MpU5qd

http://goo.gl/prADUK

http://goo.gl/ksX7uJ

http://goo.gl/VF3dyu

http://goo.gl/6xhPmz

స్వామి విద్యాప్రకాశానంద గ్రంధములు

https://drive.google.com/open?id=0B-jDtcDQVDuPOHhkSlBBU3RwaFk

https://drive.google.com/open?id=0B6ZJh2NcOojreHEtc0xNSjFGZXc

https://drive.google.com/open?id=0B6ZJh2NcOojrNkxvZWM0N0dJS2c

https://drive.google.com/drive/folders/1nN_AH3yKO5fh6IerLNdpx2tvg9V-Sf0X

https://drive.google.com/open?id=0B-8fCMz3zodeNWUya1M2M3FGYnc

https://mega.nz/#F!G0IlxDKZ!ON20GzAKWIdsbq1_3Ns4QA

https://drive.google.com/open?id=0BwLPEEvm5dI6YjBjSTRFRmFjdU0

Telangana batukamma Patalu& books
https://drive.google.com/drive/mobile/folders/0B9h-UWVdzx7BfmxfU2o2OHZLek9TUjdxUklUSnl1dkZMLXNwTmN2WjBOMUJfeENpVFRaMEk?usp=sharing

T.S.UPLOADS MEGA.NZ.
https://mega.nz/folder/UbxnEaAb#O0ZcC297wXLdA8FeXdNPqQ

ANUP JALOTA BHAJANS ZIPPED FOLDERS 82 files
https://mega.nz/folder/ICJRFCyL#T6tmZtzuyG9nGv42TxT3C

https://drive.google.com/drive/folders/1HbMtCMMaqWNvLTnPyso9pHYQHMGqu9ku

https://www.mediafire.com/folder/07h0cxmegks7c/ANUP_JALOTA_BHAJANS_ZIPPED_FILES

HARIOM SHARAN BHAJANS ZIPPED FOLDERS 27 files
https://mega.nz/folder/4SwBkazK#hcnkM7BHui0YR6Ge7aznHg
https://drive.google.com/drive/folders/1NwZDSQBRgt1q6o8b6SCCcGwP54jKVZed

https://www.mediafire.com/folder/lhoel9swwvvq8/hariomsharan_bhajans_zipped_folders

Jagjit Singh bhajans 3 folders 35 files
https://mega.nz/folder/0PgSjJTK#SLFKjogr5p-AEz1JrCTq0g

https://drive.google.com/drive/folders/1--5q0SOxayXP1rEt2NZjeqR2R94-bQgp

https://www.mediafire.com/folder/dbqbjkk754fpq/JAGJITHSINGH